RNI NO. APTEL/2008/23088



# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
తెలుగు దినపత్రిక

17 వ వసంతంలోకి దిగ్విజయంగా..

**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :8341110143 - 8919586239

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 207 | ఎడిటర్ : బి. వెంకటేశం | శనివారం, నవంబర్, 2, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## చేవెళ్ల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో.. విచారణకు హాజరైన రాజ్ పాకాల

- రంగారెడ్డి జిల్లాలోని ఎక్సైజ్ పీఎస్‌లో న్యాయవాదితో కలిసి హాజరు
- ఇటీవల జన్వాడ ఫాంహౌస్ కేసులో కేసు నమోదు చేసిన పోలీసులు
- రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో విచారణ...



హైదరాబాద్, నవంబర్,1, తెలంగాణ పత్రిక : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బావమరిది, జన్వాడ ఫాంహౌస్ పార్టీ కేసులో నిందితుడు రాజ్ పాకాల చేవెళ్ల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో విచారణకు హాజరయ్యాడు. జన్వాడ ఫాంహౌస్ కేసు లో రాజ్ పాకాల, విజయ్ మద్దూరిపై కేసు నమోదయింది. ఈ క్రమంలో నేడు రంగారెడ్డి జిల్లాలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు తన న్యాయవాదితో కలిసి రాజ్ పాకాల వచ్చారు. రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కమిషనర్ దశరథ్ ఆధ్వర్యంలో విచారణ జరిపారు. ఫాంహౌస్‌కు విదేశీ మద్యం ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరి వద్ద కొనుగోలు చేశారు? తదితర అంశాలపై ప్రశ్నించినట్లుగా మీడియాలో కథనాలు వచ్చాయి. రాజ్ పాకాల తో పాటు విజయ్ మద్దూరిని కూడా పోలీసులు విచారించారు. రెండు రోజుల క్రితం, మోకిల పోలీసులు... రాజ్ పాకాలను దాదాపు ఏడు గంటల పాటు విచారించారు. పోలీసులు ఆయన ఫోన్‌ను స్వాధీనం చేసుకొని స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. మొన్న విచారణ జరిపిన అనంతరం... అవసరమైతే మళ్లీ పిలుస్తామని పోలీసులు తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల పోలీసులకు 'గృహమంత్రి దక్షతా పదక్' అవార్డులు

- పటేల్ జయంతిని పురస్కరించుకుని పోలీసులకు అవార్డులు ప్రకటించిన కేంద్ర హోంమంత్రిత్వ శాఖ
- దేశ వ్యాప్తంగా 463 మంది పోలీసులకు అవార్డులు
- తెలుగు రాష్ట్రాలకు చెందిన ముగ్గురు ఎస్పీలతో పాటు పలువురు కానిస్టేబుళ్లకు పురస్కారాలు



హైదరాబాద్,నవంబర్,1, తెలంగాణ పత్రిక : సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఈ ఏడాదికి గానూ 'కేంద్రీయ గృహ మంత్రి దక్షతా పదక్' అవార్డుల ను కేంద్ర హోంమంత్రిత్వ శాఖ గురువారం ప్రకటించింది. దర్యాప్తు, ఫోరెన్సిక్ సైన్స్, ప్రత్యేక ఆపరేషన్లు తదితర విభాగాలలో ప్రతిభ కనబర్చిన పోలీసు సిబ్బందికి ఈ అవార్డులను అందజేస్తుంటారు. ఈ క్రమంలో దేశ వ్యాప్తంగా 463 మంది పోలీస్ సిబ్బందికి ఈ అవార్డులను ప్రకటించారు. వీరిలో ఏపీ, తెలంగాణ సహా అస్సాం, బిహార్,అరుణాచల్ ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలు, ఢిల్లీ, జమ్మూకశ్మీర్, చండీగఢ్ తదితర కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన పోలీసులు, సీబీఐ,సీఆర్పీఎఫ్, ఎన్ఐఏ, ఎన్ఎస్పీ, ఐటీబీపీ వంటి కేంద్ర సాయుధ బలగాల సిబ్బంది ఉన్నారు. ఏపీ నుంచి ఇద్దరు ఎస్పీలు, తెలంగాణ నుండి ఒక ఎస్పీతో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు పోలీస్ కానిస్టేబుళ్లకు ఈ అవార్డులు లభించాయి.

## తెలంగాణలో కుల గణన..



**36,549 మంది ఎస్‌జీటీలు, 3,414 మంది ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్లు పాల్గొనేలా ప్లాన్ - ప్రభుత్వం కీలక నిర్ణయం**

హైదరాబాద్,నవంబర్,1, తెలంగాణ పత్రిక : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈనెల ఆరో తేదీ నుంచి కుల గణన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కుల గణన కార్యక్రమం నుంచి ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ టీచర్లకు మినహాయింపు ఇచ్చింది. ఈ మేరకు నేడు ఉత్తర్వులు జారీ చేసింది. కుల గణన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కుల గణనలో 36,549 మంది ఎస్‌జీటీలు, 3,414 మంది ప్రైమరీ స్కూల్‌హెడ్ మాస్టర్లు పాల్గొనేలా ప్లాన్ చేసింది. 6,256 మంది ఎంఆర్‌సీలు,రెండు వేల మంది మినిస్టీరియల్ సిబ్బంది కూడా కుల గణనలో ఉంటారని స్పష్టం చేసింది.అలాగే,కుల గణన నుంచి ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్నసెకండరీ గ్రేడ్ టీచర్లకు మినహాయింపు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇక, నవంబర్ ఆరో తేదీ నుంచి తెలంగాణవ్యాప్తంగా కుల గణన కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఇక, వీరంతా ఆదివారం, సెలవు రోజుల్లో కూడా రోజంతా పనిచేయాల్సి ఉంటుంది.

## తెలంగాణ సచివాలయ భద్రత బాధ్యతలు స్వీకరించిన టీజీఎస్పీఎఫ్

- సచివాలయానికి 214 మందితో భద్రత
- ఎస్పీఎఫ్ కమాండెంట్ దేవీదాస్ నేతృత్వంలో ఎస్పీఎఫ్ పూజలు
- సచివాలయం భద్రతలో మార్పులు చేస్తూ ఇటీవల ప్రభుత్వం నిర్ణయం...



హైదరాబాద్,నవంబర్,1, తెలంగాణ పత్రిక : సచివాలయం భద్రత బాధ్యతలను తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (టీజీఎస్పీఎఫ్) స్వీకరించింది. తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌కు చెందిన 214 మంది నేడు తెలంగాణ సచివాలయం వద్ద భద్రత విధులను చేపట్టారు. ఎస్పీఎఫ్ కమాండెంట్ దేవీదాస్ నేతృత్వంలో భద్రతా సిబ్బంది సచివాలయం ఆవరణలో పూజలు చేసి బాధ్యతలను స్వీకరించారు. ఈ క్రమంలో సచివాలయం భద్రతలో మార్పులు చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సచివాలయం గేట్లు, ఇతర ప్రాంతాల్లో సాయుధ గార్డు, లోపల గస్తీ వంటి బాధ్యతలను ప్రభుత్వం టీజీఎస్పీఎఫ్‌కు అప్పగించింది. మొదట సచివాలయానికి ఎస్పీఎఫ్ భద్రతనే ఉండేది. గత ఏడాది ఏప్రిల్‌లో భద్రత నిర్వహణను తెలంగాణ స్పెషల్ పోలీసులకు అప్పగించారు. అయితే సచివాలయం భద్రతను తిరిగి ఎస్పీఎఫ్‌కే అప్పగించాలని గత ఆగస్ట్ 5న ప్రభుత్వానికి డీజీపీ ప్రతిపాదన చేశారు. ఈ ప్రతిపాదనకు ప్రభుత్వం అంగీకరించింది.

## ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ బిబేక్ దెబ్రాయ్ కన్నుమూత

*శుక్రవారం 7 గంటలకు ఆయన కన్నుమూసినట్లు ఢిల్లీ ఎయిమ్స్ వెల్లడి*
*దెబ్రాయ్ మరణం పట్ల ప్రధాని మోదీ సంతాపం*
*కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తీవ్ర విచారం*



న్యూఢిల్లీ, నవంబర్,1 : ప్రముఖ ఆర్థికవేత్త, ప్రధాని నరేంద్ర మోదీ ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ బిబేక్ దెబ్రాయ్ (69) మృతిచెందారు. జీర్ణాశయ సంబంధిత అనారోగ్యంతో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం 7 గంటలకు ఆయన కన్నుమూసినట్లు ఢిల్లీ ఎయిమ్స్ వెల్లడించింది. దెబ్రాయ్ మరణం పట్ల ప్రధాని మోదీ సంతాపం వ్యక్తం చేశారు. "దెబ్రాయ్... ఆర్థిక, చరిత్ర, సంస్కృతి, రాజకీయాలు, ఆధ్యాత్మికత వంటి విభిన్న రంగాల్లో ప్రావీణ్యం కలిగిన వ్యక్తి. తన రచనల ద్వారా ఆయన భారతదేశ మేధో రంగం మీద చెరగని ముద్ర వేశారు. భారత ఆర్థిక విధానాల రూపకల్పనలో ప్రధాన పాత్ర పోషించారు. మన ప్రాచీన గ్రంథాలపై కూడా పని చేయడం జరిగింది. ప్రజా విధానానికి ఆయన చేసిన కృషి ఎనలేనిది" అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

## మద్యం ప్రియులకు షాకింగ్ న్యూస్..! త్వరలో భారీగా పెరగనున్న ధరలు..?



హైదరాబాద్,నవంబర్,1, తెలంగాణ పత్రిక : రాష్ట్రంలో మద్యం ధరలు భారీగా పెరగనున్నాయి. ఎక్సైజ్ ఆదాయం ఆశించిన స్థాయిలో రాకపోవడంతోపాటు, ఎన్నికల హామీలు అమలు చేయడానికి మద్యం ధరలను పెంచడమే మార్గంగా కాంగ్రెస్ సర్కారు భావిస్తున్నది.

## శంషాబాద్ విమానాశ్రయంలో రూ.7 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం



హైదరాబాద్,నవంబర్,1, తెలంగాణ పత్రిక : హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో డీఆర్ఐ అధికారులు రూ.7 కోట్ల విలువ చేసే 7.096 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ డ్రగ్‌ను హైడ్రోపోలిక్ వీడ్‌గా గుర్తించారు. ఈ డ్రగ్స్‌కు సంబంధించి బ్యాంకాక్ నుంచి వచ్చిన ఇద్దరిని అరెస్ట్ చేశారు. వీరిద్దరి లగేజీని తనిఖీ చేసిన సమయంలో అనుమానం వచ్చిన అధికారులు... క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. 13 కెల్లాగ్స్ ప్యాకెట్లలో ఈ డ్రగ్స్‌ను గుర్తించారు. నిందితులపై 1985 ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వెండి నాణేల కోసం భాగ్యలక్ష్మి ఆలయానికి పోటెత్తిన భక్తులు

**చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో దీపావళి వేడుకలు - భక్తులకు వెండి నాణేల పంపిణీ**
**అనవాయితీగా వెండి నాణేలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పిన ఆలయ ట్రస్టీ శంభు**



హైదరాబాద్,నవంబర్,1, తెలంగాణ పత్రిక : దీపావళి వేడుకలు పాతబస్తీ చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ఘనంగా జరిగాయి. అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనవాయితీ ప్రకారం ఆలయ ట్రస్టీ ఆధ్వర్యంలో భక్తులకు వెండి నాణేలను పంపిణీ చేశారు.దీంతో వెండి నాణేల కోసం భక్తులుపోటెత్తారు. ఏ డాదిఅంతా అమ్మవారికి భక్తులు సమర్పించిన వెండి కానుకలతో తయారు చేసిన నాణేలను దీపావళి పండుగ రోజున భక్తులకు అందించడం ఇక్కడ అనవాయితీగా వస్తుందని ఆలయ ట్రస్టీ శంభు తెలిపారు.

## అక్టోబరులో రికార్డ్ స్థాయిలో జీఎస్టీ వసూళ్లు... రూ.1.87 లక్షల కోట్లుగా నమోదు



హైదరాబాద్,నవంబర్,1, తెలంగాణ పత్రిక: అక్టోబరు-2024 జీఎస్టీ వసూళ్లు రూ.1.87 లక్షల కోట్లుగా నమోద య్యాయి. గత ఏడాది అక్టోబరుతో పోలిస్తే 8.9 శాతం, సెప్టెంబర్ నెలతో పోలిస్తే 8.1 శాతం వృద్ధి నమోదైంది. గత ఏడాది అక్టోబరు నెలలో రూ.1.72 లక్షల జీఎస్టీ వసూళ్లు నమోదయ్యాయి. రూ.1,87,346 కోట్ల జీఎస్టీ వసూళ్లలో రూ.33,821 కోట్లు సీజీఎస్టీ కాగా, రూ.41,864 కోట్లు ఎస్‌జీఎస్టీ, రూ.99,111 కోట్లు ఐజీఎస్టీ రూపంలో వసూలయ్యాయి. సెస్‌ల రూపంలో మరో రూ.12,550 కోట్లు వచ్చాయి. జీఎస్టీ వసూళ్లలో పెరుగుదల మెరుగైన ఆర్థిక కార్యకలాపాలు, పన్ను వసూలు సామర్థ్యాన్ని సూచిస్తుంది. దేశీయ లావాదేవీలు 10.6 శాతం వృద్ధి చెంది రూ.1.42 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.

## స్పెయిన్ లో వరద బీభత్సం

- 158 మందికి చేరిన ప్రాణాలు కోల్పోయినవారి సంఖ్య
- వాలెన్సియాలోనే 155 మంది మృతి చెందినట్లు గుర్తింపు
- బాధిత పౌరులను హెలికాప్టర్లతో ఎయిర్‌లిఫ్ట్ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలింపు



వాలెన్సియా,నవంబర్,1: స్పెయిన్‌ను భారీ వర్షాలు, వరదలు అతలాకుతలం చేశాయి. కనీవినీ ఎరుగని రీతిలో భారీ వర్షాలు, వరదలు సృష్టించిన బీభత్సం తీవ్ర విషాదాన్ని నింపింది. భారీ వర్షాలతో అనేక ప్రాంతాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. అనేక ఇళ్లు నేలమట్టం అయ్యాయి. వందలాది కార్లు కొట్టుకుపోయాయి. వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 158కి చేరుకోగా, కేవలం వాలెన్సియాలోనే 155 మంది మృతి చెందినట్లు గుర్తించారు. అనేక మంది గల్లంతైనట్లు అంచనా. సహాయక బృందాలు అనేక మందిని ఇప్పటికే రక్షించాయి.

## షేక్ హసీనాకు తప్పని కష్టాలు..

**బంగ్లాలో అవామీ లీగ్ పార్టీ కార్యాలయానికి నిప్పు..**



న్యూఢిల్లీ, నవంబర్,1 : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా పార్టీతో పాటు సంకీర్ణ ప్రభుత్వంలోని పార్టీలను కష్టాలు వెంటాడుతున్నాయి. హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీ ఢాకాలోని కేంద్ర కార్యాలయంపై దుండగులు దాడి చేశారు. కార్యాలయాన్ని ధ్వంసం చేసి,ఆపై నిప్పంటించారు. బంగ్లాదేశ్‌ను 15 సంవత్సరాలు పరిపాలించిన షేక్ హసీనా గత ఆగస్టులో విద్యార్థి ఉద్యమంతో పదవికి రాజీనామా చేసి దేశాన్ని విడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఎదురైంది.

## ముడిచమురు ఎగుమతిలో భారత్ ముందంజ...

- శుద్ధి చేసిన ముడి చమురు ఎగుమతిలో సౌదీ అరేబియాను వెనక్కి నెట్టిన భారత్
- భారీ తగ్గింపుతో భారత్‌కు ముడి చమురును అందిస్తున్న రష్యా
- గత ఆర్థిక సంవత్సరంలో రష్యాకు కీలక మార్కెట్‌గా భారత్





న్యూఢిల్లీ, నవంబర్,1: యూరప్‌కు అతి పెద్ద ముడి చమురు సరఫరాదారుగా భారత్ నిలిచింది. దీంతోసౌదీ అరేబియా వెనక్కు వెళ్లిపోయింది. కెప్లర్ నివేదిక ప్రకారం.. యూరోపియన్ యూనియన్ దేశాలకు భారతీయ రిఫైనరీల నుంచి శుద్ధి చేసిన ముడి చమురు ఎగుమతిలో గణనీయంగా పెరుగుదల నమోదైంది. యూరోపియన్ దేశాలకు భారత్ ప్రతి రోజూ 3.60 లక్షల బ్యారెల్స్ శుద్ధి చేసిన ముడి చమురు ఎగుమతి చేసింది. రాబోయే సంవత్సరం ఏప్రిల్ నాటికి ఎగుమతులు 20 లక్షల బ్యారెల్స్‌ను దాటుతుందని మార్కెట్ వర్గాల అంచనా. రష్యా-ఉక్రెయిన్ యుద్ధ సమయంలో యూరప్‌కు భారత్ రోజుకు 1.54 లక్షల బ్యారెల్స్ శుద్ధి చేసిన చమురు ఎగుమతి చేసింది. యుద్ధం ప్రారంభమైన తర్వాత 2 లక్షల బ్యారెల్స్‌కు పెరిగింది. 2023 ఆర్థిక సంవత్సరంలో రష్యాకు భారత్ కీలక మార్కెట్‌గా మారింది. ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో పలుదేశాలు రష్యాపై ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రష్యా భారీ తగ్గింపుతో ముడి చమురును భారత్‌కు అందించింది. పలు దేశాల నుండి విమర్శలు వచ్చినప్పటికీ రష్యా నుంచే భారత్ ముడి చమురును దిగుమతి చేసుకుంటోంది. రష్యా నుంచి 3.35 బిలియన్లు, సౌదీ నుంచి 2.30 బిలియన్లు,ఇరాక్ నుంచి 2.03బిలియన్ డాలర్ల ముడి చమురును భారత్ దిగుమతి చేసుకుంటుంది. దీంతో భారతీయ రిఫైనరీలు హైక్వాలిటీ పెట్రోల్, డీజిల్ ఇతర శుద్ధి చేసిన ఉత్పత్తులతో సరఫరా గణనీయంగా పెరిగింది. ఈ కారణంగా సౌదీ అరిబియాను కాదని భారత్ వైపు దృష్టి సారిస్తున్నాయి.

# నియోజకవర్గంలో 500 కోట్లతో అభివృద్ధి పనులు

## వచ్చే ఏడాదిలో మారనున్న చెన్నూరు రూపురేఖలు
## ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తాం
## చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి



**మందమర్రి, నవంబర్ 01 (తెలంగాణ పత్రిక):**-చెన్నూరు నియోజకవర్గంలో 500 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, వచ్చే సంవత్సరం నాటికి చెన్నూర్ నియోజకవర్గం రూపురేఖలు మారనున్నాయని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. గురువారం పట్టణంలోని రామన్ కాలనీ ఆర్ఓబి వంతెనపై 40 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టం ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముందుగా ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగ కానుకగా ప్రజలకు ఆర్వోబి వంతెన పై సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. పట్టణంలో అవసరమైన ప్రాంతాల్లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పట్టణంలోని వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించామని, వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని, వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో కొలువైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన పేదలకు అందించేందుకు ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసి కమిటీ ఆధ్వర్యంలో అర్హులను గుర్తించి, త్వరలోనే పంపిణీ చేస్తామని, కాంగ్రెస్ ప్రజాపాలనలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంతో పది లక్షల రూపాయల వరకు పేదలకు ఉచిత వైద్యం అందుతుందని, వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి, ఆర్థికంగా నష్టపోకుండా ఆరోగ్యశ్రీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పట్టణంలో 108,102 అంబులెన్సులు అందుబాటులో ఉన్నాయని, అవసరమైతే మరిన్ని మంజూరు చేసేందుకు కృషి చేస్తామని, మరోకటి సైతం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, నాయకులు మంద తిరుమల్ రెడ్డి, బండి సదానందం యాదవ్, సోత్కు సుదర్శన్, పుల్లూరి లక్ష్మణ్, దుర్గం నరేష్,గుడ్ల రమేష్,పైడిమల్ల నర్సింగ్, మహంత్ అర్జున్ కుమార్, రాయబారపు కిరణ్, అంకం రాజ్ కుమార్, కడారి జీవన్ కుమార్, గడ్డం రజినీ లు పాల్గొన్నారు.చెన్నూరులో అంబులెన్స్ సర్వీసులు ప్రారంభించిన ఎమ్మెల్యేచెన్నూరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిఎస్ఆర్ నిధులతో గురువారం ఏర్పాటుచేసిన 108 అంబులెన్స్ సర్వీసులను గురువారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని, ప్రజలకు అందుబాటులో ఉండే



విధంగా అంబులెన్స్ సర్వీసులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉందని, నియోజకవర్గంలో సరైన రవాణా వ్యవస్థ సైతం లేదని, ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. నియోజకవర్గానికి రెండు అంబులెన్స్ సర్వీసులు తీసుకురావాలని కలెక్టర్ ను కోరడం జరిగిందని తెలిపారు. 102 అంబులెన్స్ సర్వీస్ సేవలను కోటపల్లి మండల ప్రజలు వినియోగించుకోవాలని, రెండు 102 అంబులెన్స్ వాహనాలను మార్చి, వాటి స్థానంలో కొత్తవి తీసుకురావడం జరుగుతుందన్నారు. ప్రజలకు మంచి వైద్యం అందించాలని ప్రభుత్వ వైద్యులను కోరారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు ఎమ్మెల్యే వివేక్ ను మర్యాదపూర్వకంగా కలిసి, ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ, ఆసుపత్రి సూపరింటెండెంట్, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక భావం వెల్లువిరిసిన
# పోచమ్మ గుడి మాణిక్ ప్రభు వీధి



**తెలంగాణ పత్రిక నవంబర్ 01**జహీరాబాద్ నందు హనుమాన్ చాలీసా పారాయణం లో భాగంగా ఎం పల్లి సంగమేశ్వర్ శివశక్తి మండల అధ్యక్షులు అధ్యక్షతన శివశక్తి జిల్లా అధ్యక్షులు ఎంపీ శ్యామ్ రావు సమక్షమున విశిష్ట అతిథులుగా విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సత్సంగ్ ప్రాముక్ రామ్ రెడ్డి దేశభక్తి దైవభక్తి గురించి దేశముంటేనే గుడి ఉంటుంది గుడి ఉంటేనే సత్సంగ్ చేసుకుంటాము దైవచింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని ప్రతిరోజు ప్రతి వ్యక్తి ఒక గంట దైవచింతన చేయాలని వారానికి ఒకసారి ఆలయానికి వెళ్లి విష్ణు సహస్రనామము లలితా సహస్రనామము హనుమాన్ చాలీసా ను భగవద్గీత ఒక అధ్యాయము చదవాలని పిల్లలకు తల్లిదండ్రులు ఇలాంటి కార్యక్రమాలకు పంపియాలని మాట్లాడడం జరిగినది కార్యక్రమంలో మండల శివశక్తి సలహాదారు నర్సింలు పాటలు పాడడం జరిగినది దీపావళి పండుగ గురించి నరక చతుర్దశి దీపావళి ఎందుకు జరుపుకోవాలో మహేశ్వర్ తెలుగు పండిత్ పిల్లలకు ఎంపీ శ్యామ్ రావు దిశా నిర్దేశం చేశారు

# టి యు ఎస్ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక

## అధ్యక్షులు ఎస్ కే పాషా
## - ప్రధాన కార్యదర్శి గౌరవరపు డేవిడ్ రాజు

**(తెలంగాణ పత్రిక ఖమ్మం, వైరా నవంబర్ 1)**తెలంగాణ ఉద్యమకారుల సంఘం (టి యు ఎస్) నిర్మాణం వైరాలో గురువారం జరిగింది. సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్ కే పాషా, గౌరవరపు డేవిడ్ రాజు ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం అహర్నిశలు పనిచేసిన ఉద్యమకారుల సంక్షేమం కోసం (టి యు ఎస్) పనిచేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఒక్కో ఉద్యమకారునికి 250 గజాల స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి 10 లక్షల సాయం చేయాలని, అదేవిధంగా నెలకి 25 వేలు గౌరవ వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం డేవిడ్ రాజు మాట్లాడుతూ దశాబ్దాల పాటు తెలంగాణ సాధనే ధ్యేయంగా నిర్బంధాలను అవమానాలను ఎదుర్కొంటు కష్టాలకు ఓర్చి ఉద్యమించిన నాయకులకు, కార్యకర్తలకు ప్రభుత్వం నుండి న్యాయం జరగాలన్నారు ఖమ్మం జిల్లా నుండే 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం పుట్టిందని గుర్తు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులను సమీకరించి



ప్రభుత్వానికి వారి త్యాగాలు తెలిసే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. సమావేశంలో పాల్గొన్నవారు. గౌరవ అధ్యక్షులు యమల గోపాలరావు, పూర్ణ కంటి రామారావు, గౌరవ సలహాదారులు స్వర్ణ సుబ్బారావు,ఎలదండి బాబు,ఉపాధ్యక్షులు సూర్యదేవర సంగమేశ్వర ప్రసాద్, గిద్దగిరి సత్యనారాయణ, పామర్తి నరసింహారావు, ప్రచార కార్యదర్సులు ఎస్.కె లాల్ మియా, సయ్యద్%% హతహుల్లా, సహాయ కార్యదర్సులు ఓర్సు శ్రీనివాసరావు, దొంత నరసింహారావు, నల్లగట్ల బాబు, కోశాధికారి మిట్టపల్లి రాఘవరావుతో పాటు వివిధ మండలాల నుండి మరో 22 మంది కార్యవర్గ సభ్యుల్ని ఎన్నుకున్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలి

## రైతులతో ఆందోళన చేపడుతాం బిజెపి
## మండల పార్టీ అధ్యక్షుడు చెంది నర్సింలు
## ప్రభుత్వాని హెచ్చరించారు

**మెదక్ జిల్లా వెల్దుర్తి ప్రతినిధి తెలంగాణ పత్రిక** నవంబర్ 1వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కాకపోవడంతో రైతన్న తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడని తక్షణమే కాంటాలు పెట్టి ధాన్యం తరలించాలని బిజెపి వెల్దుర్తి మండల పార్టీ అధ్యక్షుడు చెంది నర్సింలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెల్దుర్తి మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ వరి కోసి నెల రోజులు అవుతున్న కల్లాలల్లో మాత్రం కొనుగోలు ప్రారంభించడం లేదని తద్వారా రైతులు అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షానికి సైతం వరి ధాన్యం తడవడంతో రైతులు మరింత



నష్టపోతున్నారని వాపోయారు. అమలు కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతను విస్మరించిందని దుమ్మెత్తి పోశారు. ఎద్దేడిసిన ఎవుసం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదన్నారు. ఇప్పటికే యాసంగి సీజన్ ప్రారంభమైందని గుర్తు చేశారు. రైతులకు టార్పలిన్ కవర్లను ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. తక్షణమే కాంటాలను ప్రారంభించి ధాన్యాన్ని మిల్లులకు తరలించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. లేదంటే రైతన్నలతో కలిసి ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# నీళ్ళు లేక ప్రజల అవస్థలు

**మునగాల - ప్రతినిధి, నవంబర్ 1, (తెలంగాణ పత్రిక)**సూర్యాపేట జిల్లా మునగాల మండలం రేపాల గ్రామంలో గత 11 రోజులుగా నీళ్లు రాక ప్రజలు నానా అవస్థ పడుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే నీరు రావడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీళ్లు రాక అనేక ఇబ్బందులు పడుతున్నామని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదని, పేపరు ప్రకటనలు చేసిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నీరు వచ్చేలా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. లేనియెడల ఖాళీ బిందెలతో మునగాల మండలం ఆఫీసు ముందు నిరసన వ్యక్తం చేస్తామని తెలిపారు.రేపాల గ్రామ సెక్రటరీ బ్రహ్మ రెడ్డిగ్రామంలో గల లక్ష్మీనరసింహస్వామి గుడి ఎదురుగా ఉన్న కోనేరు బావి నుండి గ్రామంలోని పలు బజార్లకు నీరు వస్తున్నము. అట్టి పైప్ లైన్ గతవారం రోజుల క్రితం రోడ్డు విస్తరణ పనులలో భాగంగా పగిలిపోయినది దానిని సరి చేసిన మరుసటి రోజు దాని నుంచి జెసిబి వెళ్ళడం వల్ల



పైపు మరల పగలడం జరిగింది. అట్టి పైపును మార్చి నూతన పైపు వేయించడం జరుగుతుంది. కొందరు కోనేరు నీటిని వద్దని వారికి బోరు నుండి నీరు కావాలని అడుగుతున్నారు. దానికి కూడా ఏర్పాట్లు చేయడం జరుగుతుంది.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలకు
# అవకాశాలు కల్పించాలని మల్లన్నకు వినతి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్నాల వెంకన్న

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ నవంబర్ 01**:మార్చి 2025లో జరగనున్న నల్లగొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ సంఘాల ఉమ్మడి అభ్యర్థిగా అవకాశం కల్పించాల్సిందిగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ని అభ్యర్థించిన బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్నాల వెంకన్న తీన్మార్ మల్లన్న సానుకూలంగా స్పందిస్తూ అభ్యర్థిత్వాన్ని పరిశీలిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సర్నాల వెంకన్న మాట్లాడుతూ బీసీలు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని రాజకీయంగా సామాజికంగా బీసీలు అణచివేతకు గురవుతున్నారని వెనుకబడిన వర్గాలుగా కాకుండా వెనకకు నెట్టివేయబడిన వర్గాలుగా ఉన్నారని ఇప్పటికైనా బహుజన వర్గాలు చైతన్యవంతమై, బహుజన ఉపాధ్యాయులంతా ఏకతాటిపై బీసీ అభ్యర్థిని బలపరుస్తూ వారి యొక్క మొదటి ప్రాధాన్యత ఓటును వేసి



గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు. వారి వెంట ఉపాధ్యాయ నాయకులు గుడిపాటి కోటయ్య, అర్వ అశోక్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కట్టెబోయిన సైదులు, షేక్ ఉస్మాన్, నడ్డి శివకృష్ణ, తదితరులు ఉన్నారు.

# అనాధ ఆశ్రమంలో అన్నదానం

**మునగాల - ప్రతినిధి, నవంబర్ 1, ( తెలంగాణ పత్రిక)**మునగాల మండల పరిధిలోని ముకుందాపురంలో ఉన్న ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో మేళ్లచెరువు మండలం వజినేపల్లి గ్రామానికి చెందిన రామిశెట్టి హరీష్ దీపిక దంపతుల కుమారుడు దశరథ తేజ్ పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో అనాధలకు వృద్ధులకు, అన్న వితరణ, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత హరీష్ మాట్లాడుతూ ఇలా మా బాబు పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో ఉన్న అనాధలకు వృద్ధులకు మానసిక వికలాంగులకు అన్న వితరణ కార్యక్రమం చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందని కనీసం ఒక్కరోజైనా ఇలా నిరాధారణకు గురైన వారికి మా వంతుగా మంచి ఆహారాన్ని అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆశ్రమానికి తమకు తోచిన విధంగా సహాయ



సహకారాలు అందించి వారికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ, ఆశ్రమం కో ఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి, దాత బంధువులు మిత్రులు పాల్గొన్నారు.

# సదర్ సమ్మేళనంను విజయవంతం చేయాలి

**మునగాల - ప్రతినిధి, నవంబర్ 1, (తెలంగాణ పత్రిక)**యాదవ్ కులానికి సంబంధించి సదర్ సమ్మేళన పోస్టర్ ను మునగాల మండల కేంద్రంలో యాదవ్ సంఘం సభ్యులు శుక్రవారం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ నెల 3 వ తారీకు ఆదివారం రోజుల కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగే సదర్ సమ్మేళనానికి రాష్ట్ర యాదవ నాయకులు చిన్న శ్రీశైలం యాదవ్, బొంతు శ్రీదేవి, వట్టే జానయ్య యాదవ్, చెవిటి వెంకన్న యాదవ్, కూరాకుల నాగభూషణం యాదవ్, పెనిగంచిపోలు తిరపతమ్మ తల్లి దేవాలయం చైర్మన్, జంగాల, శ్రీనివాస్ యాదవ్ లు పాల్గొంటారని వారు తెలిపారు. సదర్ సమ్మేళనంలో అత్యధిక సంఖ్యలో యాదవ పెద్దలు యువకులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో



మునగాల మండల సదర్ కమిటీ సభ్యులు గడ్డం లక్ష్మీనారాయణ యాదవ్, కూరాకుల కృష్ణమూర్తి యాదవ్, లింగయ్య యాదవ్, జంగిలి గోపి యాదవ్, వెంకన్న యాదవ్, విజయ్ యాదవ్, కృష్ణ యాదవ్, యాదవ పెద్దలు పాల్గొన్నారు.

# సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే ఇండ్ల జాబితా పరిశీలన

**మునగాల - ప్రతినిధి, నవంబర్ 1, (తెలంగాణ పత్రిక)**మునగాల మండలంలో మునగాల, భరాకత్ గూడెం గ్రామాలలో ఇంటింటిసర్వేను కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ శుక్రవారం పరిశీలించడం జరిగింది. అయన మాట్లాడుతూ శని, ఆదివారాల్లో ఇంటింటి సర్వేను పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు. ఇంటింటి సర్వే అయిపోయిన తదుపరి నవంబర్ 6 నుండి పూర్తిస్థాయి కుటుంబల వివరాలు సర్వే ఉంటుందని తెలియపరిచినారు. కార్యక్రమంలో మునగాల తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపిడిఓ రమేష్ దీన్ దయాల్, ఏంపీఓ శ్రీనివాస్,



మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామారావు గ్రామ పంచాయతీ సెక్రటరీలు చంద్రశేఖర్ ,శ్వేతా మరియు ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

# సూర్యంను సన్మానించిన వేమూరి

**మునగాల - ప్రతినిధి, నవంబర్ 1, ( తెలంగాణ పత్రిక)**ఎంతో ప్రతిష్టాత్మకమైన క్రిబ్ కో సంస్థ రీజనల్ జనరల్ బాడీ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు సొసైటీ చెర్మన్ నంబూరి సూర్యంను మండల పరిధిలోని నరసింహాపురం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త డాక్టర్ వేమూరి సత్యనారాయణ శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ రైతులందరికీ నాణ్యమైన ఎరువులు, రాయితీలో వ్యవసాయ పనిముట్లు అందించేందుకు కృషి చేయాలని, విధిగా భూసార పరీక్షలు చేపించి ఆర్గానిక్ పంటలు పండించే రైతులకు ప్రత్యేక రాయితీలు ప్రోత్సాహకాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా సూర్యం మాట్లాడుతూ రైతులకు అవసరమైన సహాయ సహకారాలు



అందించేందుకు వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి అండగా ఉంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గంగూరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లాస్థాయి 15వ మహాసభలను విజయవంతం చేయాలి

## జిల్లా నాయకుడు గౌరీ పిలుపు

**మెదక్ జిల్లా వెల్దుర్తి ప్రతినిధితెలంగాణ పత్రిక నవంబర్** 1తూప్రాన్ డివిజన్ కేంద్రంలో శనివారం నుండి నిర్వహించనున్న సిపిఎం జిల్లాస్థాయి 15వ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా నాయకులు గౌరీ పిలుపునిచ్చారు. వెల్దుర్తి మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. జిల్లా మహాసభలకు పెద్ద ఎత్తున కార్మిక కర్షక సోదరులు హాజరు కావాలని ఆయన సూచించారు. కార్మికుల హక్కులు కాపాడడం కోసం సిపిఎం పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. కార్మిక కర్షకుల హక్కులను తెలియజేసే విధంగా ఈ మహాసభలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారుఈ



కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక

## సంపాదకీయం

### పేదరికాన్ని గణించడం ఇలానా..?

పేదరికం' అని వాళ్ళు పరిగణించేదానిని అంచనా కట్టే పనిలో అనేక అంతర్జాతీయ సంస్థలు ఇప్పుడు మునిగివున్నాయి. కొంత కాలం వరకూ ఈ పని ప్రపంచ బ్యాంక్ చూసేది. ఇప్పుడు ఐరాస అభివృద్ధి ప్రాజెక్టు, హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇనీషియేటివ్ అనే ఆక్స్‌ఫర్డ్ సంస్థ ఆ పనిలో ఉన్నాయి. ఇవేవీ వాస్తవంగా పేదరికాన్ని అంచనా కట్టే లక్ష్యంతో లేవు. నయా ఉదారవాదాన్ని అందంగా చిత్రించే పనిలో ఉన్నాయి. "కడు పేదరికం" అంటే 2011 నాటి డాలర్ కొనుగోలుశక్తి ప్రాతిపదికన రోజుకు 1.90 డాలర్లు తలసరి వినియోగం కన్నా హీన స్థాయిలో ఉండడం. అంటే తలసరి రోజుకు దాదాపు రూ.53 ఖర్చు చేయగలిగే పరిస్థితి ఉంటే అది 'కడు పేదరికం' స్థాయికి ఎగువన ఉన్నట్టే. ప్రపంచబ్యాంక్ అంచనా ప్రకారం 1990 దశాబ్దం చివరి భాగంలో ఈ స్థాయి కన్నా దిగువన సుమారు 30 శాతం ప్రపంచ జనాభా ఉండేవారు. 2022 నాటికి ఆ స్థాయికి దిగువన కేవలం 10 శాతం కన్నా కూడా తక్కువే ఉన్నారని ప్రపంచబ్యాంక్ తెలిపింది. అంటే నయా ఉదారవాద విధానాల అమలు తర్వాత కోట్లాదిమంది ప్రపంచ జనాభా కడు పేదరిక స్థాయి నుండి బైట పడ్డారు అన్నది ప్రపంచబ్యాంక్ చెప్పదలచుకుంది. ఇది పూర్తిగా లోపభూయిష్టమైన అంచనా. ఎలాగో ఇప్పుడు చూద్దాం. ప్రపంచబ్యాంక్ అంచనా కట్టే పద్ధతిలో మూడు పొరపాట్లు ఉన్నాయి. మొదటిది: ఒక వ్యక్తి దగ్గర ఉన్న సంపద పెరిగిందా, తరిగిందా అన్నది ప్రపంచబ్యాంక్ లెక్కలోకి తీసుకోకుండా కేవలం ఆ వ్యక్తి ఆదాయం పరిస్థితిని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటుంది. రెండవది: ఒక వ్యక్తి ఆదాయాన్ని అంచనా కట్టడానికి ఆ వ్యక్తి చేసే వ్యయాన్ని ప్రాతిపదికగా తీసుకుంటుంది. మూడవది: వాస్తవ వ్యయాన్ని అంచనా కట్టడానికి అది ధరల సూచికను ప్రాతిపదికగా తీసుకుంటుంది. ఈ ధరల సూచిక వాస్తవ జీవన వ్యయాన్ని సక్రమంగా ప్రతిబింబించడం లేదని అందరికీ తెలుసు. ఈ మూడు పొరపాట్ల ఫలితంగా వచ్చే నిర్ధారణలు చాలా పెద్ద పొరపాటు అంచనాలకు దారి తీస్తాయి. ఇప్పుడు ఒక్కొక్క అంశాన్నీ చూద్దాం. ఒక వ్యక్తి ఆర్థిక స్థాయిలో వచ్చిన మార్పులను పరిశీలించడానికి ఆ వ్యక్తికి వస్తూన్న ఆదాయాన్ని, ఆ వ్యక్తి వద్దనున్న సంపదలో పెరుగుదల లేదా తరుగుదలను– ఈ రెండింటినీ లెక్కలోకి తీసుకోవాలి. ఉదాహరణకు: ఒక వ్యక్తికి ఏడాది క్రితం ఎంత ఆదాయం వస్తోందో. ఇప్పుడూ అంతే ఆదాయం వస్తోందనుకోండి. కాని ఇదే ఏడాది కాలంలో ఆవ్యక్తి దగ్గరున్న సంపద కాస్తా హరించుకు పోయిందనుకోండి. అటువంటి వ్యక్తి ఆదాయంలో ఏ మార్పూ లేదు కనుక ఆర్థిక స్థాయిలోనూ ఏ మార్పూ లేదని మనం చెప్పగలమా? ఉన్న సంపద కాస్తా హరించుకుపోయినప్పుడు ఆ వ్యక్తి మరింత పేదరికంలోకి జారిపోయినట్టు కాదా? కాని ప్రపంచబ్యాంక్ పద్ధతిలో ఆ వ్యక్తి సంపద పరిస్థితి ఏమార్పులకు లోనైంది అన్న అంశం పరిశీలనలోనే ఉండదు. నయా ఉదారవాద విధానాలు అంటేనే సంపదను కొల్లగొట్టి పోగేసుకోవడం. అంటే చాలామంది వ్యక్తులను వారి వారి సంపదకు దూరం చేసి దానిని స్వాహా చేయడం. ఇటువంటి విధానాలను ఒకపక్క అమలు చేస్తూ మరొకపక్క కోట్లాది మంది పేదరికం లోంచి బైట పడ్డారని చెప్పుకోవడం అవహేళన చేయడమే. రెండవది: ఆదాయాన్ని లెక్కించడంలో కూడా వాస్తవ ఆదాయాన్ని లెక్కించకపోవడం. భారతదేశంతో సహా చాలా దేశాల్లో వ్యక్తుల వాస్తవ ఆదాయాలకు సంబంధించిన వివరాలు లేవు. ఆదాయం అంటే ఏ యే అంశాలను పరిశీలించాలి అన్నదే ఒక సంక్లిష్టమైన విషయం. అందుచేత వ్యయాన్ని పరిగణనలోకి తీసుకోవడం పరిపాటి అయింది. వ్యయానికి సంబంధించి లెక్కలు లభిస్తున్నాయి గనుక దానినే ప్రాతిపదికగా తీసుకుని వ్యక్తుల ఆదాయాలను లెక్కించడం జరుగుతోంది. వ్యయాన్ని బట్టి ఆదాయం లెక్కించాలనుకున్నప్పుడు ఆ వ్యక్తి సంపద లో వచ్చిన మార్పులను పరిశీలించకపోవడం ఏమాత్రమూ క్షంతవ్యం కాదు. ఎందుకంటే ఒక వ్యక్తి ఆదాయం పడిపోయినా, ఆ వ్యక్తి తన వద్దనున్న ఇతర సంపదను అమ్ముకుని ఆ సొమ్ముతో గతంలో మాదిరిగానే తన వ్యయాన్ని కొనసాగించవచ్చు. వాస్తవానికి ఆ వ్యక్తి పేదరికం పెరిగింది అని నిర్ధారించాలి. కాని వ్యయం స్థాయి యథాతథంగా నిలబడింది గనుక ఆ వ్యక్తి పేదరికం పెరగలేదు అని నిర్ధారించడం అర్ధరహితం కాదా ? మూడవది: వ్యయాన్ని లెక్కించినప్పుడు కూడా వాస్తవ వ్యయం ఎంతో నిర్ధారించడానికి ఆ వ్యయాన్ని ధరల సూచీతో పోల్చి సరి చేస్తారు. ఈ ధరల సూచీ వాస్తవ ధరల పెరుగుదలను ప్రతిబింబించదు. ప్రజలకు గల సాధారణ అవసరాలను బట్టి కొన్ని వస్తువులను మాత్రం లెక్కలోకి తీసుకుని వాటి ధరల్లో వచ్చే మార్పులను మార్కెట్ సర్వే ద్వారా నిర్ధారిస్తారు. దానిని బట్టి ధరల సూచీ లో మార్పులను నిర్ధారిస్తారు. ఐతే, ఎప్పటినుంచి పెరుగుదలను పరిశీలించాలి అన్నదానికి ఒక సంవత్సరాన్ని ప్రాతిపదికగా తీసుకుంటారు (ఉదా: 1960, 1982, 2011–ఈ సంవత్సరాలను బేస్ సంవత్సరాలుగా తీసుకుని వివిధ ధరల సూచికలు రూపొందుతాయి). అయితే, అప్పటికీ, ఇప్పటికీ అవే సరుకులను అదే ప్రాధాన్యతతో ప్రజలు ఉపయోగించరు. వినియోగంలో వచ్చే మార్పులను ఈ ధరల సూచీ పరిగణనలోకి తీసుకోదు. అదే మాదిరిగా బేస్ సంవత్సరం నాడు లభించిన సరుకులు ఇప్పుడు లభించవు కూడా. ఈ మార్పులను ధరల సూచీ లెక్కలోకి తీసుకోదు. ఉదాహరణకి: నయా ఉదారవాద విధానాలు వచ్చాక చాలా సేవలు ప్రైవేటుపరం అయ్యాయి. ముఖ్యంగా విద్య, వైద్యం. ఇవి అంతకు మునుపు ప్రభుత్వ వ్యవస్థ ద్వారా అందేవి. ఇప్పుడు వాటి ఖరీదు విపరీతంగా పెరిగిపోయింది. వాటిని వినియోగించడం ప్రజలకు అనివార్యం. కాని ధరల సూచీ ఈ రెండింటినీ ఇప్పటికీ ఉచితంగానే లభిస్తున్నవిగా పరిగణిస్తుంది. ఉదాహరణకు ఒక ప్రభుత్వ ఆస్పత్రిలో ఒక ఆపరేషన్‌కు బేస్ సంవత్సరంలో రూ.1000 వసూలు చేసినది ఇప్పుడు రూ.2000 వసూలు చేస్తే, ఈ తేడాను మాత్రమే ధరల సూచీ లెక్కలోకి తీసుకుంటుంది. ప్రభుత్వ వైద్య వ్యవస్థ విస్తరించనందు వలన ప్రైవేటు వైద్యానికి అనివార్యంగా ప్రజలు పోవలసివస్తోంది. అక్కడ ఇదే ఆపరేషన్‌కు రూ.10,000 వసూలు చేస్తారు. కాని ధరల సూచీలో ప్రభుత్వ ఆస్పత్రులలో పెరిగిన ఫీజులను మాత్రమే లెక్కలోకి తీసుకుంటారు. వాస్తవ జీవన వ్యయం ధరల సూచీలో చూపుతున్న దానికన్నా ఎన్నో ఎక్కువ రెట్లు పెరిగింది. కాని దానిని లెక్కించనందు వలన అధికారిక ధరల సూచీని మాత్రమే పరిగణనలోకి తీసుకుని ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డట్టు చిత్రిస్తారు. నిజానికి జీవన వ్యయం పెరిగిన ప్రతీ సందర్భంలోనూ ప్రజలు సర్దుబాటుకు రెండు విధాలుగా ప్రయత్నిస్తారు. మొదటిది: ఉన్న ఆస్తులను, సంపదను అమ్ముకోవడం. లేదా అప్పులు చేయడం. రెండవది: వినిమయాన్ని తగ్గించుకోవడం. అలా వినిమయాన్ని తగ్గించుకోవలసి వచ్చినప్పుడు అత్యంత అవసరమైన వాటికి మాత్రమే ఖర్చు చేస్తారు. వైద్యం అటువంటి అత్యవసరమైన ఖర్చు. ప్రైవేటీకరణ కారణంగా దాని ఖర్చు బాగా పెరిగింది. ఐనా ఖర్చు చేయక తప్పదు.

# క్రీడలు మానసిక ఒత్తిడిని దూరం చేసి శారీరక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**ఇబ్రహీంపట్నం ఎ సి పి,కె పి వి రాజు**

**యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి**

**ముగిసిన మాల్ ప్రీమియర్ లీగ్ సీజన్-1క్రికెట్ టోర్నమెంట్**







**యాచారం నవంబర్ 01(తెలంగాణ పత్రిక):**–క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుడ్యానికి, సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడతాయని ఇబ్రహీంపట్నం ఎ సి పి,కె పి వి రాజు అన్నారు. యాచారం మండలం మాల్ గ్రామం లో గత 25 రోజులుగా నిర్వహిస్తున్న మాల్ ప్రీమియర్ లీగ్ సీజన్–1క్రికెట్ టోర్నమెంట్ పోటీలు గురువారంతో ముగిసాయి. టోర్నీ నిర్వాహకులు యాచారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాల్ ప్రీమియర్ లీగ్ సీజన్–1క్రికెట్ టోర్నీకి మాల్ గ్రామంలో విశేష స్పందన లభించింది. గురువారం ఫైనల్ మ్యాచ్ నిర్వహించగా మాల్ కింగ్స్ జట్టు,మాల్ వారియర్స్ జట్టు పై విజయం సాధించి,కప్ టైటిల్ ని కైవసం చేసుకుంది. బహుమతుల ప్రధానోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎ సి పి,కె పి వి రాజు చేతుల మీదుగా విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మొదటి స్థానంలో నిలిచిన మాల్ కింగ్స్ జట్టుకు రూ 10 వేలు,ద్వితీయ స్థానంలో నిలిచిన మాల్ వారియర్స్ జట్టుకు రూ 5 వేలు నగదు బహుమతితో పాటు,ఇరు జట్లకు ట్రోఫీలు,ఇరు జట్ల సభ్యులకు షీల్డ్,మెడల్స్ లను అందజేశారు. అనంతరం ఎ సి పి,కె పి వి రాజు మాట్లాడుతూ యువకులు చదువుతోపాటు క్రీడలలో కూడా నైపుణ్యం సాధించాలి అన్నారు. మద్యం,డ్రగ్స్ చెడు అలవాట్ల వైపు వెళ్లకుండా,అలాగే ఆన్లైన్ బెట్టింగులకు వెళ్లకుండా దూరంగా ఉండాలి అన్నారు. తమ భవిష్యత్తును ఉత్తమ మార్గంలో నడుస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అన్నారు. మంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలంటే క్రీడల వల్ల సాధ్యమవుతుందన్నారు. మంచి శారీరక దేహ ధారుఢ్యం వస్తుంది అని,మంచి ఆరోగ్యం లభిస్తుంది అని,వీలైనంత మేరకు సాయంత్రం కనీసం ఒక గంట సేపు మైదానంలో ఆడటానికి ప్రయత్నించాలి అన్నారు. ఈ టోర్నమెంట్ కు ఆర్థికంగా పూర్తి సహాయ సహకారాలు అందించిన బట్టు శ్రీనివాస్ ని ప్రత్యేకంగా అభినందించారు. ముందు ముందు యువతకు సంబంధించిన ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేపట్టాలని కోరారు. యాచారం సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్ కుమార్ యువకులను ఉద్దేశించి మాట్లాడుతు చెడు అలవాట్ల వైపు వెళ్ళకుండా ఉండటానికి ఇలాంటి టోర్నమెంట్లు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. ఈ టోర్నమెంట్ ను ఇంత బాగా జరిపించినందుకు బట్టు శ్రీనివాస్ ని అభినందిస్తు,మాల్ గ్రామపంచాయతీ పరిధిలోని యువకులు ఇలాంటి టోర్నమెంట్ల ద్వారా తమ ప్రతిభను మండల స్థాయిలో,జిల్లా స్థాయిలో,రాష్ట్రస్థాయిలో వెళ్లడానికి ఎంతో ఉపయోగపడతాయి అన్నారు. క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలి అని,మద్యం,డ్రగ్స్,ఆన్లైన్ బెట్టింగులకు అలవాటు పడకూడదు అని యువకులను ఉద్దేశించి చెప్పడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ టోర్నమెంట్ ను ఉద్దేశించి మాట్లాడుతు మాల్ గ్రామపంచాయతీ పరిధిలోని యువకులకు గ్రౌండ్ క్లియరెన్స్,క్రికెట్ కిట్లు,ఇతర ఖర్చులతో కలుపుకొని 80వేల రూపాయల ఖర్చుతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది అన్నారు. ఈ టోర్నమెంట్ ద్వారా క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది అని,తద్వారా మండల స్థాయిలో,జిల్లా స్థాయిలో,రాష్ట్రస్థాయిలో వెళ్లడానికి దోహదపడుతుందని అన్నారు. యువత కూడా చెడు మార్గంలో వెళ్లకుండా మంచి మార్గంలో నడవడానికి ఇలాంటి టోర్నమెంట్లు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. క్రీడాకారులకు భవిష్యత్తులో కూడా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయి అని,మరిన్ని టోర్నమెంట్లు నిర్వహించడానికి నా వంతు ప్రయత్నం చేస్తాను అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎస్ ఐ సత్యనారాయణ,ఎ ఎస్ ఐ శ్రీనివాస్ రెడ్డి,వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు దేరంగుల ఈశ్వర్,రిపోర్టర్లు పల్లపు విజయ్,బట్టు లింగం,మాల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుడుగుంట్ల రమేష్,హైస్కూల్ చైర్మన్ గుడుగుంట్ల కృష్ణ,టోర్నమెంట్ ఆర్గనైజర్ చిన్నోల శ్రీకాంత్,చెలిమల బాలకృష్ణ,మించ రమేష్,రాజు,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.టి.సి కండక్టర్ అత్యుత్సాహం-బోరున విలపించిన విద్యార్థి

**ఆధార్ కార్డ్ అప్డేట్ లేదని కండక్టర్ కార్డ్ లాక్కొని ఇవ్వకపోవడండబ్బులిచ్చి టికెట్ తీసుకున్న కూడా తిరిగి ఆధార్ కార్డ్ ఇవ్వలేదుతన కార్డ్ ఇవ్వలేదని ఆవేదన-ఇదెక్కడి రూల్స్ అంటూ కంటతడి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్–1–తెలంగాణ పత్రిక:– రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించిన విషయం తెలిసిందే అందులో భాగంగా నిర్మల్ పట్టణంలోని శాంతినగర్ కళాశాలలో చదువుతున్న ఓ విద్యార్థిని ఎప్పటిలాగే కాలేజీ సమయం అయిపోయాక బస్సు కోసం ఎదురు చూసి శాంతినగర్ ఎక్స్ రోడ్ దగ్గర నిర్మల్ డిపో కి చెందిన టిఎస్ 01 యుఏ 6966 నంబర్ గల బస్సులో కళాశాల విద్యార్థులు తమ గమ్యస్థానాలకు చేరేందుకు ఆ బస్సులో ఎక్కారు. ఎప్పటిలానే ఆధార్ కార్డు చూయించాక ఈ ఆధార్ కార్డులో ఉన్నది నువ్వు కాదని ఆధార్ కార్డు అప్డేట్ కూడా లేదని అనడంతో ఆ విద్యార్థి డబ్బులు చెల్లించి టికెట్ తీసుకుంది. అంతవరకు బాగానే ఉన్నప్పటికీ తను దిగిపోయే సమయానికి తిరిగి ఆధార్ కార్డు ఇవ్వమని అడిగినప్పుడు ఆర్టీసీ కండక్టర్ మాత్రం ఆధార్ కార్డు ఆ విద్యార్థినికి తిరిగి ఇవ్వలేకపోయాడు. కారణం అడిగితే ఆధార్ కార్డు అప్డేట్ లేదు కాబట్టి ఆ ఎస్సార్ బాక్స్ లో ఉన్న కార్డును ముట్టొద్దని తేల్చి చెప్పేశాడు. దీంతో ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో మళ్ళీ ఆటోలో బస్టాండ్ వరకు వెళ్లి తన ఆధార్ కార్డు ఇస్తే అప్డేట్ చేసుకోవడానికి వీలుగా ఉంటుందని ప్రాధేయపడినప్పటికీ కండక్టర్ సహకరించలేదు. దీంతో అక్కడే ఉన్న తెలంగాణ పత్రిక ప్రతినిధి అప్డేట్ లేని ఆధార్ కార్డులను స్వాధీనం చేసుకునే హక్కును మీకు ప్రభుత్వం లేదా అధికారులు చెప్పారా అని అడిగినప్పుడు అవునని సమాధానం ఇచ్చాడు. ఎందుకొరకు అన్నప్పుడు అప్డేట్ లేని ఆధార్ కార్డుల వల్ల చాలామంది ఫ్రీ బస్ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారని అలాంటి ఆధార్ కార్డులను డిపోలో స్వాధీనపర్చుకుని వారిపై కేసు నమోదు చేస్తామని అక్కడున్న ఆర్టీసీ సిబ్బందితోపాటు కండక్టర్ సైతం తెలిపారు. ఇందులో కొసమెరుపు ఏంటంటే ఆ విద్యార్థినికి చెందిన ఆధార్ కార్డు అప్డేట్ లేకపోతే చేయించుకోమని సలహా ఇవ్వాల్సింది పోయి కేసు నమోదు చేసే అవకాశం ఉందని చెప్పడం విడ్డూరం. అక్కడ సిబ్బంది సైతం ఇదే మాటను తెలిపారు. కానీ అప్డేట్ లేని ఆధార్ కార్డు వల్ల ఆ విద్యార్థిని ఉచిత ప్రయాణం చేయలేకపోయినప్పటికీ తన దగ్గర ఉన్న డబ్బులతో టికెట్ తీసుకున్న అంశాన్ని మాత్రం ఆర్టిసి కండక్టర్ గాని అక్కడ ఉన్న అధికారులు గానీ పరిగణలోకి తీసుకోకపోవడం మరొక విడ్డూరం. ఇదే విషయమై నిర్మల్ ఆర్టీసీ డిపో మేనేజర్ తో "తెలంగాణ ప్రతినిధి" ఫోన్లో సమాచారం అడగగా ఆధార్ కార్డులను తాను తీసుకోమని చెప్పలేదని అప్డేట్ లేని ఆధార్ కార్డులు సరిచేసుకోమని ప్రయాణికులకి చెప్పాలని సూచించాను తప్పితే స్వాధీనం చేసుకోమని చెప్పలేదు అని అన్నారు. అలాంటి ప్రయాణికుల వద్ద డబ్బులు తీసుకుని టికెట్ ఇవ్వాలని మాత్రమే చెప్పానని ఫోన్లో నిర్మల్ ఆర్టీసీ డిపో మేనేజర్ తెలియజేశారు. ఆధార్ కార్డులను కండక్టర్లు స్వాధీనపరచుకొని మరికొన్ని టికెట్లను అదే ఆధార్ కార్డు పై ఇష్యూ చేయలేరని ఏం నమ్మకం అంటూ పలువురు అక్కడే ఉన్న ప్రయాణికులు సైతం అనుమానం వ్యక్తం చేశారు. వెరసి డబ్బులు చెల్లించి టికెట్ తీసుకున్న కూడా తన ఆధార్ కార్డు ఇవ్వకపోవడంతో తన తోటి విద్యార్థినులు, ప్రయాణికులు చూసే చూపులకి ఆ అమ్మాయి కంటతడి పెట్టకతప్పలేదు. ఇదే విషయమై అక్కడే ఉన్న ఆర్టీసీ అధికారులను మరియు కండక్టర్ ను తెలంగాణ ప్రతినిధి ఇదెక్కడి పద్ధతి అని ప్రశ్నిస్తే మా దగ్గర ఎలాంటి తప్పిదం జరగలేదని జారుకునే ప్రయత్నం చేశారు. ఇలా ఎందుకు చేస్తున్నారని అంతకుముందు అడిగినప్పుడు కావాలంటే కంప్లైంట్ ఇచ్చుకోండి అంటూ పట్టించుకోకుండా దురుసుగా మాట్లాడడం మరొక అంశం. ఇలాంటి బాధ్యతయుతమైనటువంటి ఉద్యోగంలో ఉంటూ ప్రయాణికులు ఉంటే గాని బస్సు నడవని ఆర్టీసీ ఉద్యోగులు ఇలాంటి మాటలు మాట్లాడడం ఎంతవరకు సబబు అనేది ఇక్కడ ప్రశ్న.









# ఆళ్లపల్లి మండలం నుండి డీఎస్సీ ద్వారా సెలెక్ట్ అయిన నూతన ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మానం

**ఆదివాసి మండల అధ్యక్షుడు పాయం రమేష్**



**తెలంగాణ పత్రిక: నవంబర్:1 ఆళ్లపల్లి :** మండల పరిధిలోని ఉమ్మడి గ్రామపంచాయతీ ప్రాంగణంలో ఆదివాసి ఐక్య కార్యచరణ సమితి ఆళ్ళపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో డీఎస్సీ 2024 ద్వారా సెలక్ట్ అయినా నూతన ఉపాధ్యాయులు, కొమరం ధనలక్ష్మి, సుతారి విజయ్ లకు ఉమ్మడి మర్కోడు గ్రామ పంచాయితీ కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా శాలువా తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమై న విద్య ను అందించడమే కాకుండా పాతశాల విద్య. ఆధునిక కాలం లో మనిషి మనుగడ కు చదువు అనివార్య మని చదువు కున్న మనిషి తన జీవితాన్ని బాగుపరుచుకుంటారని ఎవరైనా చిన్న తనం లో తీగ గా ఉన్నప్పుడే ఆ మొక్క ను పైకె క్కి స్తే పందిరంతా పాకి పోయి పూలు కాయలతో చూడముచ్చటగా ఉంటుందన్నారు. పిల్లలకు చిన్న తనం నుంచే మంచి అలవాట్లు, ప్రవర్తన, నైతిక విలువలు నేర్పిస్తే, ఉన్నత మైన మనిషి గా రాణిస్తాడని మంచి అలవాట్లు, మంచి గుణాలు, లక్షణాలు మాదిరి గా విద్య కూడా చిన్న తనం నుంచే అలవాటు పడాలి, విద్య ఉత్తమ లక్షణాలను కలిగిస్తుంది. ఏదేశమైన, రాష్ట్ర మైన త్వరగా అభివృద్ధి చెందాలంటే మొదట విద్యా రంగం సమగ్రా భివృద్ధి సాధించాలి, శాస్త్ర, సాంకేతిక, పారిశ్రామిక పురోభివృద్ధి కి మానవ మేధస్సు ఎంతో అవసరం, ఈ విజ్ఞానం ఒక్క విద్య తోనే సాధ్యం అని తెలిపారునూతనం గా ఉపాధ్యాయ వృత్తి లో వచ్చి న మీరు విద్యా ప్రమాణా లు మెరుగు పర్చు టకు కృషి చేయాలని అంకిత భావంతో పని చేసి, పనిలో ఆనందం, ఫలితం లో ఆనందం, ఈ ఫలితం సమాజానికి ఉపయోగపెట్టడం లో ఆనందం అనేవి మూడు కీలక మైనవి, అని సూచించారు. ఈ కార్యక్రమము లో ఆదివాసీ ఐక్య కార్యచరణ సమితి మండల అధ్యక్షులు పాయం రమేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాయం రామ నర్సయ్య,మాజీ యం పి పి పడిగ. సమ్మయ్య,బి ఆర్ ఏస్ మండల అధ్యక్షులు, పాయం నర్సింహా రావు, మాజీ ఉపసర్పంచులు, పాయం, వెంకట నారాయణ సుతారి, కాంతారావు, కొమరం ప్రభాకర్, న్యూడే మో క్రసీ డివిజన్ నాయకులు, కొమరం. సత్యనారాయణ, ఉపాధ్యాయులు, ముత్తయ్య,గోగ్గల. బాబు రవీందర్, మరియు నూతన ఉపాధ్యాయు ల తల్లి దండ్రులు, సుతారి, బుచ్చి రాములు, సత్యావతి, అంజయ్య (లేటు )తిరుపతమ్మ,గ్రామ పెద్దలు, రాంబాబు, రామనాథం,అగ్ని,వినోద్, సురేష్, నారాయణ, గుమ్మడి, నర్సింహా రావు, వెంకటేశ్వర్లు, పూనెం, రాజు, ముత్తేస్,సుతారి కృష్ణ, మల్లేష్,బోడా యి కుంట, మరియు పాతూ రు గ్రామ స్తులు,తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న బియ్యని పద్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం

**తెలంగాణ పత్రిక** /రంగా రెడ్డి బ్యూరో కొందుర్గు మండలం శ్రీరంగాపురం గ్రామానికి చెందిన బియ్యని పద్మ అనారోగ్యంతో కొంతకాలంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో ఆమెకు ఆర్థిక సహాయం అవసరమని ఎన్ పి ఆర్ డి రాష్ట్ర సభ్యులు ఆశన్నగారి భుజంగారెడ్డి ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విజ్ఞాపనపై స్పందించిన ఖమ్మం, వరంగల్, నల్గొండ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 16,500 ఆర్థిక సాయం మంజూరు చేయించారు. చెక్కును అందజేత కార్యక్రమంఈ చెక్కును శుక్రవారం నాడు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర సభ్యులు ఆశన్నగారి భుజంగారెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందించారు. ఈ సహాయం అందించినందుకు బాధిత కుటుంబం ప్రభుత్వం మరియు సహకారాన్నందించిన నేతలకు కృతజ్ఞ తలు తెలియజేశారు.



# సమగ్ర కుటుంబ ఇంటింటా సర్వేలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలి:బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్

**రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి 53 మంది వివిధ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాల సేకరణ**

**సమగ్ర కులాల ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థితిగతులు తెలుసుకునేందుకు సర్వే**

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో సమగ్ర కులాల స్థితిగతులు తెలుసుకునేందుకు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించిన బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్01:రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుటుంబంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనే విజయవంతం చేయాలని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ అన్నారు. శుక్రవారం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ , బీసీ కమిషనర్ బాల మాయ దేవితో కలిసి కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియం హాల్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సమగ్ర కులాల స్థితిగతుల పై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఉదయం గెస్ట్ హౌస్ లో బీసీ కమిషన్ చైర్ పర్సన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి 53 మంది వివిధ సంఘాల ప్రతినిధులు సమగ్ర కులాల స్థితిగతులపై తమ అభిప్రాయాన్ని తెలియజేసి నిర్దేశిత నమూనాలో వెరిఫికేషన్ అఫిడవిట్ లను ఆరు సెట్లు సమర్పించారు. అభిప్రాయాల సేకరణ కార్యక్రమం అనంతరం బీసి కమిషన్ చైర్మన్ నిరంజన్ పాత్రికేయులతో మాట్లాడుతూ బృహత్తరమైన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని, సమగ్రంగా అన్ని కులాల వారు ఎంతమంది, ఏ స్థితిగతులలో ఉన్నారో తెలుసుకుంటుందని అన్నారు. బీసీలకే పరిమితం కాకుండా ఓసిలు, ఎస్సీ, ఎస్టీ ,మైనారిటీ, సంచార జాతుల ఆర్థిక సామాజిక పరిస్థితి తెలుసుకునే ప్రయత్నం చేపట్టామని అన్నారు. బీసీ కమిషన్ ఎవరి ఒత్తిడులకు గురి కాకుండా ఉన్నది ఉన్నట్లు నివేదిక రూపొందించి సమర్పిస్తామని అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో అభిప్రాయాలు తెలియజేసిన వారు క్షేత్రస్థాయిలో జరిగే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొని ఎన్యుమరేటర్లకు వివరాలు తెలియజేయాలని చైర్మన్ సూచించారు. జనాభాలో ఆయా వర్గాల జనాభా శాతం నిర్ధారించే బాధ్యత వారి పైనే ఉంటుందని, త్వరలో ప్రారంభమయ్యే ఇంటింటి సర్వే లో ప్రజలు పాల్గొని వారి వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, ఈ విషయాన్ని ఏ కుల సంఘం విస్మరించరాదని అన్నారు. రాజకీయ పార్టీల విధి విధానాలు వేరైనప్పటికీ ఈ కార్యక్రమంల ఆటంకాలు,అపోహలు సృష్టించే ప్రయత్నం చేయవద్దని ఆయన కోరారు. కర్ణాటక లో చేపట్టిన సర్వే వివరాలు 10 సంవత్సరాలు గడిచిన బయట పెట్టలేదని , తెలంగాణలో మాత్రం పారదర్శకంగా సర్వే చేపడుతున్నామని అన్నారు. ముఖ్యమంత్రితో సమావేశమై దీనిపై చర్చించిన సమయంలో అడ్వకేట్ జనరల్ సైతం పాల్గొన్నారని తెలిపారు. ప్రస్తుతం తాము ఒక పార్టీకి చెందిన వారం కాదని అన్నారు. కోర్టు ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తామని అన్నారు. న్యాయ నిపుణుల సలహాల మేరకు బీసీ కమిషన్ కార్యక్రమాలు యాథా విధిగా కొనసాగు తాయని చైర్మన్ తెలిపారు. ఉదయం నుంచి అనేక మంది ప్రతినిధులు వారి విజ్ఞప్తి తెలియజేశారని, కులాల స్థితిగతుల గురించి కమిషన్ దృష్టికి తీసుకుని వచ్చారని అన్నారు.బీసీ కమిషన్ ఆహ్వానం మేరకు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న 4 జిల్లాల కలెక్టర్లకు కమిషన్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల గోడు కలెక్టర్లు నేరుగా తెలుసుకోవడం మంచిదని, సమాజంలో ఉన్న అనేక కులాల గురించి మనకు తెలియదని, ఇటువంటి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో అన్నారు. బీసి కమిషన్ సభ్యులు మాట్లాడుతూ, ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, డాక్టర్ సంజయ్, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ప్రజా ప్రతినిధులు రవీందర్ సింగ్, చెల్లా స్వరూప, పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతిక మొదలగు ప్రజా ప్రతినిధులు గెస్ట్ హౌస్ కు వచ్చి తమను కలిసి అభిప్రాయాలు తెలియ జేశారని అన్నారు. బిసి కుల గణన తెరమీదకి వచ్చిన తరువాత బీసీ కులాలే కాకుండా ఎస్సీ, ఎస్టీ, ఓసీలలోని అన్ని కులాలకు సంబంధించి లెక్కలు తేలాలని సర్వే జరుగుతుందని, అందులో భాగంగా బీసీ కమిషన్ సంబంధించి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ గురించి వచ్చినప్పటికీ ప్రజల స్థితిగతుల గురించి అందించిన అభిప్రాయాలను నోట్ చేసుకోవడం జరిగిందని అన్నారు. కులాలకు సంబంధించిన జనాభా, జీవన స్థితిగతుల వివరాలను రాబోయే 3,4 రోజులలో ప్రారంభమయ్యే కులాల సర్వేలో స్పష్టంగా అందజేయాలని సూచించారు. ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలు, డిమాండ్స్ నెరవేరాలంటే క్షేత్రస్థాయిలో జరిగే సర్వేలో క్రియాశీలకంగా పాల్గొనాలని, ఎన్యుమరేటర్లకు సహకరించి సమగ్ర సమాచారం అందించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మి , బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సర్వే ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**







**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 01 (తెలంగాణ పత్రిక):-** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండల కేంద్రం, రాపల్లి గ్రామంలో కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల ఇతర అన్ని అంశాలపై ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. కేటాయించిన ఎన్యుమరేషన్ బ్లాక్ ప్రకారం నిర్ణీత నమూనాలో కుటుంబాల వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ప్రతి 10 ఎన్యుమరేషన్ బ్లాక్ లకు డేటా సేకరణ పర్యవేక్షించేందుకు ఒక సూపర్వైజర్ ను నియమించి ఎన్యుమరేటర్ సేకరించిన వివరాలలో 10 శాతం రాండమ్ కుటుంబాలను ఎంపిక చేసుకొని ఆ ఇండ్లను సందర్శించి వివరాలను పున:పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. వివరాల సేకరణలో గోప్యత, నైతిక ప్రమాణాలు పాటించాలని, కేటాయించిన బ్లాక్ లో అన్ని కుటుంబాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, ఇంటి నంబర్, ఇంటి యజమాని పేరు ఇతర వివరాలు సేకరించిన అనంతరం స్టిక్కర్ ను అట్టి ఇంటి గోడపై అతికించాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు మార్గదర్శకాలను అనుసరించి సర్వే నిర్వహించాలని, సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో ఎన్యుమరేటర్ల పనితీరును పర్యవేక్షించి అవసరమైన సహాయాన్ని అందించాలని తెలిపారు. ఎన్యుమరేటర్లకు ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని, సర్వే ప్రక్రియ వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ శ్రీనివాసరావు దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, మండల పంచాయతీ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఆర్థిక సర్వే కి సర్వం సిద్ధం



తెలంగాణ పత్రిక నవంబర్ (01) సంగారెడ్డి వట్టి పల్లివట్టిపల్లీ మండలం లోని రైతు వేదికలో, సామాజిక ఆర్థిక సర్వే భాగంగా ఎనిమరేటర్, పంచాయతీ కార్యదర్శులు, మరియు సూపర్వైజర్లతో సమావేశం ఏర్పాటు చేసి కుటుంబ యాజమానుల వివరాల నమోదు ఫారాలు ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి,యం.పి.ఓ.ఖాజా నజీరోద్దీన్. యం.పి.డి.ఓ శశీప్రభ. డిప్యూటీ తాసిల్దార్. శంబిరెడ్డి, మరియు మండల స్టాప్ పాల్గొనడం జరిగింది... ఏ ఒక్క గ్రామంలోనూ ఏ ఒక్క కుటుంబ సభ్యుల వివరాలు కూడా మిస్ కాకుండా ప్రతి విషయాన్ని అడిగి మరీ తెలుసుకొని నమోదు చేయాలని ఎం.పీ ఓ. నజీరుద్దీన్ చెప్పుకొచ్చారు

# బీసీల లెక్క తేల్చేందుకే సర్వే

**-రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్**





**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, నవంబర్ 01 (తెలంగాణ పత్రిక) :**రాష్ట్ర జనాభాలో బీసీల లెక్క తేల్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉపాధి, సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తుందని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఖరారు చేసే విషయమై వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కరీంనగర్ లోని కలెక్టరేట్ ఆడిటోరియంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో బహిరంగ విచారణ చేపట్టారు. బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మితో కలిసి నాలుగు జిల్లాల నుంచి తరలివచ్చిన బీసీ సంఘాల నాయకులు, కులస్తుల అభిప్రాయాలు తెలుసుకొని విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ కుల సంఘాల నాయకులు మాట్లాడారు. తమకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్థికంగా అండగా నిలవాలని కోరారు. రాజకీయంగా వెనుకబడి ఉన్నామని, మా పిల్లలకు ఉన్నత చదువులు చెప్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తాము వెనుకబడ్డామని, వేరే కులంలో చేర్చాలని విన్నవించారు. బీసీ మహిళా రిజర్వేషన్లు కూడా కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా నాలుగు జిల్లాల వారీగా వచ్చిన అర్జీలను స్వీకరించారు. తమకు వచ్చిన అర్జీలను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని సభ్యులు పేర్కొన్నారు. ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు, అర్జీలు అందించేందుకు వచ్చిన కుల సంఘాల నాయకులకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా హెల్ప్ డెస్క్, రిజిస్ట్రేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, పెద్దపల్లి కలెక్టర్ కోయ హర్ష, జగిత్యాల కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**-కలెక్టర్ అభిలాష అభినవ్గ్రామంలో అదనపు కలెక్టర్ తో కలిసి పరిశీలన సిబ్బందికి పలు సూచనలు**



నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్-1-తెలంగాణ పత్రిక శుక్రవారం సారంగాపూర్ మండలంలోని చించోలి (బి) గ్రామంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ అంశాలపై కుల సర్వే నిర్వహణకై అధికారులు చేస్తున్న సన్నద్ధత తీరును స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి ఆమె పరిశీలించారు. గ్రామానికి సంబంధించిన వివరాలను, హౌస్ లిస్టింగ్ తీరుకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమగ్ర సర్వేలో ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సర్వే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనిహాసూచించారు. కుటుంబ సర్వేలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ అంశాలను సమీక్షించడం జరుగుతుందన్నారు. ఈ సర్వే కోసం ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు బ్లాక్ ల వారీగా ఇండ్ల వివరాలను సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రతి ఇంటికి ఎన్యుమరేటర్లు వెళ్లి నిర్ణీత ప్రొఫార్మా లో సర్వే వివరాలను నమోదు చేయాలన్నారు. సర్వే పూర్తయిన ఇంటికి స్టిక్కర్లను అతికించాలన్నారు. సర్వే నిర్వహణలో సమయపాలన, ఖచ్చితత్వం పాటించాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రణాళిక అధికారి తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో లక్ష్మీ కాంతారావు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సరైన రోడ్డు లేక ఐలాపూర్ గ్రామంలో ఒకరు మృతి

తెలంగాణ పత్రిక, ఏటూరునాగారం నవంబర్ 01 : సరైన రోడ్డు లేక ఒకరు మృతి చెందిన సంఘటన ములుగు జిల్లాలో చేటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... కన్నాయిగూడెం మండలం ఐలాపూర్ గ్రామానికిచెందిన పులిసే బాబు శుక్రవారం మృతి చెందారు. ఆసుపత్రికివెళ్ళటానికి సరైన రోడ్డు సౌకర్యం ఉన్నట్లు అయ్యితే అంబులెన్స్ (108) ద్వారా తీసు కెళ్తే పులిసే బాబు బ్రతికే వాడని కుటుంబం కంటతడి పెట్టు కుంది. ఈ సందర్భంగా కన్నాయిగూడెం మండల ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ పత్రిక వేలేకరులతో మాట్లాడుతూ... ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన మా ఐలాపూర్ గ్రామ ప్రజల తలరాత మారటం లేదని, అడవిలో ఉన్న బడుగు బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి కోసమే అని చెప్పి అమాయక ప్రజలను ఆసరాగా చేసుకుని ఓట్లు వేయించుకొని మరుసటిరోజు ఓట్లు వేసిన ప్రజల అభివృద్ధి మైమరచి రాజభోగం వేలటం సిగ్గు చేటన్నారు. గత 20 సంవత్సరాల నుండి మా గ్రామానికి సరైన రోడ్డు లేదని, అలాగే త్రాగు నీటి సౌకర్యం లేక ప్రజల ఆకలి దప్పికలతో, అనారోగ్యంతో క్షీణించి ప్రతి ఏటా పేద ప్రజలు చనిపోతున్నారన్నారు. ఐలాపూర్ గ్రామానికి అంబు లెన్స్ రాకపోవడంతో తండ్రి చనిపోయి నెలలు కాకముందే శుక్రవారం



పులిసే బాబు తండ్రి నాగయ్య చనిపోవడం బాధా కరమని, అతని ఇద్దరు బాలికలు, ఒక బాలుడు వారి కుటుం బం రెక్కాడితే డొక్కాడని పరిస్థితి నెలకొంది. ఇప్పుడు పిల్లలు అనాదలుగా ఉండటంతో ప్రభుత్వం వారి కుటుం బాన్ని ఆర్థి కంగా ఆదుకోవాలని డిమాండ్ చేశాడు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయితే మా బ్రతుకులు మారుతాయి కావచ్చనే ధీమా తో ఉంటున్నామన్నారు. ఐలాపూర్ గ్రామానికి కనీస మౌలిక సౌకర్యాలు లేక, మండల కేంద్రానికి వెళ్లేందుకు సుమారు 12 కిలోమీటర్లు ఉందని, మంత్రి సీతక్క చొరవ తీసుకుని వెంటనే తారు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు.

# యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు..

**గంభీరావుపేట, తెలంగాణ పత్రిక నవంబర్01**కొత్తపల్లి గ్రామానికి చెందిన అడ్డా మిత్ర బృందం స్థానిక హై స్కూల్ లో కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ స్టేషన్ ఎస్సై విజయభాస్కర్ తో మత్తు పదార్థాల పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ ఎస్సై విజయభాస్కర్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల బారినపడి వారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, మత్తు పదార్థాల వలన మానసికంగా, శారీరకంగా,ఆర్థికంగా మరియు సామాజికంగా ఎదురయ్యే ఇబ్బందులను విద్యార్థుల కు వివరించి వారి భవిష్యత్తు కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అడ్డా మిత్ర బృంద సభ్యులు ప్రమోద్ తదితరులు పాల్గన్నారు.



# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై సంపూర్ణ అవగాహన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

## సర్వే వివరాలు సమగ్రంగా నమోదు చేయాలి కలెక్టరేట్ నుండి ఆర్డీవోలు, తహశీల్దార్ లకు ఎంపీడీవోలకు టెలి కాన్ఫరెన్స్ ద్వారా సర్వేపై ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 01: తెలంగాణ పత్రిక** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నంబరు 6 నుంచి 18 వరకు నిర్వహించనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక, ఆర్థిక, రాజకీయ,కుల సర్వే) పై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయం నుంచి సంబంధిత ఆర్డీవో లు, తాసిల్దారులు, ఎంపీడీవోలకు కలెక్టర్ సామాజిక, ఆర్థిక, సర్వే మార్గదర్శకాలపై మండలాల ప్రత్యేక టెలి కాన్ఫరెన్స్ ద్వారా తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. ఎన్యుమరేషన్ బ్లాకులు సూపర్వైజర్స్ కరెక్ట్ గా నియమించుకోవాలని, 10 రిజర్వ్ స్టాఫ్ అందుబాటులో ఉంచుకోవాలని ఎన్యూమరేషన్ బ్లాకులో ప్రతి కుటుంబాన్ని క్రమ పద్ధతిలో జాబితా తయారు చేయాల్సి ఉంటుందని తెలిపారు. 2011 సంవత్సర జనాభా లెక్కల ప్రకారం జిల్లాలో 1.68 లక్షల కుటుంబాలున్నాయని, 1600 మంది ఎన్యూమరేటర్లతో సర్వే నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. సర్వే ప్రక్రియలో సూపర్వైజర్స్ పది శాతం రాండంగా డేటా ఖచ్చితంగా తనిఖీ చేయాలని తెలిపారు. మున్సిపాలిటీలలో ఉన్న వార్డులలో ఏ ఒక్క ఇంటిని కూడా విడిచి పెట్టారాదన్నారు. అనంతరం మండల అభివృద్ధి అధికారులతో టెలికాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడారు రాష్ట్రంలోని షెడ్యూల్ కులాలు షెడ్యూల్డ్ తెగలు వెనుకబడిన తరగతులు ఇతర బలహీన వర్గాల అభివృద్ధి కొరకై వివిధ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి మరియు రాజకీయ అవకాశాలను మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేయడం కోసం ఈ సర్వే ప్రభుత్వం చేపడుతున్నట్లు



క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని మండల అభివృద్ధి అధికారి ఆదేశించారు. కార్యక్రమంలో అదరపు కలెక్టర్ నగేష్,మెదక్ ఆర్డీవో రమాదేవి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, సంబంధిత శాఖల తహశీల్దార్ లు, ఎంపీడీవోలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటా ఆనందాల దీపాలు వెలగాలి



**తుంగతుర్తి : నవంబర్ 1. ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి:**వెలుగుల పండుగ దీపావళి తెలుగువారి జీవితాల్లో వేల కాంతులు నింపాలని నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోడుసు లింగయ్య గారు ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా నాగారం మండల ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు. దీపావళి సందర్భంగా ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని, ప్రజలందరి జీవితాలు శోభాయమానంగా వెలుగొందాలని, ప్రతి ఇంటా ఆనందం విరాజిల్లాలని,నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోడుసు లింగయ్య యాదవ్ గారు ఆకాంక్షించారు.

## రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులుగా ఎన్నికైన శ్రీ చెవిటి వెంకన్న యాదవ్



**తుంగతుర్తి: నవంబర్1. ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి :**తుంగతుర్తి మండల యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.. తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులుగా నియమితులైన శ్రీ చెవిటి వెంకన్న యాదవ్ గారికి... ఘనంగా సన్మానించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల యువజన అధ్యక్షుడు వీరబోయిన గంగరాజు యాదవ్. తుంగతుర్తి మండల యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లపు వేణు వర్మ.. యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగమల్లు. శ్రీను. శ్రవణ్ కుమార్. అనిల్.మధు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ ముక్తార్ మృతి కుటుంబానికి తీరని లోటు మాజీ కార్పొరేషన్ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్

**జహీరాబాద్ తెలంగాణ పత్రిక నవంబర్ 01**జరా సంఘం మండల్ మాజీ సర్పంచ్ ముక్తార్ మృతి కుటుంబానికి తీరని లోటు మాజీ కార్పొరేషన్ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ జహీరాబాద్ తెలంగాణ పత్రిక నవంబర్ 01జరా సంఘం మండల్ మేదపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ముక్తార్ ఇటీవల మృతి చెందిన విషయం తెలియగానే శుక్రవారం మధ్యాహ్నం కార్పొరేషన్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ గారు మ్యాదపల్లి గ్రామానికి వెళ్లి కీర్తిశేషులు ముక్తార్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ముక్తార్ మృతి తీరని లోటని కుటుంబ సభ్యులు వారి అడుగుజాడల్లో నడవాలని అన్నారు మరియు తీన్మార్ మల్లన్న టీం నర్సింలు తల్లి మృతి చెందిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కార్పొరేషన్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ వారితోపాటు మాజీ సర్పంచ్ ముల్తానీ పటేల్ శ్రీకాంత్ అభిలాష్ రెడ్డి ఇక్బాల్ తదితరులు ఉన్నారు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ముక్తార్ ఇటీవల మృతి చెందిన విషయం తెలియగానే శుక్రవారం మధ్యాహ్నం కార్పొరేషన్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ మ్యాదపల్లి మాజీ సర్పంచ్ ముక్తార్ మృతి కుటుంబానికి తీరని లోటు మాజీ కార్పొరేషన్ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ జహీరాబాద్ తెలంగాణ పత్రిక నవంబర్ 01జరా సంఘం మండల్ మేదపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ముక్తార్ ఇటీవల మృతి చెందిన విషయం తెలియగానే శుక్రవారం మధ్యాహ్నం కార్పొరేషన్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ గారు మ్యాదపల్లి గ్రామానికి వెళ్లి కీర్తిశేషులు ముక్తార్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ముక్తార్ మృతి తీరని లోటని కుటుంబ సభ్యులు వారి అడుగుజాడల్లో నడవాలని అన్నారు మరియు తీన్మార్ మల్లన్న టీం నర్సింలు తల్లిగారు మృతి చెందిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కార్పొరేషన్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ వారితోపాటు మాజీ సర్పంచ్ ముల్తానీ పటేల్ శ్రీకాంత్ అభిలాష్ రెడ్డి ఇక్బాల్ తదితరులు ఉన్నారు గ్రామానికి వెళ్లి కీర్తిశేషులు ముక్తార్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ముక్తార్ మృతి తీరని లోటని



కుటుంబ సభ్యులు వారి అడుగుజాడల్లో నడవాలని అన్నారు మరియు తీన్మార్ మల్లన్న టీం నర్సింలు తల్లిగారు మృతి చెందిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కార్పొరేషన్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ వారితోపాటు మాజీ సర్పంచ్ ముల్తానీ పటేల్ శ్రీకాంత్ అభిలాష్ రెడ్డి ఇక్బాల్ తదితరులు ఉన్నారు

# గృహాల జాబితా సమగ్రంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

## మెదక్ మున్సిపాలిటీ పరిధిలో నవాబ్ పేట నందు క్షేత్రస్థాయిలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై హౌస్ లిస్టింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలన



**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 01: తెలంగాణ పత్రిక** శుక్రవారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలో నవాబ్ పేట నందు సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వే ప్రక్రియలో భాగంగా గృహాల జాబితా నమోదు ప్రక్రియను క్షేత్రస్థాయిలో కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే ఈనెల 6 నుండి 18 వరకు నిర్వహణలో భాగంగా గృహాల జాబితా నమోదు ప్రక్రియను పరిశీలించడం జరిగిందని, మెదక్ మున్సిపాలిటీ పరిధిలో 18 వేల 563 గృహాలు ఉన్నాయని, ఎన్యుమరేటర్లు 126, మంది 11 మంది సూపర్వైజర్ నియమించామని ,126 బ్లాకులుగా ఏర్పాటు చేసుకుని సర్వే ఎటువంటి లోటుపాట్లు జరగకుండా సమర్థవంతంగా నిర్వహించడానికి తగు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు.



సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే పై మున్సిపాలిటీ నుంచి పట్టణంలో విస్తృత ప్రచారం గావించాలని తద్వారా గృహాల్లో నివసించే ప్రజలు సర్వే నిర్వహించడానికి వచ్చే అధికారులకు సమగ్ర సమాచారం అందివ్వడానికి సిద్ధంగా ఉంటారని సర్వే వేగవంతం అవ్వడానికి కూడా దోహదపడుతుందన్నారు. ఈనెల 6 నుండి చేపట్టే సర్వే ప్రక్రియకు ప్రతి ఇంటి యజమాని ఫోన్ నెంబర్ కుటుంబ సభ్యుల యొక్క ఆధార్ కార్డు, రేషన్ కార్డు, భూమికి సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకం సమగ్ర సమాచారంతో సిద్ధంగా ఉండి సర్వేకు వచ్చిన అధికారులకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి ఇంటిని కచ్చితంగా ఈ సర్వే ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలని, హౌస్ లిస్ట్ ప్రక్రియ చేపట్టినప్పుడు ప్రజలకు ఈ సర్వేపై పూర్తి అవగాహన చేసుకుంటూ కొనసాగింపు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు,సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్లడ్ డైట్ తీసుకోలేదు కానీ బ్లడ్ తీసినట్లు రిపోర్టు

## నాచు నీళ్లతో రోగుల ఇబ్బందులు రోగి చెప్తేనే స్పందించిన వైద్య సిబ్బంది

**బాన్సువాడ ఆర్ సి నవంబర్ 01 తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని అనారోగ్యంతో ఓ మహిళ ఆసుపత్రిలో చేరింది. వాస్తవంగా ఆసుపత్రిలో చేరిన రోగికి రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు చేసిన తర్వాత ఏ వ్యాధి ఉందో వైద్యాధికారులు ధ్రువీకరించి కావలసిన మందులు అందజేస్తారు. కానీ కామారెడ్డి జిల్లా బాన్సువాడ ఏరియా ఆసుపత్రిలో రోగికి రక్త పరీక్షలు చేయకముందే చేసినట్లు వైద్య సిబ్బంది రిపోర్టుల ఇవ్వడం వారి నిర్లక్ష్యాన్ని చాటి చెబుతుంది. వివరాలు వెళితే.బాన్సువాడ ఏరియా ఆసుపత్రిలో రోగి నుంచి బ్లడ్ తీసుకోక ముందే బ్లడ్ రిపోర్ట్ ఇచ్చారు. ఇదేంది మేడం రక్తం తీసుకోక ముందే రక్త పరీక్షల రిపోర్టు ఎలా వచ్చింది అని గైని రామవ్వ కొడుకు నిలదీశారు. అయినా వైద్య సిబ్బంది స్పందించకుండా చేతులెత్తి వేశారు. ఇది బాన్స్వాడహా ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యాన్ని చాటిచూపుతుంది. ఆసుపత్రిలో చేరిన గైని రామవ్వకు ఎలాంటి చికిత్సలు చేయకుండాహా ఎలాంటి మందులు ఇవ్వట్లేదు బయట నుంచే తీసుకొని రమ్మంటున్నారని రామవ్వ కొడుకు ఆరోపించారుహా టెస్టు కూడా



బయటనేహాగైని రామవ్వ తన కొడుకు బాన్సువాడ ఆసుపత్రిలోహా ఆస్పత్రిలో చేర్పించాడు. బ్లడ్ తీసుకోకముందే బ్లడ్ రిపోర్ట్ ఇచ్చారు. ఈ విషయమై పిట్ల మండలం మద్దెల చెరువు గ్రామానికి చెందిన రామవ్వ బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరితే వైద్య పరీక్షలు నిర్వహించకుండా బయట నుంచి వైద్య పరీక్షలు చేయించుకో రమ్మని,మందులు లేవని బయట నుంచే తెచ్చుకోమని సలహాలు ఇస్తున్నారని రామప్ప కొడుకు సూపర్డెంట్ కు ఫిర్యాదు చేశారు. నిర్లక్ష్యం చేసిన వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలంటూ ఆయన డిమాండ్ చేశారు.

# కేంద్ర ప్రభుత్వానికి కార్మికులు తగిన బుద్ధి చెప్పాలి

## ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాసరావు

**తెలంగాణ పత్రిక సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 01 :** కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ మోడీకి తగిన బుద్ధి చెప్పాలని ఏ ఐ టి యు సి జిల్లా కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఇమాంపేట దగ్గర హెచ్పిసిఎల్ ఆయిల్ ట్యాంకర్, డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ వేడుకలకు ఘనంగా నిర్వహించారు. అనంతరం పతాక ఆవిష్కరణ చేసి ఆయన మాట్లాడుతూ కార్మిక ప్రయోజనాలను కాపాడే 44 చట్టాలను కాలరాస్తూ నాలుగు కోట్ల వివిధ కేటగిరి పేరిట విభజించి కార్మికులకు అన్యాయం చేసిన కేంద్ర ప్రభుత్వానికి కార్మికులు తగిన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. నిత్యవసర వస్తువులతో పాటు గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెంచుతూ ప్రజలపై ధనభారం మోపటం, మత ఉద్రేకాలను రెచ్చగొడుతూ మరల అధికారానికి రావటమే ధ్యేయంగా అడుగులు వేయటం జరుగుతుందని ఈ విధానాలు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 10 కార్మిక ఉద్యోగ సంఘాలు సమ్మె ఆందోళనలు చేపట్టడం జరిగింది అన్నారు. ఈనెల నవంబర్ 26న దేశవ్యాప్తంగా సార్వత్రిక నిరసనకు కార్మిక, రైతు సంఘాలు ఐక్య కార్యాచరణ పిలుపునిచ్చిందని ఈ నేపథ్యంలో యావత్ కార్మిక వర్గం, ఉద్యోగులు బిజెపి హటావో... దేస్కో బచావో ఉద్యమానికి సిద్ధం కావాలని ఆయన కార్మికులోకానికి పిలుపునిచ్చారు.




ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఏఐటీయూసీ ప్రాంతీయ అధ్యక్షులు దంతాల రాంబాబు, ప్రాంతీయ సలహాదారులు చామల అశోక్ కుమార్, హెచ్పీసీఎల్ సంఘం అధ్యక్షులు బాబా, ఏ ఐ వై ఎఫ్ పట్టణ కార్యదర్శి శ్రీకాంత్, హెచ్పీసీఎల్ కార్మిక సంఘా నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంబించాలి..

**తుంగతుర్తి: నవంబర్ 1.( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి:**తాటికొండ సీతయ్య ఎక్స్ ఎంపీపీ టిఆర్ఎస్ మండల అధ్యక్షులు మాట్లాడుతూతుంగతుర్తి మండలంలోని బండరామారం గ్రామఐకేపీ సెంటర్ లో టిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంబించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలియ చేశారు. నిరసన కార్యక్రమం లో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పిన మాట ప్రకారం దొడ్డు దాన్యానికి బోనస్ 500చెల్లించాలని. సన్న ధాన్యం.. దొడ్డు ధాన్యం ఒకేచోట అన్ని ఐకేపీ సెంటర్ల లో కొనే విధంగా చెర్యలు చేపట్టాలని. వర్షాలు రాక ముందే కొనుగోళ్లు ప్రారంభం చెయ్యాలని ఇప్పటికే 20రోజుల నుండి రైతులు ఐకేపీ కల్లాల్లో ధాన్యం పోశారని ఇప్పటికి ఇంకా మిల్లులు అలాట్మెంట్ చేయలేదని తక్షణమే మిల్లులు అలాట్ మెంట్ చేసి కొనుగోళ్లు ప్రారంభం చేయాలనిడిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్



నాయకులు పులుసు ఉప్పలయ్య కోటమర్తి సైదులు. కొల్లూరి మహేందర్. గడ్డం సూరయ్య. చల్ల ఏక స్వామి. చల్ల వెంకన్న. రెగటి ఎల్లయ్య. బైరోజు సోమనర్సయ్య. కోరుకొప్పుల వాసుదేవ. గడ్డం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అల్లాదుర్గంలో ఘనంగా మాజీ ఎంపీ బిబీ పాటిల్ జన్మదిన వేడుకలు

**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 01 తెలంగాణ పత్రిక** అల్లాదుర్గం జహీరాబాద్ తాజా మాజీ ఎంపీ బిబి పాటిల్ జన్మదిన వేడుకలు మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బీబీ పాటిల్ జన్మదిన సందర్భంగా నాయకులు కార్యకర్తలు ఒక్కరికి ఒకరూ స్వీట్లు పంచుకున్నారు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి నాయకులు బ్రహ్మం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లు , కాల రాములు, సాయిలు గౌడ్ లు మాట్లాడుతూ. జహీరాబాద్ పార్లమెంట్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ ఎంపీగా ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని ఏన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశాడని, వారు కొనియాడారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న గొప్ప



నాయకుడని ఆ భగవంతుడు ఆయనకు ఎప్పుడు ఆయురారోగ్యాలు. సుఖశాంతులు ఇవ్వాలని భగవంతుని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో యూత్ నాయకులు రమేష్, వడ్ల బాలరాజ్, కార్యకర్తల వీరయ్య స్వామి, నర్సింలు, పరిపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ ఆర్డీవో ని సన్మానించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 1)–** ఇటీవలి బదిలీల్లో ఖమ్మం రెవిన్యూ డివిజనల్ అధికారిగా పనిచేస్తూ, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారిగా బదిలీపై వెళ్లిన జి. గణేష్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో సన్మానించి, జ్ఞాపిక ను అందజేశారు. ఎన్నికలు, వరదల సందర్భంగా సమర్థవంతంగా పనిచేసి, ఉత్తమ సేవలు అందించారని, ఖమ్మం ఆర్డీవోగా గణేష్ అందించిన సేవలను కలెక్టర్ కొనియాడారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, డిఆర్వో రాజేశ్వరి, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, కలెక్టరేట్ ఏవో అరుణ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు తదితరులు ఉన్నారు.



# అనంతారం గ్రామం లో ఘనంగా దీపావళి వేడుకలు

**తెలంగాణ పత్రిక పెన్ పహాడ్ నవంబర్ 01 :** మండల కేంద్రం లో ని అనంతారం గ్రామం లో దీపావళి పర్వదినాన్ని ఘనంగా నిర్వహిం చా రు. గురువారం మహిళలు ప్రత్యేకంగా లక్ష్మిదేవి పూజలు నిర్వహించారు.సాయంత్రం వేళలో వాకిళ్లముం దు అందమైన ముగ్గులు వేసి ప్రమిదలు వెలిగించి రకరాల రంగుళ క్రాకర్లు, పటాస్ లు కాల్చి సందడి చేశారు. అనంతారం గ్రామ మాజీ ఎంపీటీసీ మామిడి రేవతి పరంధాములు, మామిడి అనిత శంకర్ వారి వారి గృ హాల్లో దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు.



# సమగ్ర కుటుంబ ఇంటింటా సర్వేలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలి

**-బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్**

**- సమగ్ర కులాల ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థితిగతులు తెలుసుకునేందుకు సర్వే**






పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్-01 (తెలంగాణ పత్రిక):రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుటుంబంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనే విజయవంతం చేయాలని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ అన్నారు. బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, బీసీ కమిషనర్ బాల మాయ దేవితో కలిసి కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియం హాల్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సమగ్ర కులాల స్థితిగతుల పై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. అభిప్రాయాల సేకరణ కార్యక్రమం అనంతరం బీసి కమిషన్ చైర్మన్ నిరంజన్ పాత్రికేయులతో మాట్లాడుతూ బృహత్తరమైన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని, సమగ్రంగా అన్ని కులాల వారు ఎంతమంది, ఏ స్థితిగతులలో ఉన్నారో తెలుసుకుంటుందని అన్నారు. బీసీలకే పరిమితం కాకుండా ఓసిలు, ఎస్సీ, ఎస్టీ ,మైనారిటీ, సంచార జాతుల ఆర్థిక సామాజిక పరిస్థితి తెలుసుకునే ప్రయత్నం చేపట్టామని అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో అభిప్రాయాలు తెలియజేసిన వారు క్షేత్రస్థాయిలో జరిగే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొని ఎన్యుమరేటర్లకు వివరాలు తెలియజేయాలని చైర్మన్ సూచించారు. జనాభాలో ఆయా వర్గాల జనాభా శాతం నిర్ధారించే బాధ్యత వారి పైనే ఉంటుందని, త్వరలో ప్రారంభమయ్యే ఇంటింటి సర్వే లో ప్రజలు పాల్గొని వారి వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, ఈ విషయాన్ని ఏ కుల సంఘం విస్మరించరాదని అన్నారు. రాజకీయ పార్టీల విధి విధానాలు వేరైనప్పటికీ ఈ కార్యక్రమంలో ఆటంకాలు,అపోహలు సృష్టించే ప్రయత్నం చేయవద్దని ఆయన కోరారు. బీసి కమిషన్ సభ్యులు మాట్లాడుతూ,ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, డాక్టర్ సంజయ్, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ప్రజా ప్రతినిధులు రవీందర్ సింగ్, చెల్లా స్వరూప, పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతిక మొదలగు ప్రజా ప్రతినిధులు గెస్ట్ హౌస్ కు వచ్చి తమను కలిసి అభిప్రాయాలు తెలియ జేశారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ లు కోయ శ్రీహర్ష, సందీప్ కుమార్ ఝు, బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మి , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మా అనాథ వృద్ధాశ్రమంలో దీపావళి వేడుకలు..



**గంభీరావుపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 01:** గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాధ వృద్ధాశ్రమంలో దీపావళి పర్వదిన పండుగను మా అనాధ వ్యవస్థాపకులు మల్లుగారి నర్సయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు వృద్ధాశ్రంలోని వృద్ధులతో కలిసి దీపాలను వెలిగించి బాణాసంచా కాల్చి వృద్ధులకు స్వీట్లు పంపిణీ చేశారు.

## సర్వేను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక నవంబర్ 01తంగళ్ళపల్లి మండలం తాడూర్, బద్దెనపల్లి లో కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)ను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎన్యూమరేటర్ బ్లాక్ చేపడుతున్న సర్వేను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, తహసిల్దార్ జయంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో డి ఎస్ సి.నూతన ప్రభుత్వ ఉద్యోగులకు సన్మానం





**కొడిమ్యాల ప్రతినిధి నవంబర్ 01(తెలంగాణ పత్రిక)**కొడిమ్యాల మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గుడికందుల మహేష్ ఆధ్వర్యంలో వివిధ శాఖలలో డి.ఎస్.సి.ప్రభుత్వ ఉద్యోగం పొందిన గురుకుల ఉపాధ్యాయులకు మరియు డి ఎస్ సి.ఉపాధ్యాయులకు అంబెడ్కర్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు అనంతరం. ఈ కార్యక్రమం లో నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు సమ సమాజ నిర్మాణకుడు విద్యార్థులని వివిధ రంగాల వారిని తయారు చేసేవారు ఉపాధ్యాయులు అని కొనియాడారు. వారు ఎంతో కష్టపడి ఈ ఉద్యోగం పొందాము ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని చదువును ఆయుధంగా తీసుకొని కష్టాలకు కన్నీళ్లను ఓర్చుకొని పేదరికాన్ని అనుభవిస్తూ ఒడిదొడుకులకు నిలుచుకొని ఈ సమాజానికి ఏదో చేద్దామని ఒక లక్ష్యంతో వచ్చారని తెలిపారు. ఈ ఉద్యోగం సాధించి పొందామని తెలియజేసారు ఉద్యోగం పొందిన వారు కొత్తూరి సురేష్ పీ.జీ.టీ గురుకుల, గుండు క్రాంతి టీ.జీ.టీ గురుకుల, కొత్తూరి శేఖర్ ఎస్.ఏ సోషల్ ,లక్ష్మిరాజ%శీ% ఎస్.ఏ తెలుగు,దేవదాస్ ఎస్.జి.టీ లింగంపెల్లి పీటర్ పాల్ లైబ్రరియన్ మైనారిటీ గురుకుల,మార్గం నవీన్ పి.ఈ.టీ.ఈ కార్యక్రమంలో ఎస్.సి,ఎస్.టి లాయర్స్ అస్సోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బిరుదుల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి గుడికందుల మహేష్,అంబెడ్కర్ సంఘము నాయకులు కొత్తూరి స్వామి,కోలపురం రమేష్,మంకాళి గంగాయ్య అధ్యాపకులు పి.తిరుపతి,భాస్కర్,ప్రవీణ్,ఉపాధ్యాయులు మల్లారపు రాజు, అంజయ్య,రాజబాబు,డేవిడ్ సన్ తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్ సిస్టంను ప్రారంభించిన ఎంఎల్ఏ

**వివేక్ వెంకటస్వామి......**



**మందమర్రి టౌన్ నవంబర్ 1 (తెలంగాణ పత్రిక)**మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని రామన్ కాలనీ ప్రాంతంలోహా రైల్వే బ్రిడ్జి పై 40 లక్షలతో నిర్మించినహా సెంట్రల్ లైటింగ్ సిస్టంను గురువారం చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలనలో చెన్నూరు నియోజకవర్గంలో 500 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల వరకు వైద్యం అందుతుందని ఇందిరమ్మ ఇల్లు అర్హులైన పేదలకు పారదర్శకంగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీలు వేయడం జరిగిందని అన్నారు. మందమర్రి లో 102, 108 అంబులెన్స్ లు అందుబాటులో ఉన్నాయని అవసరమైతే ఇంకొకటిహా ఏర్పాటు చేస్తామని తెలిపారు. అవసరమైన చోట ప్రతి వార్డులో సైడ్ డ్రైన్స్ సిసి రోడ్లు అలాగే సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నల్లాల ఓదెలు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆర్ఓబి అధికారులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ , ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సొత్తుకు సుదర్శన్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గడ్డం రజిని, పట్టణ ఉపాధ్యక్షులు కనకం రాజు, మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీల్,కాంగ్రెస్ నాయకులు దుర్గం నరేష్, గుడ్ల రమేష్, యం తిరుమల్ ,తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు ప్రారంభోత్సవాలు ముందుకు సాగని వడ్ల కొనుగోలు..

**..కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కోడే రమేష్..**



**గంభీరావుపేట, తెలంగాణ పత్రిక నవంబర్01:** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో కొనుగోలు కేంద్రాల వద్ద వడ్ల కాంటాలు మొదలు కాకపోవడంతో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కోడె రమేష్ రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రైతులు ఆరు కాలం శ్రమించి పండించిన వరి పంటను వడ్ల కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి 15 రోజులు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ప్రారంభోత్సవాలకు మాత్రమే పరిమితం అయిందని బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆరోపించారు. ఇప్పటికి జిల్లాలో ఒక్క ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం కాకపోవడం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం మాత్రమే అని చేతల ప్రభుత్వం కాదని అన్నారు ఇప్పటికీ ధాన్యం కొనుగోలు ప్రారంభం కాకపోవడంతో రైతులు అకాల వర్షాలు కురుస్తుండగా వడ్ల కాంటాలు ప్రారంభించకపోవడంతో రైతులు ఆందోళన చెంది దళారులను ఆశ్రయిస్తున్నారు రైతులు నష్టాన్ని కష్టాన్ని శ్రమను ఓర్చుకునేవారు కాబట్టే కాంగ్రెస్ నాయకులు కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాలకు వస్తున్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ క్వింటాలకు 500 రూపాయల వాగ్దానాన్ని అమలు చేయాలని రైతు ప్రశ్నిస్తే ఏ ఒక్క నాయకుడు కూడా ధాన్యం కొనుగోలు కేంద్రల ప్రారంభోత్సవంలో పాల్గొనేవారు కాదన్నారు కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తున్న మద్దతు ధరతో పాటు ఎన్నికల ముందు ప్రకటించిన 500 రూపాయల బోనస్ ను చెల్లించి ధాన్యం కొనుగోలును ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

# ఉపాధి కోల్పోతున్న స్థానిక కార్పెంటర్లను ప్రభుత్వం ఆదుకోవాలి.... నరసింహా చారి



**హుజూర్ నగర్. సెప్టెంబర్ 1( తెలంగాణ పత్రిక):**శ్రీశ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో నూతనంగా ఏర్పడినటువంటి కార్పెంటర్ యూనియన్ మొట్టమొదటి సమావేశం శుక్రవారం గౌరవాధ్యక్షులైన చేపూరి నరసింహ చారి, రాగి శ్రీనివాసచారి అధ్యక్షతన సమావేశంలో జరిగినది. ఈ సమావేశంలో కొన్ని తీర్మాలను కార్పెంటర్ యొక్క సమస్యలు ప్రస్తావించడం జరిగింది .కార్పెంటర్లకు జీవనోపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని, ఇతర ప్రాంతాలు వచ్చిన కార్పెంటర్లు వలన లోకల్ కార్పెంటర్లకు పని లేక ఇబ్బంది పడుతున్నారని, కార్పెంటర్లు కొన్ని తీర్మానాలు చేసుకోవడం జరిగింది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన నూతన కార్పెంటర్ కి సభ్యత్వం తీసుకోవాలని ,అదేవిధంగా ప్రభుత్వం పేద కార్పెంటర్లను ఆదుకోవాలని, ఇందిరమ్మ ఇండ్లనుఅర్హులైన కార్పెంటర్లకు ఇవ్వాలని, రామస్వామి గుట్ట దగ్గర డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో అర్హులైన పేద కార్పెంటర్ లకు కేటాయించాలని,50 సంవత్సరాల నిండిన ప్రతి కార్పెంటర్ వృత్తిదారునికి పెన్షన్ సదుపాయం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి కార్పెంటర్ ఏకతాటిపై నిలబడాలని సమావేశంలో తీర్మానించనైనది. అనంతరం శ్రీ విఘ్నేశ్వర వుడ్ డిజైనింగ్ వర్క్స్ పి యశ్వంత్ ద్వారా టేపుల బహుకరణ జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పెంటర్స్ యూనియన్ అధ్యక్షులు గోధురిబ్రహ్మాచారి, కార్యనిర్వాక అధ్యక్షుడు పెద్ద సూర్యనారాయణ చారి ,ప్రధాన కార్యదర్శి దేశ ఉపేంద్ర చారి ,కోశాధికారి రాగి రాజశేఖర్ ,దేవాలయ చైర్మన్ తాళ్లూరి హనుమాచారి ,బంగారు బ్రహ్మాచారి, శ్రీపాది రంగయ్య చారి ,నాగాచారి ఆనపు శ్రీనివాసచారి ,మంగాచారి ,రుద్రోజు శ్రీనివాసచారి, లింగగిరి దుర్గా కేశవరపు బ్రహ్మాచారి, చికాకుల అనిల్ హరీష్ చారి, శ్రావణి చారి బ్రహ్మాచారి, నరసింహ చారి వెంకటాచారి, శ్రీనివాసచారి ,చెల్లాల లక్ష్మణాచారి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వేల్పుల

# బుచ్చి రాములను పరామర్శించిన తుమ్మల యుగంధర్, సాదు రమేష్ రెడ్డి





**(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబరు 1):**-ఇటీవల మా మామయ్య వేల్పుల బుచ్చి రాములు కి రోడ్డు ప్రమాద జరిగి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని మా మామయ్య ని పరామర్శించిన రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల యుగంధర్ మరియు సాధు రమేష్ రెడ్డి వారి ఇరువురికి నా ప్రత్యేక ధన్యవాదాలు.

ఆపదంటేచాలు ఇట్టే వాలిపోతారు ఆ ఇద్దరు వారే నేను అభిమానించే మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రధానులునేను ఇబ్బందుల్లో ఉన్న విషయం తెలుసుకొని వారి అమూల్యమైన సమయాన్ని ఆస్పత్రికి వచ్చి మా మామయ్య నీ పరామర్శించి,నాకు మనోధైర్యం నింపి,సహాయ సహకారాలు అందించినందుకు నేను ఎప్పటికీ మర్చిపోలేను. మీ రుణం తీర్చుకోలేనిది..అయ్యప్ప,స్వామియే శరణం అయ్యప్ప మీపోలూరి రమేష్.

# యువత డ్రగ్స్ బారిన పడొద్దు ఎమ్మెల్యే జారె

**- గ్రామపంచాయతీ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ లో విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం**





**అశ్వారావుపేట నియోజకవర్గ, నవంబర్ 1, (తెలంగాణ పత్రిక)**మండల పరిధిలోని లింగాలపల్లి గ్రామంలో గ్రామ పెద్దల సహకారంతో గ్రామపంచాయతీ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ క్రమంలో ప్రథమస్థానంలో నిలిచిన జట్టుకి స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మొదటి బహుమతి అందించారు. రెండు మూడు నాల్గవ బహుమతులను మాజీ సర్పంచ్ చాప రాఘవయ్య, పండా భాను, లాలు, చాప ఆనంద్ ల సహకారంతో అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ క్రీడాకారులను వెన్నుతట్టి ప్రోత్సహిస్తానని క్రీడల వల్ల శారీరక మానసిక ఆనందమే కాకుండా మెరుగ్గా రానిస్తే జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఆడే గొప్ప అవకాశం వస్తుందని అన్నారు. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో వివిధ క్రీడాలలో పాల్గొంటున్న వారు గ్రామీణ ప్రాంతాలు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారే అధిక శాతం ఉన్నారని, ఆటలలో ధనిక పేద అనే తేడా ఉండదని పట్టుదల శ్రమ ఉంటే ఎవరైనా ఉన్నత స్థానానికి వెళ్లొచ్చన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచే క్రీడాకారులకు తన ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. అలాగే యువత గంజాయి, డ్రగ్స్, మందు, పేకాట లాంటి చెడు వ్యసనల వైపు వెళ్లొద్దన్నారు. చిన్నతనంలోనే ఏదో ఒక తప్పిదం వల్ల ప్రాణాలు కోల్పోయి కుటుంబాలను ఒంటరిగా మిగులుస్తున్నారని, రోడ్డు ప్రమాదాల బారిన పడి మైనర్లు కూడా ప్రాణాలు కోల్పోతున్నారని తల్లిదండ్రులు పిల్లలుకు బండ్లు కొనిచ్చే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించవలసిన అవసరం ఉందన్నారు. పిల్లలను మంచిగా చదువుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**మిరుదొడ్డి, నవంబర్ 01 (తెలంగాణ పత్రిక):**సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలోని మండల కేంద్రమైన మిరుదొడ్డిలో గురువారం రాత్రి ఎర్రోళ్ల ముత్తయ్య అనే వృద్ధుడు అనారోగ్యంతో మృతి చెందాడు. ముత్తయ్య గ్రామ పంచాయతీలో గత కొన్ని సంవత్సరాలుగా సపాయి కార్మికుడిగా పని చేశారు. అనారోగ్యంతో గురువారం అర్ధరాత్రి చనిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్ రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఏదైనా ఆపద కలిగినప్పుడు తప్పకుండా ఆదుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.

# బోరేగాం లో ఘనంగా దీపావళి సంబరాలు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్-1-తెలంగాణ పత్రిక:-** నేరేడిగొండ మండలంలోని బోరేగాం గ్రామంలో దీపావళి సంబరాలను ఆడపడుచులు అంతా కలిసి జరుపుకోవడం చూపరులను ఆకట్టుకుంది. చుట్టుపక్కల గ్రామాలైన బోరేగాం తండా గ్రామానికి చెందిన పిల్లలు యువతులు పెద్దలు అంతా ఒకచోట చేరి దీపావళి సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు ముఖ్యంగా అందరూ ఒకచోట చేరి ప్రతి పండగను ఇలా కలిసి మెలిసి జరుపుకోవడం తమ ఆనవాయితీగా వస్తుందని అందుకు ఆ లక్ష్మి మాత కటాక్షం తప్పకుండా లభిస్తుందని నమ్మకమని తెలియజేశారు.

# హెూంగార్డుల సంక్షేమానికి ఎల్లావేళలా కృషి చేస్తాం

**- యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యం**
**- హెూం గార్డ్స్ పోలీసు శాఖలో అంతర్భాగమే.**
**- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ**



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 01 (తెలంగాణ పత్రిక):** జిల్లాలో ఉన్న హెూంగార్డు సిబ్బందికి కమిషనర్ కార్యాలయంలో దర్బార్ నిర్వహించి క్షేత్రస్థాయిలో ఉన్న వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ హెూంగార్డు నుండి ఉన్నతాధికారి వరకు అందరం ఒక కుటుంబ సభ్యులమని.. మన కుటుంబం పోలీస్ కుటుంబం అని పేర్కొన్నారు. హెూంగార్డ్ సిబ్బందికి యూనిఫామ్ అలవెన్స్ త్వరలో అందజేస్తామని తెలిపారు. రేయిన్ కోట్స్, హెల్త్ కార్డుల గురించి పై అధికారులకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయడం జరుగుతుందన్నారు. యూనిఫామ్ వేసుకున్న ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ చాలా ముఖ్యమని యూనిఫాంలో ఉన్న వారిని ప్రజలు గమనిస్తూ ఉంటారని అది తెలుసుకొని విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి దర్బార్ నిర్వహించడం జరుగుతుందన్నారు. హెూంగార్డు సిబ్బందికి విధి నిర్వహణలో కానీ, వ్యక్తిగతంగా కానీ ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తెలపాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి ముందుంటామని తెలిపారు. యూనిఫాం సర్వీస్ డెలివరీలో అందరూ సమానమేనని.. అందరము ఒకే కుటుంబానికి సంబంధించిన వారిమని తెలిపారు. క్రమశిక్షణ తప్పిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి శనివారం పరేడ్ నిర్వహించినప్పుడు.. మీ సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు వెంటనే తెలపాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర పోలీస్ శాఖ ఉన్నతాధికారులు సిబ్బంది కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. క్రమశిక్షణ కలిగిన పోలీస్ శాఖలో పనిచేస్తూ నలుగురికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. పోలీసు శాఖలో అంతర్గత భాగమని, పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని, ప్రతి పోలీస్ స్టేషన్లో పోలీసు సిబ్బందితో పాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహించారని.. ఇక మీదట అదే స్ఫూర్తి కొనసాగించాలని సూచించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించే వారిని గుర్తించి



రివార్డులు అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖలో పని చేస్తున్నప్పుడు సర్వీస్ నియమాలకు విరుద్ధంగా ప్రవర్తించరాదని, డ్యూటీలో ఉన్నా.. ఆఫ్ డ్యూటీలో ఉన్న పోలీస్ శాఖ ప్రతిష్టను భంగపరిచే విధంగా ప్రవర్తించరాదని, అందరూ క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ నిబంధనలు అతిక్రమిస్తే భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను వివరించారు. సమస్యలు ఏమైనా ఉంటే వారి అధికారులకు ఏఆర్ అడిషనల్ డీసీపీ, రిజర్వ్ ఇన్స్పెక్టర్, ఆర్ఎస్ఐ, లేదా సిపి కార్యాలయానికి వచ్చి నేరుగా తెలపాలని సూచించారు. ఈ దర్బార్ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ప్రసాద్, ధరణి కుమార్, ఆర్ఎస్ఐ బాలకృష్ణ, హెూంగార్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, జిల్లాలో ఉన్న హెూంగార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆర్డీఓ ను కలిసిన తహసిల్దార్



**( తెలంగాణపత్రిక) నెల్లికుదురునవంబర్1:**మహబూబాబాద్ జిల్లా తొర్రూరు రెవెన్యూ డివిజన్ కు నూతన ఆర్డీవో గా వచ్చిన జి.గణేష్ ను నెల్లికుదురు మండల తహసిల్దార్ కోని చింతల రాజు శుక్రవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రాజు మాట్లాడుతూ.. గత ఆర్డీఓ నరసింహారావు ఖమ్మం కు బదిలీపై వెళ్లడంతో అక్కడి నుంచి కొత్తగా తొర్రూరుకు బదిలీపై వచ్చిన రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ ను మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు.

## ఘనంగా దీపావళి వేడుకలు



**తెలంగాణ పత్రిక రాయికోడ్ నవంబర్ 01 :** మండల పరిధిలోని గ్రామంలో కర్చల్ గ్రామం లో దీపావళి పర్వదినాన్ని ఘనంగా నిర్వహిం చా రు. గురువారం మహిళలు ప్రత్యేకంగా లక్ష్మిదేవి పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళలో వాకిళ్లముం దు అందమైన ముగ్గులు వేసి ప్రమిదలు వేలిగించి రకరాల రంగుళ క్రాకర్లు, పటాస్ లు కాల్చి సందడి చేశారు. బీ ఆర్ఎస్ గ్రామ పార్టీ యువ యూత్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్ కిరాణం షాప్ కి మరియు వారి గృ హాల్లో దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు.

# షీటీమ్స్, భరోసా ,సైబర్ నేరాల పై అవగాహన



**మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 1( తెలంగాణ పత్రిక)** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య ఆధ్వర్యంలో షీ టీం సునంద ఎస్ ఐ పట్టణం లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ మహబూబాబాద్ నందు, షీ టీమ్స్ , సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాల పైన విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. షీ టీం ఎస్ ఐ సునంద మాట్లాడుతూ జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ అధ్వర్యంలో షీ టీమ్స్, సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో కళాశాలలో, వసతి గృహాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏ టి ఎం కార్డ్ వివరాలు, ఓ టి పి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డి పి లుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్ పెట్టుకోవాలని అన్నారు మహిళల రక్షణ పై పటిష్టంగా పనిచేస్తున్నామని, ఆకతాయిలా ఆటలు సాగవని, మహిళలను ఆడపిల్లలను గౌరవించాలని




తెలియజేశారు. అదేవిధంగా ఆత్మ రక్షణ కొరకు మెలుకువలు నేర్చుకోవాలన్నారుఎవరైనా మీ ఆత్మగౌరవాన్ని భంగపరిచినట్లయితే షీ టీం నెంబర్ 8712656935 కు సమాచార తెలియజేయవచ్చు అన్నారు టీ సేఫ్ యాప్ గురించి విద్యార్థినిలకు వివరించారు. ఈ కార్యక్రమం నందు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ ప్రిన్సిపల్ పాషా సార్, వాణి ప్రియాంక మరియ వారి యొక్క అధ్యాపక సిబ్బంది, షీ టీం సిబ్బంది అరుణ, రమేష్,భరోసా సిబ్బంది జయశ్రీ మరియు బేబీ తదితరులు పాల్గొన్నారు

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

**ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో ఎంఎం షరీఫ్**



**తెలంగాణ పత్రిక, నవంబర్,01** రాయికోడ్ మండలం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ మరియు కుల సర్వే చేయుటకు రాయికోడ్ మండల కేంద్రంలో వివిధ వార్డులో ఎంపీడీవో ఎంఎం షరీఫ్ ఆకస్మికంగా తనికి చేసారు సర్వే పై అరా తీసి సమగ్రంగా కుల గణన సర్వే చేయవలసిందిగా తగు సూచనలు జారీ చేసినారు ఈ కార్యక్రమంలో మరియు గ్రామ పంచాయితీ కార్యదర్శి లు శివశంకర్ మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ పాల్గొన్నారు.

# సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 01 (తెలంగాణ పత్రిక)**రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) ను పకడ్బందీగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఎన్యుమరేటర్లను ఆదేశించారు. హనుమకొండ జిల్లా కాజీపేట మండల పరిధిలోని చైతన్యపురి కాలనీ, హసన్ పర్తి మండలం జయగిరి గ్రామంలో కొనసాగుతున్న సామాజిక ఆర్థిక విద్యా ఉపాధి రాజకీయ కుల సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే కొనసాగుతున్న విధానాన్ని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే గురించిన వివరాలను అధికారులతో పాటు ఎన్యుమరేటర్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సర్వే ఏ విధంగా చేపడుతున్నారని అధికారులను ఎన్యుమరేటర్లను అడిగి తెలుసుకున్నారు. సర్వే అనంతరం ఇంటికి అతికిస్తున్న స్టిక్కర్ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రతి ఇంటిని సర్వే చేయాలని అధికారులను ఎన్యుమరేటర్లను ఆదేశించారు. ఎన్యుమరేషన్ బ్లాక్ ప్రకారం సర్వే నిర్వహించాలన్నారు.



మాస్టర్ మ్యాపు ప్రకారం ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ప్రతి ఇంటికి సంబంధించిన అన్ని వివరాలను ఎన్యుమరేటర్లు నమోదు చేయాలన్నారు. ఎన్యుమరేషన్ బ్లాక్ లలో ఎన్నెన్ని ఇండ్లు ఉన్నాయో సరిగా చూసుకోవాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సర్వేలో అన్ని వివరాలను కూడా జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, తహసిల్దార్ బావ్ సింగ్, హసన్ పర్తి తహసీల్దార్ చల్లా ప్రసాద్, ఎంపీడీవో ప్రవీణ్, ఇతర అధికారులతో పాటు ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ వెయ్యాలి. జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్





**వెంకటాపురం( తెలంగాణ పత్రిక ) నవంబర్ 1**ములుగు జిల్లా వెంకటాపురం మండల కేద్రంలోని ఏనుమరేషన్ బ్లాక్ లో ఇల్ల జాబితా తయారీ పకడబందిగా చేపట్టాలని ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ వేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వెంకటాపురం మండలంలోని బొల్లారం నూగుర్ సుక్కాల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం. 6. తేదీ నుండి చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వేలో భాగంగా హౌస్ లిస్టింగ్ ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ చేస్తున్న తీరుని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు అనంతరం ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అంగన్వాడి టీచర్లు పంచాయతీ అధికారులు మండల ప్రత్యేక అధికారులు కార్యదర్శులు ఎనుమారైటర్స్ తదితరులు పాల్గొన్నారు

## విదేశాలకు పంపిస్తానని మోసం చేసిన వ్యక్తి అరెస్టు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 1. తెలంగాణ పత్రిక**జిల్లాలోని దోమకొండ మండల కేంద్రానికి చెందిన గౌడ మల్లేశం గత సంవత్సరం ముగ్గురు వ్యక్తులను విదేశాలకు పంపిస్తానని ఒక లక్షా ఇరవై వేల రూపాయలు తీసుకొని పారిపోయినట్లు రాజంపేట పోలీసు స్టేషన్లో బాధితులు గత సం. డిసెంబర్ 2023 లో పిర్యాదు చేసారు. బాధితుడు పేరు మార్చుకొని కొత్తగూడెం జిల్లా పాల్వంచ లో ఉన్నట్లు గుర్తించి రాజంపేట పోలీసులు గురువారం అదుపులోకి జ్యూడిషియల్ కస్టడీకి తరలించారు. బాధితున్ని అదుపులోకి తీసుకోవడానికి కృషి చేసిన కానిస్టేబుల్ శ్రీనివాస్, రాజేష్, రవీందర్ ను ఎస్సై పుష్ప రాజ్ అభినందించారు.




# గిరిజనుల సమస్యలను పరిష్కరించండి

**నవంబర్ 5, 6న ఖమ్మంలో జరిగే గిరిజన సమ్మేళనం జయప్రదం చేయండి**
**తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ధీరావత్ శ్రీను నాయక్**

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ నవంబర్ 01:**గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి ప్రతి జిల్లాకు ఐటిడిఏ ఏర్పాటు చేసి గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 5,6 తేదీలలో జరిగే తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరుతూ మిర్యాలగూడ స్థానిక గౌడ్ జూనియర్ కళాశాలలో తెలంగాణ గిరిజన సంఘం కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ధీరావత్ శ్రీను నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోని సమస్యలు పరిష్కరించాలని అదే రకంగా



గిరిజనుల సమస్యలు పరిష్కారం కోసం ప్రతి జిల్లాలో ఐ టి డి ఏ.ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం గిరిజనకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించి భారత రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూల్లో చేర్చి రాష్ట్రంలో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ఇస్లావత్ సూర్య నాయక్ హుస్సేన్ మౌనిక రమ్య కవిత పార్వతి సంధ్య సోనియా గాయత్రి జానకి. తదితరులు పాల్గొన్నారు.

## కౌడిపల్లి మండలంలో బిజెపి సభ్యత్వం నమోదు

**నర్సాపూర్ ప్రతినిధి నవంబర్: 01( తెలంగాణ దినపత్రిక )**కౌడిపల్లి మండలంలోని తునికి, వెంకట్రాపేట్, ముట్రాజ్ పల్లి, రాజిపేట్, వెంకటాపూర్, దేవులపల్లి గ్రామాలల్లో సుడిగాలి బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ రమణ రావు , మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శిలు లక్ష్మణ్,కుమార్, %బాదీజ% మోర్చా మండల అధ్యక్షులు విష్ణు, %దీజేవీ% జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్, వెల్మకన్నే గ్రామ అధ్యక్షులు వనమాల రాజు, మండల కార్యదర్శి క్రిష్ణ,మండల సభ్యత్వ ప్రముఖ్ సతీష్,బీజేవైఎం నాయకులు సుంకే నాగరాజు ముదిరాజ్, మరియు తదితరులు పాల్గొనడం జరిగింది



## .లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్షలు..

**గంభీరావుపేట,తెలంగాణ పత్రిక నవంబర్ 01:**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం తోపాటు పాలకేంద్రం వద్ద శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ టెస్టులునిర్వహించారు ఈ పరీక్షలు చేయించుకోవడానికి పెద్ద మొత్తంలో స్థానికులు హాజరై పరీక్షలు చేయించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి లక్కిరెడ్డి సంతోష్ రెడ్డి చిట్టంపల్లి నరసింహా రాజు నాగరాజ్ గౌడ్ ప్రశాంత్ పాటు స్థానికులు పాల్గొన్నారు.




## మండల కేంద్రంలో రేషన్ షాప్ ప్రారంభం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 1. తెలంగాణ పత్రిక**రాజంపేట మండల కేంద్రంలో నూతన రేషన్ షాప్ 5 వ దుకాణాన్ని తహసిల్దార్ అనిల్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నజీమోద్దీన్, జూనియర్ అసిస్టెంట్ సరిత, దుకాణ యజమాని, గ్రామస్తులు ఉన్నారు.



# పేదల ఆకలి తీర్చిన ఇందిరమ్మ ఇందిరమ్మ చిత్రపటానికి ఘన నివాళులు

నవంబర్ 01 చేగుంట (తెలంగాణ పత్రిక ) మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 40వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన అక్బర్ పేట భూంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ 40వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, మండల ఉపాధ్యక్షుడు ముత్తంగి భూమయ్య, ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, చాట్లపల్లి బాల గౌడ్,ఎస్సీ సెల్ మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, సేవాదళ్ మండల అధ్యక్షుడు పాతూరి భూపాల్ రెడ్డి, ఫిషర్ మెన్ మండల అధ్యక్షుడు అన్నబోయిన చంద్రశేఖర్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పల్లె అనిల్,తాజా మాజీ సర్పంచ్ పోతారం అనసూయ ప్రతాప్, మాజీ టెలికం బోర్డు మెంబర్ పాతూరి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు బాల్తే వెంకటేషం, తాళ్ల అంజాగౌడ్ , అబ్బుల మమ్ము గౌడ్,అక్బర్ పేట గ్రామ అధ్యక్షుడు కూతురి చందు, భూంపల్లి గ్రామ అధ్యక్షుడు ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, తాళ్లపల్లి గ్రామ అధ్యక్షుడు వేల్పుల యాదగిరి



ముదిరాజ్, చిట్టాపూర్ గ్రామ అధ్యక్షుడు రెడ్డి బాల నర్సింలు, మంతూరి బాబు,సిద్ధిని రాజు, ఎదురు బాలరాజు, పర్స జై, జంగి బిక్షపతి, జీడిపల్లి రమేష్, నగరం నారా గౌడ్, ఉద్ధమారి నవీన్,కడవెరుగు నగేష్, మండల నరసింహులు, బుల్లు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడిని సన్మానించిన బాన్సువాడ బి.ఎస్.పి.ఇంచార్జ్ ఈశ్వర్

తెలంగాణ పత్రిక కోటగిరి నవంబర్1. నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పుప్పల చంద్రశేఖర్ ఆజాద్ ఇటీవల వెలువడిన డిఎస్సీ ఫలితాల్లో ఎస్.జి.టి. ఉపాధ్యాయునిగా ఉద్యోగం సాధించినందుకు బాన్సువాడ .బి.ఎస్.పి పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి నీరడీ ఈశ్వర్ (న్యాయవాది) ఆధ్వర్యంలో బీఎస్పీ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమం సందర్భంగా నీరడి ఈశ్వర్ న్యాయవాది మాట్లాడుతూ... చంద్రశేఖర్ ఆజాద్ ను ఆదర్శంగా తీసుకుని యువకులు ఉద్యోగం సాధించడంలో పట్టుదలతో చదివి తల్లిదండ్రుల కోరికలను నెరవేర్చే విధంగా శ్రద్ధ వహించి ప్రభుత్వ ఉద్యోగాలను సాధించాలని యువకులకు సూచించారు. సమాజాన్ని చక్కదిద్ది రాబోయే తరానికి స్ఫూర్తిగా ఉండాలన్నారు. ఉపాధ్యాయుని తల్లిదండ్రులు బి.ఎస్.పి. పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞత ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మాజీ సర్పంచ్ పుప్పల జయశ్రీ సైదయ్య, బాన్సువాడ బీఎస్పీ అసెంబ్లీ జనరల్



కార్యదర్శి దాసరి శ్యామ్, కోటగిరి పొతంగాల్ రుద్రూర్ మండలాల బి.ఎస్.పి. అధ్యక్షులు ఇందూరు సాయిలు, విద్యా సాగర్, గౌతమ్ కాబ్లే, బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకులను ఆదుకోండి...

### - 5 నెలల వేతనాలు చెల్లించాలని ప్రభుత్వానికి వినతి
### - జగిత్యాల జిల్లా అధ్యక్షులు గుర్రాల సాయికృష్ణ



జగిత్యాల జిల్లా నవంబర్ 1(తెలంగాణ ప్రతిక):ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర వ్యాప్తంగా 1654 మంది మరియు జగిత్యాల జిల్లాలో ఐదు నెలలు జీతాలు లేకుండా పనిచేస్తున్న దాదాపు 60 మందిని ఆదుకోవాలని జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గుర్రాల సాయి కృష్ణ ప్రభుత్వాన్ని కోరారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఈ విద్యా సంవత్సరం ప్రారంభ మై ఐదు నెలలు గడుస్తున్నా ఇంకా జీతాలు అందుకోకుండా చాలా కష్టాలు అనుభవిస్తున్న అదితి అధ్యాపకులను ఆదుకోవాలిఅని మేము ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాం. ఈ సంవత్సరం ఏప్రిల్ మేలో ఎటువంటి జీతాలు రాకుండా ప్రభుత్వ జూనియర్ కళాశాల బలోపేతానికై విద్యార్థులను అడ్మిషన్ చేయడానికి దాదాపు ఒక నెల రోజులవరకు ప్రతి గ్రామానికి వెళ్ళి ప్రభుత్వ జూనియర్ కళాశాలల బలోపేతానికి మా వంతు కృషి చేయడం జరిగింది. అయినప్పటికీ ఇప్పటివరకు మా వేతనాలపై ఎటువంటి స్పష్టత లేదు గతంలో మా సమస్యల పరిష్కారానికి మంత్రివర్యులు శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ అడ్లూరు లక్మన్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చాలా సార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది అయినప్పటికీ మా మీద ఎటువంటి ప్రభుత్వం దయ చూపకుండా ఆ వేతనాలు మంజూరు చేయలేదు ఈ ప్రభుత్వం వారి మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగానెలకు 42000/- లతో 12 నెలల కన్సాలిడేటెడ్ పే ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి చాలా మార్లు తీసుకెళ్లడం జరిగింది. ఇప్పటికైనా మా పై దయ తలచి మా యొక్క ఐదు నెలల వేతనాలను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాము.

# హెచ్ఎం విశ్వనాథం కుటుంబాన్నికి రూ.1లక్షా ఆర్థిక సాయం పిఆర్టియు నాయకులు అందజేశారు

### - స్వర్గీయ వడ్ల విశ్వనాథం కుటుంబ సభ్యులను పరామర్శించిన టేక్మాల్ పిఆర్టియు టిఎస్ శాఖ ఉపాధ్యాయ నాయకులు

మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 01: తెలంగాణ పత్రిక టేక్మాల్ మండలం కుసంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు స్వర్గీయ విశ్వనాథం సార్ గారి కుటుంబానికి పిఆర్టియు టిఎస్ సంఘం ఉపాధ్యాయ నాయకులు 1లక్షా రూపాయల చెక్కును ఆర్థిక సహాయంగా అందజేశారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వడ్ల విశ్వనాథం కుటుంబాన్ని పరామర్శించిన సానుభూతి తెలిపిన పిఆర్టియు టీఎస్ శాఖ మెదక్ జిల్లా అధ్యక్షులు సుంకరి కృష్ణ, రాష్ట్ర పిఆర్టియు టిఎస్ అసోసియేషన్ అధ్యక్షులు దుర్గయ్య, టేక్మాల్ మండల పిఆర్టియు టిఎస్ సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ నాయకులు. గురువారం సాయంత్రం స్వగ్రామమైన సంగారెడ్డి జిల్లా జోగీ పేట ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులకు 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ఉపాధ్యాయులందరూ కలిసి అందజేశారు. ఈసందర్భంగా జిల్లా పిఆర్టియు టిఎస్ సంఘం అధ్యక్షులు కృష్ణ మాట్లాడుతూ . ఒక మంచి ఉపాధ్యాయుడిని కోల్పోయమని వారు మా మధ్యలో లేనందుకు చింతిస్తునమని స్వర్గీయ విశ్వనాథం గారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అలాగే



విశ్వనాథం గారి కుటుంబానికి ఇలాంటి కష్టకాలంలో ఉన్నప్పుడు టేక్మాల్ పిఆర్టియు టిఎస్ శాఖ పక్షాన ఉపాధ్యాయులందరూ ఎప్పుడూ అండగా ఉంటామని వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుంకరి కృష్ణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దుర్గయ్య, టేక్మాల్ మండల పిఆర్టియు శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు ఎండి అమీరుద్దీన్, సిహెచ్ సహదేవ్, కుంసగి ప్రధానోపాధ్యాయులు అశోక్, ఉపాధ్యాయులు,డి కృష్ణ, సమీర్ అలీ, కే. బాల్య నాయక్, నాయకం శ్రీకాంత్, టీ.నరేష్ , ప్రాథమిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మృతుడి నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత

పెద్ద గూడూరు / కొత్తగూడ/ గంగారం:- నవంబరు 1. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం, బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఇప్పల్ తండాకు చెందిన, నిరుపేద ధరావత్ సోమ్లా నాయక్, గుండెపోటుతో మరణించగా, ఆయన కుటుంబాన్ని బుధవారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. మృతుడి కుటుంబానికి క్వింటా బియ్యం అందజేసి అండగా నిలిచారు. ఈ సందర్భంగా బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగే సతీష్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామంలో ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా ఆదుకోవడంలో ముందుంటామని, అందరం కలిసి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగే సతీష్, మేరుగు మధు, జున్నూరి వెంకన్న, బొల్లి సారయ్య, ధోనికల రామచంద్రు, బుర్ర ఉపేందర్, గడ్డం హరికృష్ణ, మొల్కాపూరి సురేష్, మెరుగు కరుణాకర్, సోమ్లు, రవి,



ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పట్టా పొందిన జానకిరామ్ ను సన్మానించి సత్కరించిన ఫాస్టర్ బెన్నీ శ్రీలత

నవంబర్ 01 చేగుంట (తెలంగాణ పత్రిక) డాక్టర్ జానకిరామ్ ను ఘనంగా సన్మానించిన క్రైస్తవ సోదర సోదరీమణులు పోతరాజుపల్లి పిలదెల్ఫియా ప్రార్థన మందిరంలో ముగిసిన ఉపవాస దీక్షలు మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పోతారాజుపల్లిలోని పిలదేల్ఫియా చర్చిలో డాక్టరేట్ పట్టా పొందిన జానకిరామ్ ని ఫాస్టర్ బెన్నీ శ్రీలత లు, క్రైస్తవ సోదర సోదరీమణులు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఫాస్టర్ బెన్నీ శ్రీలత లు మాట్లాడుతూ డాక్టర్ జానకిరామ్ ని ఆ ఏసు క్రీస్తు దేవుడు చల్లగా చూడాలని, వారి కుటుంబాన్ని, వృత్తిని, వ్యాపారాన్ని వృద్ధి చెంది సమాజంలో ఒక గొప్ప ఉన్నత శిఖరాలకు చేరుకునేలా దీవించు తండ్రి అని ఏసు ప్రభువు కీర్తించి దేవుని వ్యాఖ్యం చదివి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పోతరాజుపల్లి లోని పిలదెల్ఫియ ప్రార్థన మందిరంలో గురువారం నిర్వహించిన 40 రోజుల ఉపవాస దీక్షలు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెవరెండ్ జాయ్ చేరి యాన్ హాజరై ప్రత్యేక దీవెనలు ఇచ్చి ఆశీర్వాద సందేశం ఇచ్చారు. అనంతరం డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ దైవారాధనలో ప్రభువు బిడ్డలు 40 రోజుల పాటు ఏసు క్రీస్తు ను స్తుతిస్తూ కర్ణ కఠోరంగా ఉపవాస దీక్షలు చేసి దేవునితో సహవాసం చేసి దివించబడ్డారని పేర్కొన్నారు. ఏసు ప్రభువును కీర్తించి దేవుని ఆజ్ఞ ప్రకారం నిత్య నూతన ఉత్తేజం కోసం సపర్యలు చేస్తూ అలరించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్య రాజ్, కడిమే మోజెస్, దైవజనులు పాస్టర్ ఎస్ బెన్నీ. శ్రీలత, కే మోజెస్ సార్, పోలమూరి మోజెస్, కే ఎన్ సామ్యూల్ రాజు, లూకా, సామ్యూల్,



ఇమ్మానియేల్, సామ్యూల్, లాజరు, శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బుడ్డ భాగ్య రాజ్, కౌన్సిలర్ దుర్గారెడ్డి, ఎలీషా రావు, నాగరాజ్, శంకర్, పిలదేల్పియా ప్రార్థన మందిరం ఫాస్టర్ బెన్నీ, శ్రీలత లతో పాటు బ్రదర్ కుమార్, ప్రభాకర్, లక్ష్మణ్, ప్రవీణ్, ఏసుదాస్, విజయ్ కుమార్, సుబ్బారావు, నరేష్, హెూసన్నా, ప్రదీప్, అనంతరావు, సాయి, శేఖర్, వినయ్, రమేష్, డేవిడ్, మహేష్, శ్రీశైలం, సిస్టర్స్ సుశీలమ్మ, ఇందిరమ్మ, పుణ్యవతి, మహేశ్వరి, లక్ష్మి, సమాధానం, మరియమ్మ, సుసన్న, రజిత, లక్ష్మి, కృప జ్యోతి, విజయ, శోభ, ఎలమంద తదితరులు పాల్గొనీ డాక్టరేట్ పట్టా పొందిన లయన్ డాక్టర్ జానకిరామ్ గారిని శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంకా అనేక పెద్దలు, అనేక దైవజనులు పాల్గొన్నారు.

# ఒకేషనల్ విద్యార్థులు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో ఆన్ జాబ్ ట్రైనింగ్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్1. తెలంగాణపత్రిక కామారెడ్డి జిల్లా కేద్రంలోని జూనియర్ కళాశాల ఎం ల్ టీ, ఇతర కోర్స్ విద్యార్థిని, విద్యార్థులను ప్రభుత్వ ఆస్పత్రిలో శిక్షణకు శుక్రవారం నుండి పంపడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ జయ కుమారి తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల కామారెడ్డి ఒకేషనల్ విద్యార్థులు శుక్రవారం నుంచి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో ఆన్ జాబ్ ట్రైనింగ్ కొరకు వెళ్ళుచున్నా విద్యార్థులందరికీ కళాశాల ప్రిన్సిపల్ జయ కుమారి ఓ జె టీ గురించి, ఆసుపత్రిలో డిసిప్లిన్ గా ఉండాలని, శిక్షణ తరగతులకు ప్రతిరోజు హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు పద్మ, యోగితా తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డి ఐఎంఏకు మొట్టమొదటిసారి రెండు అవార్డులు

### - ఐఎంఏ టీఎస్ లక్ష్యాలను, ఆలోచనలను ప్రచారం చేయడంలో విజయం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 1. తెలంగాణ పత్రిక కామారెడ్డి ఐఎంఏ కు మొట్టమొదటిసారిగా 2 అవార్డులు వచ్చాయని ఐఎంఏ జిల్లా కార్యదర్శి అరవింద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి జిల్లాలో ఐఎంఏ లక్ష్యాలను, ఆలోచనలను ప్రచారం చేయడంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రమణ, కార్యదర్శి అరవింద్ కుమార్ లు అందించిన సేవల గాను బెస్ట్ సీఎంఈ ప్రోగ్రాం అవార్డును అందించారు. హైదరాబాద్లోని కోటిలో గల ఐఎంఏ బిల్డింగ్లో డాక్టర్ జీకే కిర్లోస్కర్ హాల్లో ఈ




అవార్డులను రాష్ట్ర అధ్యక్షులు కాళిదాసుతో కలిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందించారు. ఈ ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో ఏపీ ఐ అధ్యక్షుడు డాక్టర్ కే సతీష్, నేషనల్ ఐఎంఏ అధ్యక్షులు, డాక్టర్ కే బాన్సలి, పూర్వ ఐఎంఏ జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్, ఇ రవీందర్ రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె విజయ రావు, కామారెడ్డి జిల్లా నుండి అధ్యక్ష, కార్యదర్శులతో పాటు కోశాధికారి డాక్టర్ పవన్ పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ వేడుకలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 1. తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్యాలయం ముందు గురువారం ఏ ఏ టి యు సి 105 ఆవిర్భావ దినోత్సవం వేడుకల సందర్భంగా జెండాను ఏఐటీయూసీ రాష్ట్ర సీనియర్ నాయకులు, న్యాయవాది, వి ఎల్ నరసింహారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31 తేదీన ముంబై మహానగరంలో ఏఐటీయూసీ స్థాపించబడిందని, అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ దేశ స్వతంత్రం కోసం, కార్మిక పోరాటంలో కార్మిక వర్గాన్ని ఏకం చేసి కదిలించిందని, వందేళ్లుగా సుదీర్ఘంగా కార్మికుల పక్షాన ఏఐటీయూసీ చేపట్టిన పోరాటాలు ఉద్యమాలలో అనేక హక్కులను సాధించుకోవడం జరిగిందన్నారు. కార్మిక స్వాతంత్రం కోసం పోరాటలు సాగిన చరిత్ర ఏ ఐ టి యు సి కి మాత్రమే ఉందని ఎన్నో పోరాటాల ఫలితంగా కార్మిక చట్టాలు సాధించుకుని కార్మికుల స్వేచ్ఛను అనుభవిస్తుంటే, ఈ బిజెపి ప్రభుత్వం 44 చట్టాలను నాలుగు కోడ్లుగా చేసి కార్మిక హక్కులను హరించిందన్నారు. కార్మిక చట్టాలను అంబానీ, ఆదాలకు, కార్పొరేట్ సంస్థలకు అనుకూల విధంగా పనిచేస్తున్నాయని, బ్యాంకింగ్, రైల్వే, విమానం రావణ, ఎల్ఐసి, రహదారులు అనేక మధ్యతరగతి కుటుంబాలకు నిరుపేద కుటుంబాలకు అందకుండా ప్రైవేట్ వ్యవస్థలో పనిచేస్తున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రైవేట్ సంస్థల నుండి బొగ్గు గనులను, విద్యుత్ను సంస్థలను ఉపసంహరించుకోవాలని, లేకుంటే భవిష్యత్తులో ఏఐటీయూసీ తరపున ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి బాలరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్ దశరథ్, మున్సిపల్ జిల్లా అధ్యక్షులు ఎం లక్ష్మణ్, మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎండి రఫిక్, ఆర్టీసీ నాయకులు సుధీర్, మున్సిపల్ నాయకులు రాజిరెడ్డి, ఆర్ లక్ష్మణ్, వై రాజు, జి నరేష్, జి రాజు, సురేష్, శేఖర్, నరేందర్, రాజేష్, దేవయ్య, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన తాళ్ల శ్రీనివాస్ గౌడ్



శంషాబాద్ ప్రతినిధి, నవంబర్ 01,తెలంగాణ పత్రిక.. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను శుక్రవారం నాడు చౌదరిగూడ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్ కలిసి శాలువాతో సన్మానించి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో చౌదరిగుడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మదనం వినోద్ గౌడ్, తాళ్ళ కృష్ణంరాజు, వినయ్ ఉన్నారు.

# భళా..నరేందర్ సార్.!

**- కాంపిటేషన్ ఎగ్జామ్స్ కు ప్రోత్సాహం..నిరంతర శిక్షణ..**
**- కోమటిపల్లి జడ్పిహెచ్ఎస్ గణిత మాస్టార్ కృషి..**

( తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి నవంబర్ 1:విద్యార్థులకు నిర్దేశించిన సిలబస్ పూర్తి చేస్తూనే మరోవైపు వివిధ రకాల ప్రతిభా పరీక్షలకు శిక్షణ ఇస్తూ మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం కోమటిపల్లి జెడ్ పి హెచ్ ఎస్ గణిత ఉపాధ్యాయులు ఇల్లెందుల నరేందర్ పేరెంట్స్,గ్రామస్తుల చే మన్ననలు పొందుతున్నాడు .సమయమయిందా..బడికి వచ్చామా..బెల్లయిందా ఇంటికి వెళ్ళామా నెలయిందా అన్నట్లు కాకుండా పాఠశాల స్టూడెంట్స్ లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడం బాధ్యతగా భావించి ఆయన అందుకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారు.ఈ క్రమంలో తమ పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులకు గణిత పాఠాలు బోధిస్తూనే తమ స్టూడెంట్స్ ప్రపంచంతో ఎలా పోటీ పడాలో తెలిపేందుకు వివిధ రకాల ప్రతిభా కాంపిటేషన్, స్కాలర్షిప్ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తూ సమాయత్తం చేస్తున్నారు.పలు విధాలుగా ప్రోత్సహిస్తున్నాడు. ఇందుకోసం రోజు ప్రత్యేక క్లాసులు తీసుకుంటూ మెళ కువలు నేర్పిస్తున్నాడు. 8వ, తరగతి బాల బాలికలు రూ.12000,నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పొందేందుకు,10వ,తరగతి విద్యార్థులకు పాలిటెక్నిక్ వంటి ఎంట్రన్స్ పరీక్షలు రాసి సఫలీకృతమయ్యేందుకు సంబంధిత శిక్షణ ఇస్తూ శ్రమిస్తున్నాడు.ఈ సందర్భంగా నరేందర్ సార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి అందే ఉపకార వేతనాలు,పాలిటెక్నిక్ వంటి ఎంట్రన్స్ టెస్టులు ఇతర కాంపిటేషన్ ఎగ్జామ్స్ తమ పాఠశాలలోని పేద స్టూడెంట్స్ సైతం అంది పుచ్చుకోవాలనే తపనతో నిరంతరం శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కాగా తమ పిల్లలకు విద్యాబోధన చేస్తూనే పోటీ పరీక్షలకు చొరవ తీసుకొని సిద్ధం చేయడం పట్ల లెక్కల సార్ నరేందర్ ను పేరెంట్స్, గ్రామస్తులు అభినందిస్తున్నారు.

# హిందూ రాష్ట్ర సాధన కోసం కేంద్రం కుట్ర..



**- సిపిఐ (ఎంఎల్ )**

( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 1:ప్రజల మధ్య చీలికలు తెచ్చి కేంద్ర ప్రభుత్వం హిందూ రాష్ట్ర సాధన కోసం కుట్రలు చేస్తోందని సిపిఐ(ఎంఎల్) జిల్లా, డివిజన్ మాస్ లైన్ నేతలు కొత్తపెల్లి రవి, ముంజంపల్లి వీరన్నలు అన్నారు. ఈనెల1 నుంచి 9వరకు జరుగు అమరవీరుల సంస్మరణ సభలు పురస్కరించుకుని శుక్రవారం రావిలాల, ఆలేరు లలో బట్టు అంజయ్య(సురేషన్న)గూడె గణపతి స్థూపాలపై డివిజన్ నేత బండపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్ష తన జరిగిన సమావేశాలలో జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కేంద్రంలోని బిజెపి,రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పల్లెల పాపారావు ఈర్ల వెంకన్న, మోష యాకయ్య సంపత్ రమేష్ రంగయ్య లక్ష్మి వెంకటమ్మ పాల్గొన్నారు .

# లక్షల విలువైన మత్తుపదార్థాలు పట్టుకుంటున్నారు.. ఆ తర్వాతా..!!??

**- వారు కేవలం పాత్రదారులే..! మరి సూత్రదారులేవరో మన అధికారులకి తెలియదా..**
**- క్వింటాళ్ల లో జిల్లాకి చేరుతూ గోడౌన్లలో భద్రపరుస్తుంటే మరి తనిఖీల ముచ్చట ఎటువాయే..!?**
**- నెలవారి, మాముళ్ళ కోసం వెళ్లేవారు, తనిఖీల విషయంలో జాప్యమెందుకు..!?**
**- పట్టుకున్నవారంతా పాత్రదారులే.. సూత్రదారులు ఎవరో తెలియకుండా ఉంటుందా..!?**
**- అని కల్తీకల్లు బాధిత జిల్లా ప్రజలు మాట్లాడుకుంటున్న వైనం**

నిర్మల్ జిల్లా ప్రతినిధి (గ్రని భోజన్న) నవంబర్-1-తెలంగాణ పత్రిక:- పొద్దంతా పనిచేసి కాస్త అలసిన శరీరానికి విశ్రాంతి కొరకు గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు పాతకాలంలో ఈత చెట్టు, తాటి చెట్టు, నుండి వచ్చే సహజమైన కల్లుని జరంత తాగి కునుకు తీసేవారు. అలా కాలం మారుతున్న కొద్దీ దళారుల పుణ్యమా.. వారి కాసుల పంట కొరకు కల్తీకల్లు తయారు చేస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు.. అనడంలో సందేహం లేదు..?కల్తీ కల్లు విక్రయిస్తూ అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు కొంతమంది వ్యాపారులు.ఇది కల్లు కాదు.. కాటికి పంపే రసాయనం అని తెలియక చాలా మందికి ఈ కల్తీ కల్లుకు అలవాటు పడి అనారోగ్యానికి గురవుతుండగా, ఈ కల్తీ కల్లు వల్ల గతంలో పలువురు మృతి చెందిన సంఘటనలు ఉన్నాయి. విచ్చలవిడిగా డిపోలు వారికి నచ్చిన విధంగా నచ్చిన చోట విడివిడిగా దండిగా సొమ్ము చేసుకోవడానికి ఒకటి కాదు రెండు కాదు ఎవరికి వారే ముస్తేదారుల ముసుగులో కల్తీ కల్లును తయారు చేస్తూ విచ్చలవిడిగా ప్రజల ప్రాణాలతో, చెలగాటమాడుతున్నారు.నిర్మల్ జిల్లాలో గత 2 సం. క్రిందట 28 లక్షల విలువైన మత్తు పదార్థాలను పట్టుకున్నారు. ఆ తర్వాత జిల్లాలో అన్ని చోట్ల పేరుపొందిన వారిని మచ్చిక చేసుకుని చాలానే దండుకున్నారని ఆ వర్గానికి చెందినవారే చెప్పడం గమనార్హం. ఇక మొన్నీమధ్య 48 లక్షల విలువైన మత్తుపదార్థాల గోడౌన్ ను గుర్తించి పట్టుకున్నారు. కొసమెరుపు ఏంటంటే మిగిలిన ఈ రెండున్నర సం. ల కాలంలో మన జిల్లా ఎక్సైజ్ అధికారులు దాడులు జరపలేదేనేగా అర్థం. ఈ విషయం కూడా ఎందుకంటే "తెలంగాణ పత్రిక ప్రతినిధి" వారిలో ఒకరిగా కలిసిపోయి కనుక్కున్న ఆధారాల ఆధారంగా చూస్తే.. ఏకంగా ఎక్సైజ్ అధికారులు మామూళ్ల కోసం వస్తుపోతుంటారు. ఆ సమయంలో కల్లు దుకాణం యజమాని లేకపోతే మొన్నీమధ్య ఓ అధికారి అక్కడ ఉన్నవారిపై లాఠీఛార్జ్ చేశారు కూడా.. మరో విడ్డూరం ఏంటంటే.. ఖానాపూర్ నియోజకవర్గ పరిధిలోని ఆయా గ్రామాల్లో కేవలం 2, 3 లీటర్ల గుడుంబా పట్టుకున్నామని పదే పదే చెప్పి పేపర్ లో వార్తకోసం తప్పితే వారి తనిఖీలు ఏమాత్రం సరిగ్గా లేదని అర్థమౌతోంది. ఎక్సైజ్ అధికారుల కనుసన్నల్లోనే కల్లు దుకాణాలు గల్లీకొకటి వెలిసి ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్న వైనం మనం చూసాం. భైంసా రేంజ్ లో అయితే అసలు గీత గీసేందుకు చెట్లు లేకపోయినా అక్కడ దుకాణం ఉంటుంది. కారణం నెలవారి మామూళ్లు అందుతున్నాయి కాబట్టి. ఇక నిర్మల్ పట్టణంతో పాటు మండలంలో పలు గ్రామాల్లో కల్తీ కల్లు ఏరులై పారుతోంది. ఉదా: మండలంలోని భైంసా వెళ్లే మార్గంలో ఉన్న మొదటగా వచ్చే గ్రామంలో ఒకేవారంలో అలాంటి కల్లు తాగి ఇద్దరు చనిపోయారు. ఆ ఊరి పెద్దమనిషి అన్నీ తానై ఏమి జరగనట్లు పని కానిచ్చేసాడు. మొన్నటికి మొన్న కలక్టరేట్ భవనానికి





దగ్గరలో ఉన్న మరో గ్రామంలో ఏకంగా ఒకే రోజు 10 అస్వస్థతకు గురై ఇద్దరు చనిపోగా మిగతవారు ఆసుపత్రిలో చేరిన విషయం చాలా మందికి తెలుసు. కానీ ఇలాంటి వార్తలను అధికారులు బయటకి రానివ్వరు. అందుకే కొన్ని వేల లీటర్ల కల్తీ కల్లును ఏరులై పారిస్తున్నారు. ముఖ్యంగా చెప్పాలంటే కల్తీ కల్లు జోరుగా కొనసాగుతోంది.

## మత్తు కోసం రసాయనాలు...

వ్యాపారులు మత్తు కోసం ఇందులో రకరకాల రసాయనాలు కలుపుతున్నారు.అయినా అధికారులు పట్టించుకోవడం లేదు.10 లీటర్ల స్వచ్ఛమైన కల్లుకు 150 లీటర్ల నీళ్లు, మత్తు కోసం ఆల్ప్రజోలం, డైజోఫాం, క్లోరో హైడ్రెడ్ తదితర నిషేధిత మత్తు రసాయనాలు కలుపుతున్నారు.

## దెబ్బతింటున్న ప్రజల ఆరోగ్యం...

అమ్మోనియం మిశ్రమ రసాయనాలు, సోడా యాష్, ఈస్ట్, పంటలకు వాడే యూరియా, కొన్ని రకాల పెస్టిసైడ్ ను కూడా వాడుతున్నారు. అదేవిధంగా కుంకుడుకాయ రసం వాడుతున్నారు. దీనివల్ల నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కళ్లు పోవడం, మెదడు సరిగ్గా పనిచేయకపోవడం, జ్ఞాపకశక్తి తగ్గిపోవడం, మూత్రపిండాల వ్యాధులు, జీర్ణకోశ సంబంధిత వ్యాధులు ప్రాణాలు సైతం పోతున్న




ఘటనలు సంభవిస్తున్నాయి.

## ఎక్సైజ్ శాఖ నామ మాత్రపు తనిఖీలు..

వాస్తవానికి ఎక్సైజ్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తే కల్తీ కల్లు అంతమొందించవచ్చు. తనిఖీల పేరుతో కాలయాపన చేస్తున్నారు. అధికారికంగా తనిఖీ చేసి షాంపిళ్లను ల్యాబ్ పంపిస్తున్నాం అంటున్నారు. కానీ ల్యాబ్ నుండి వచ్చిన రిజల్ట్ ప్రకారం తీసుకున్న చర్యలు ఇప్పటివరకు ఎక్కడా కనిపించవు. ఎక్సైజ్ శాఖ చేస్తున్న డ్యూటీ దుకాణాలను తనిఖీ చేయడం మాత్రమే మరియు శాంపిల్లను ల్యాబ్ పంపించడం వరకు ఆ తర్వాత కల్తీ కల్లుపై తీసుకున్న చర్యలు శూన్యం..? కానీ నెల వచ్చిందంటే మాత్రం అన్ని గ్రామాల నుండి వచ్చే మామూళ్లు మాత్రం పక్కాగా తీసుకుంటారు. నిర్వాహకులు ఏదైనా ఇబ్బంది వల్ల ఇవ్వకపోతే పదుల సార్లు ఫోన్ చేసి ఇబ్బందులకి గురి చేస్తారని కల్లు దుకాణం నడిపేవారే చెప్పడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి, కల్తీ కల్లు నివారణకు తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఏంతైనా ఉంది. ప్రజల శ్రేయస్సు కోరి సంబంధిత అధికారులు, చొరవ చూపి ఇలాంటి కల్తీ కల్లు స్థావరాలపై దాడులు జరిపి కల్తీని అంతమొందించాలని తాగుడికి బానిసైన వారి కుటుంబసభ్యులు, జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు.

# వేములవాడలో అంబరాన్ని అంటిన దీపావళి సంబురాలు

వేములవాడ నవంబర్. 01 రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక దీపకాంతులతో అజ్ఞానం వీడి ఐశ్వర్య క్రాంతి తతః ప్రదోష సమయే దీపాన్ ద్యాన్మనోరమాన్ దేవాలయే మరే వాపి ప్రాకారోద్యాన వీధిషు గోవాజి హస్తిశాలాయాం ఏవం షుస్త్రత్ర యే. పిచ తులా సంస్థే సహస్రాంశ ప్రదోషే భూతదర్శయోః ఉల్కా హరా! కురుః పితణాం మార్గదర్శనం, ఆశ్వీయుజ ధనత్రయోదశి చతుర్దశి నరక చతుర్దశి దీపావళి అమావాస్య మొదలు మూడు పవిత్ర దినాలు ప్రదోషంలో మనోహరమైన దీపాలను దేవాలయంలోను, మఠాలలోను, ప్రాకారాలలోను,వీధులందు, గోశాల మొదలైన వానియందు ఉంచాలి. ఇది పితరులకు క్షేమకరమైనది అని శాస్త్రాలు చెబుతున్నాయి.

**- దీపావళి... జ్ఞానజ్యోతి...**

చీకటి నిరాశా నిస్పృహలకు, అజ్ఞానానికి చిహ్న ములు గోవిందా కాంతి ఆనందానికి, ఉత్సాహానికి ప్రతీక అజ్ఞానమనే చీకటి నుంచి విజ్ఞానమనే వెలుగులోనికి పయనించి జీవితంలో కొత్త అర్థాలు వెతుక్కోవాలనేది దీపావళి పండుగ ఉద్దేశ్యం, దీపం ఐశ్వర్యమైతే, అంధకారం దారిద్ర్యం దీపం వున్నచోట జ్ఞాన సంపద వుంటుంది దీపం మయం సాక్షాత్తూ లక్ష్మీదేవి దీపావళినాడు దీపలక్ష్మి తన కిరణాల్లో జగత్తునంతటినీ కాంతి చేస్తుంది. దీపలక్ష్మికి భక్తి శ్రద్ధలతో నమస్కరిస్తే సకల సంపదలూ ఒనగూడుతాయి..త్రిమూర్తులకు ప్రతీక దీపం జ్ఞానానికి ప్రతీక ఏ శుభకార్యం జరిగినా దేశీయుల సంస్కృతి సంప్రదాయం ఏ కాంతిని ముందుగా జ్యోతిః ప్రజ్వలన చేయడం అనేది మన త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరు లకు ప్రతీకగా పేర్కొంటారు. దీపంలోకి కనిపించే ఎర్రనికాంతి సృష్టికర్త అయిన బ్రహ్మదేవుడికి, నీలికాంతి విష్ణు భగవానునికి, తెల్లని కాంతి పరమశివుడికి ప్రతినిధులని చెప్తారు గృహాలలో దీపారాధనలు చేయడం అనాదిగా వస్తున్న ఆచారం ఏ ఇంట్లో అయితే దీపం వెలుగుతుందో ఆ ఇంట మహాలక్ష్మి కొలువుదీరుతుందంటారు. దీపాల వెలుగు శక్తిని, విజ్ఞానాన్ని, ఐశ్వర్యాన్ని అందించే దుర్గా, సరస్వతి, లక్ష్మీదేవులకు కూడా ప్రతినిధి అంటారు. భక్తులు చేసే షోడశో పచారాలలో దీపసమర్పణ ఒకటి కాబట్టి దీపావళి. పర్వదినాన దీప తోరణాలతో దేవుళ్ళను ఆహ్వాని ద్దాందీపావళి ఉత్సవాలు అమావాస్యకు మూడు. రోజుల ముందే ఆరంభమవుతాయి. ఈ మూడు రోజుల ఉత్సవాలలో మొదటిరోజు భారతదేశ ప్రాచీన వైద్యశాస్త్రమైన ఆయుర్వేద పండితుడు వైద్య ధన్వంతరి పుట్టినరోజు. ఈ రోజున మంచి ఆరోగ్యం యవ్వనాల కోసం ప్రజలు ధన్వంతరిని ప్రార్థిస్తారు దీని తర్వాత రోజున నరక చతుర్దశిగా.. జరుపుకుంటారు మనలోని జంతులక్షణాలను నియంత్రించు కునేందుకు ఆత్మ, వాస్తవాలను మనకు జరుపుకోవాలని వైదికశాస్త్రం చెప్తుంది. తరువాత రోజు నరకచతుర్దశిని దీపావళి జరుపుకుంటాం రాక్షస, చెడుగుణాల పై సాత్విక గుణాల విజయానికి గుర్తుగా దీపావళి సంబరాన్ని జరుపుకుంటారు.





# నాయి బ్రాహ్మణుల ఆత్మ గౌరవాన్ని పెంచిన ప్రధాని...

**- నాయీబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు పెండెం మహేందర్**
**- పోస్టల్ స్టాంపు విడుదలపై జగిత్యాలలో స్వీట్ల పంపిణీ**

జగిత్యాల,నవంబర్ 01(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)దేశంలో మొట్ట మొదటిసారి నాయీబ్రాహ్మణుల ఆత్మగౌరవాన్ని పెంచేవిధంగా ప్రధాని నరేంద్రమోడీ కృషి చేస్తున్నారని జగిత్యాల జిల్లా నాయీబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు పెండెం మహేందర్ కొనియాడారు. నాయీబ్రాహ్మణ కులవృత్తిపై కేంద్ర ప్రభుత్వం పోస్టల్ స్టాంపు విడుదల చేసిన సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు పెండెం మహేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం నాయీబ్రాహ్మణులు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మా సమాజానికి ఇస్తున్న గుర్తింపుకు నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాయీబ్రాహ్మణులకు సంక్షేమ పథకాలు అందించాలని కోరారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన విధంగా తెలంగాణాలోని దేవాలయ కమిటీల్లో నాయీబ్రాహ్మణులకు అవకాశం కల్పించాలని సూచించారు.నాయీబ్రాహ్మణ జాతీబిడ్డ గౌరవపడేలా విశ్వకర్మ జయంతి సందర్భంగా నాయీబ్రాహ్మణ సమాజానికి సంబంధించిన పోస్టల్ స్టాంప్ విడుదల చేసిన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి,కేంద్ర ప్రభుత్వానికి జగిత్యాల జిల్లా నాయీబ్రాహ్మణ సేవా సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మద్రిపల్లి గంగ రాజం,ప్రధాన కార్యదర్శి రాచమల్ల శ్రీనివాస్,సహాయ కార్యదర్శి మద్రిపల్లి సాగర్,కోశాధికారి రాచర్ల శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు,ప్రముఖులు చిట్యాల కిష్టయ్య,కొమురవెల్లి భూపతి, మూడపెల్లి అంజయ్య,కొదురుపాక నారాయణ,పెండెం గంగారం (బండి), రాచమల్ల లక్ష్మణ్,బత్తుల మల్లేశం,పెండెం గంగారం,పెండెం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





## పేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ పార్టీ అయిత పరంజ్యోతి

నవంబర్ 01 ( తెలంగాణ పత్రిక) చేగుంట : చేగుంట మండల కేంద్రంలో ఎర్ర దుర్గవ్వ అనారోగ్యంతో మరణించారు విషయం తెలుసుకొన్న చేగుంట కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆపద్బాంధవుడు, అయిత పరంజ్యోతి, వారి కుటుంబాన్ని పరామర్శించి వారికీ తనవంతు సహాయం 5,000 వేల ఆర్థిక సహాయం అందించారు, ఈ కార్యక్రమంలో చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ సేవాదాత, అయిత పరంజ్యోతి, సిరిగోజి సత్యనారాయణ, సోమ వెంకటేష్ బుర్ర చంద్రయ్య , బక్క మైసయ్య, యాదగిరి, నర్సింలు, దశరథ్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు

## "న్యాయా"నికి (వర్షపు నీరుకి) దారేది...!?







నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్-1-తెలంగాణ పత్రిక:- పట్టణ కేంద్రంలోని జిల్లా న్యాయస్థాన సముదాయ భవనాల వద్ద వర్షపు నీరు చేరి వాహనాలు లోనికి వెళ్లలేని పరిస్థితి శుక్రవారం మధ్యాహ్నం గంటపాటు కురిసిన భారీ వర్షానికి వర్షపు నీరు వెళ్లేందుకు పల్లపు ప్రాంతం లేకపోయేసరికి ఆ నీరంతా సముదాయ భవనాలలోనికి వెళ్లే మార్గంలో చేరి చిన్న కుంటలాగా కనిపించింది. గంటపాటు కురిసిన వర్షం వల్ల ఇలా చెరువును తలపించిన దృశ్యం మీరు చూడవచ్చు. న్యాయస్థానం ముందే వర్షపు నీరు వెళ్లేందుకు మార్గం లేక అక్కడే నిలిచిపోవడంతో నిలిచిపోయిన నీరే న్యాయం కావాలని అడుగుతున్నట్లు కనిపిస్తోంది కదూ..!! ప్రతిరోజు వందల మంది న్యాయం కోసం కోర్టు ప్రాంగణానికి చేరుకుంటారు అందులో పోలీసులు, న్యాయస్థానపు అధికారులు, లాయర్లు, న్యాయమూర్తులు సైతం ఉంటారు. ఆ మార్గమే చెరువును తలపిస్తుంటే కనీసం గంటసేపైనా కురవని వర్షం నీరు చెరువుని తలపిస్తుంటే న్యాయస్థానం ముందే వర్షపు నీరు న్యాయం అడుగుతున్నట్లు కనిపిస్తోందని ఈ చిత్రం చెబుతోంది. అధికారులు వర్షపు నీరు నిలువ ఉండకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు పట్టణవాసులు కోరుతున్నారు.

# స్థలంకోసం ఇరువర్గాల మధ్య ఘర్షణ..

- రాజీవ్ రహదారి ఆనుకొని ఉన్న స్థలం కోసం వివాదం
- స్థలం మాకే చెందుతుందని షాప్ ప్రారంభించుకున్న లక్ష్మక్కపల్లి గ్రామస్తులు
- మా స్థలం ముందు ఎలా పెడతారంటూ మూసివేసిన యజమానులు
- మా భూమి మాకు ఇప్పించి.. న్యాయం చేయాలి?



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 01, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండల పరిధిలో వంటిమామిడి శివారులో రాజీవ్ రహదారి పక్కన గల స్థలం కోసం గురువారం ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. రాజీవ్ రహదారి పక్కన గల స్థలం పూర్తి హక్కులు గ్రామస్తులమైన మాకే ఉంటాయని లక్ష్మక్కపల్లి గ్రామ పెద్దలు చెట్టి బాలనరసింహులు, జూపల్లి నరహరి, జూపల్లి వెంకటేష్, తాజామాజీ ఉపసర్పంచ్ లస్కర్ ఆంజనేయులు అన్నారు. ఆ స్థలంలో ఓ కంటైనర్ లో షాప్ ని ప్రారంబించామని అన్నారు. మా స్థలం ముందు షాప్ ను ఎలా ప్రారంభిస్తారంటూ భూమి యాజనులు గ్రామస్తులతో బాహాబాహీకి దిగారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు హైవేకు ఆనుకొని ఆర్ అండ్ బి కి 20 గుంటల భూమి , లక్ష్మక్కపల్లి వెళ్ళేదారిలో 10గుంటల భూమి ఉంటుందని... దానిలో లక్ష్మక్కపల్లి గ్రామస్తులమైన మేము 50 గజాల భూమిలో కంటైనర్ షాపు పెట్టుకున్నామన్నారు. ఈ కంటైనర్ షాపు ఎనిమిది నెలల క్రితమే ప్రారంభించామని, దీపావళి కావడంతో ఆ షాపులో పూజలు చేసి పూలదండలు వేసి ఇంటికి వెళ్లామని వాపోయారు. సాయంత్రం వచ్చేలోగా భూమి యజమానులు పూలదండలను తెంపేసి షాపు క్లోజ్ చేసి దానికి వారు వేరే తాళాలు వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది తెలుసుకున్న తాము షాప్ ఎందుకు క్లోజ్ చేసి తాళాలు వేసావని ఆయనను అడగగా ఏం చేసుకుంటారో చేసుకో అని దురుసుగా మా గ్రామస్తులతో మాట్లాడారని అన్నారు. వారు మమ్మల్ని బెదిరిస్తూ తనతో వచ్చిన వారితో బెదిరించే ప్రయత్నం చేశారన్నారు. ఇది చూసిన మేము వారితో మాట్లాడడానికి ప్రయత్నించిన వారు వినక పోవడంతో వారి మధ్య కొంత వివాదం చోటు చేసుకుందని.., పెద్ద మనుషులు కలుగజేసుకొని గ్రామపంచాయతీ వద్ద మాట్లాడదామని అనడంతో గొడవ సద్దుమణిగిందన్నారు. ఇప్పటికైనా మా గ్రామ పంచాయతీ భూమి మాకు ఇవ్వాలని మా గ్రామ పంచాయతీ తీర్మానం చేసిందన్నారు. ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా మా భూమి మాకు ఇప్పించి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బండి రామచందర్ లస్కర్ లక్ష్మీ, నరసింహులు, వంగల హరీష్ గౌడ్, బండి కృష్ణ, మస్కూరి స్వామి, వరిగంటి విగ్నేష్, జూపల్లి శేఖర్, గణేష్, దేవి నర్సింలు, దినేష్, మల్లేష్ లు పాల్గొన్నారు.

# ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయండి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 1 ( తెలంగాణ పత్రిక)కుల గణనతో బలహీన వర్గాలకు న్యాయం,అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు,బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధి నా బాధ్యత,రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు,వక్ఫ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి,దళితుల అసైండ్ భూములపై ఓ నిర్ణయం తీసుకోవాలి,ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయండి,టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్,బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం నాడు బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,స్థానిక మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల గణన ద్వారా ఈ రాష్ట్రంలోని బలహీన వర్గాల ప్రజలను విద్యా, ఉద్యోగ రంగాలతో పాటుగా రాజకీయంగా వారికి జనాభా దామాషా ప్రకారం రావాల్సిన వాటా దక్కుతుందని అన్నారు.ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన పది నెలల కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. మాది చేతల ప్రభుత్వమని అందుకే అర్హులైన ప్రతి పేద వాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు కార్యక్రమం మొదలు పెట్టామని అన్నారు. బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నామని తెలిపారు.వక్ఫ్ భూమి సమస్యకు పరిష్కారం చూపండి. బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో సుమారు పదివేల కుటుంబాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయిన వక్ఫ్ భూమి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. అదే విధంగా బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో దళిత కుటుంబాలకు చెందిన భూములను అభివృద్ధి చేసి వారికి న్యాయం చేయాలని కోరారు స్పందించిన మంత్రి త్వరలోనే న్యాయపరమైన అంశాలపై చర్చించి వారికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ... మేడ్చల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ మలిపెద్ద శరత్ చంద్రారెడ్డి,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# మరవెల్లి స్కూల్ ని అకస్మాత్తుగా తనిఖీ చేసిన యం.పి. డి.ఓ





- సమయపాలన పాటించాలి
- ఉదయం ప్రార్థన సమయానికి రావాలి
- మెనూ ప్రకారం భోజనం పెట్టాలి
- పిల్లల తల్లిదండ్రులు నమక్కం తో పంపుతారు

తెలంగాణ పత్రిక(నవంబర్ 01)సంగారెడ్డి వట్టి పల్లిమండలం లోని మరవెల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అకస్మాత్తుగా తనిఖీ చేసిన వట్టిపల్లీ యం. పి. డి. ఓ. శశిప్రభ, ప్రధానోపాధ్యాయులు నాగిరెడ్డి తో మాట్లాడి సమయపాలన పాటించాలని చెప్పారు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కచ్చితంగా ఉదయం ప్రార్ధన సమయానికి కచ్చితంగా హాజరు కావాలని చెప్పుకొచ్చారు మధ్యనా భోజన విషయం పిల్లలకు ఎలాంటి లోటు పట్లు జరగకుండా చూసుకోవాలి అని చెప్పుకొచ్చారు మెనూ ప్రకారం భోజనం పెట్టాలి అలా చేయని ఎడల కఠిన చర్యలు తీసుకుంటాం అని చెప్పారు ఈ కార్యక్రమం లో యం.పి. డి.ఓ శశిబ్రభ. మరవెల్లి పంచాయితీ కార్యదర్శి సత్యనారాయణ ప్రధానోపాధ్యాయులు, నాగిరెడ్డి. వంట మనుషులు రెహానా. వగ్గు కిష్టయ్య పాల్గొన్నారు మరవెల్లి లోని అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి అంగన్వాడి టీచర్ నాగమణి తో మాట్లాడి చిన్న పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని చెప్పు కొచ్చారు చిన్న పిల్లని జర్గతగా చూసుకోవాలి చెప్పారు పిల్లల తల్లి దండ్రులు మీ పై నమ్మకం ఉంచి పిల్లలని మీ దగ్గరకి పంపుతారు ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని నడుచుకోవాలని యం.పి. డి.ఓ శశి ప్రభ. సూచించారు

# స్నేహితునికి క్లాస్ మెంట్స్ పరామర్శ..



( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 1:మండలంలోని శ్రీరామగిరి గ్రామ శివారు వెంకటాపురం కు చెందిన మాజీ సర్పంచ్ పొలం రాఘవరెడ్డి ఇటీవల కన్నుమూశారు.తమ మిత్రుడు వెంకట్ రెడ్డికి పితృవియోగం జరిగిన సమాచారం తెలుసుకొని మునిగలవీడు హై స్కూల్లో 1993-94 టెన్త్ బ్యాచ్ క్లాస్ మెంట్స్ శుక్రవారం స్నేహితుడిని పరామర్శించారు.స్వర్గీయ రాఘవరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,ఆ కుటుంబానికి ధైర్య వచనాలు చెప్పారు.తమ వంతు సహాయం అందించారు.కార్యక్రమంలోమద్దెల శ్రీనివాస్ గౌడ్,చారగొండ్ల శ్రీనివాస్,మార్క రమేష్,కొక్కు జగ్జీవన్, జల్లక నాగరాజు, మిశ్నీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో అష్ట కష్టాలు పడుతున్న రైతులు



సారంగాపూర్ మండల్ (తెలంగాణ దినతపత్రిక) నవంబర్ 1 అకాల వర్షాలతో ధాన్యం రైతులు ఆగమవుతున్నారు. మండలంలో కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వడ్ల ధాన్యం తడిసి ముద్దయిపోయాయి. ఆరుగాల కష్టాన్ని కాపాడుకోవడానికి రైతులు అష్టకష్టాలు పడ్డారు.సారంగాపూర్ మండలంలోనీ పెంబట్ల, కొనాపూర్,పోచంపేట తదితర గ్రామాలలో రైతులు ఆరబోసిన ధాన్యం వర్షానికి కొట్టుకపోయింది. కనుల ఎదుట ధాన్యం వర్షపు నీటిలో కొట్టుకపోవడంతో,రైతులు చేసేది ఏమీ లేక లబోదిబోమన్నారు. కొంతమంది రైతులు ముందస్తుగా అప్రమత్తమై టార్పాలిన్ కవర్లను ధాన్యంపై కప్పి కాపాడుకోగా మరికొంత మంది రైతులు సమయానికి ధాన్యం వద్దకు చేరుకోకపోవడంతో,వరి ధాన్యం తడిసి ముద్దయింది. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి ఆదుకోవాలని పలువురు రైతులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# నేటి నుండి డిసెంబర్ ఒకటి వరకు పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుంది- జిల్లా ఎస్పీ



తెలంగాణ పత్రిక ప్రతినిది 2 నవంబర్ శనివారం మహబూబ్ నగర్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతత ను పెంపొందించేందుకు 02 నవంబర్ 2024 నుండి 01 డిసెంబర్ 2024 వరకు, జిల్లా అంతటా 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపిఎస్ ఈ రోజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 30 పోలీస్ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు జరుపరాదు. నిషేదిత ఆయుధములు అయిన కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు ప్రేలుడు పదార్థములు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను మరియు జనసమూహం ప్రోగు అవుట వంటివి నిషేధం. రాళ్ళను జమ చేయుట, ధరించి సంచరించుట వంటివి నిషేధం. లౌడ్ స్పీకర్ లు, డీజే లు వంటివి కూడా ఈ సమయంలో నిషేధము. నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ ఆక్ట్ 1861 కింద శిక్షార్హులు అగుదురని ఎస్పి పేర్కొన్నారు.

# కాలభైరవ ఆలయంలో అశ్వయుజ మాస అమావాస్య విశేష పూజలు, ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 1( తెలంగాణ పత్రిక)ఉప్పల్ భగయత్ హెచ్ఎండిఏ లేఅవుట్ నందు స్వయంభు గా వెలసిన కాలభైరవ స్వామి ఆలయంలో అశ్వయుజ మాస అమావాస్య సందర్భంగా కాలభైరవ స్వామికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు, కాలభైరవ స్వామి ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు, ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలతో ఆశీర్వదించారు అనంతరం ఆలయ కమిటీ ఎమ్మెల్యే కు సన్మానం చేశారు, 10 గంటల నుండి అశ్వయుజ మాస కాలభైరవ స్వామి హోమాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది అనంతరం ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి సుభాష్ రెడ్డి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు ,

# ప్రభుత్వ పాఠశాలకు చెందిన నందిని రాష్ట్రస్థాయి కబడ్డీ కి ఎంపిక

నవంబర్ 01 చేగుంట (తెలంగాణ పత్రిక) చేగుంట: చేగుంట మండల్ చందాయిపేట ప్రభుత్వ పాఠశాలకు చెందిన నందిని సోమవారం నాడు సిద్దిపేటలో జరిగిన అండర్ 17 గర్ల్స్ విభాగంలో ఉమ్మడి మెదక్ జిల్లా నుండి రాష్ట్రస్థాయి కబడ్డీ ఎంపికైనట్లు చందాయిపేట ఫిజికల్ డైరెక్టర్ శంకర్ తెలిపారు. నందిని పలువురు అభినందించారు,ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చందాయిపేట ప్రధానోపాధ్యాయులు శ్రీ కిషన్, తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్, తాజా మాజీ ఉపసర్పంచ్ కొండూరి సంతోష్ కుమార్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ సంతోష,ఉపాధ్యాయులు విఠల్ రెడ్డి, వరాల నర్సింలు, సిద్ధి రాములు, గిరిదర్, వీణ, అజిత, తదితరులు పాల్గొన్నారు



# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వెంటనే ప్రారంభించాలి

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మేకల ఎల్లయ్య**



(చందుర్తి మండలం. తెలంగాణ పత్రిక నవంబర్ 01.)వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కాకపోవడంతో రైతన్న తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడని తక్షణమే కాంటాలు పెట్టి ధాన్యం తరలించాలని బి.ఆర్.ఎస్ పార్టీ చందుర్తి మండల శాఖ అధ్యక్షులు మేకల ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చందుర్తి మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ వరి కోసి నెల రోజులు అవుతున్న కల్లాలల్లో మాత్రం కొనుగోలు ప్రారంభించడం లేదని తద్వారా రైతులు అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షానికి సైతం వరి ధాన్యం తడవడంతో రైతులు మరింత నష్టపోతున్నారని వాపోయారు. గత కెసిఆర్ పాలనలో రైతులకు పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. అలవికానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతను విస్మరించిందని దుమ్మెత్తి పోశారు. ఎద్దేడిసిన ఎవుసం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదన్నారు. ఇప్పటికే యాసంగి సీజన్ ప్రారంభమైందని గుర్తు చేశారు. రైతులకు టార్పలిన్ కవర్లను ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. తక్షణమే కాంటాలను ప్రారంభించి ధాన్యాన్ని మిల్లులకు తరలించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. లేదంటే రైతన్నలతో కలిసి ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# బాధిత కుటుంబానికి 20వేల ఆర్థిక సహాయం అందజేత

పెద్ద గూడూరు/ కొత్తగూడా/ గంగారం:- నవంబర్ 1. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- గూడూరు మండల కేంద్రంలోని చంద్రుగూడెం నివాసి, గూడూరు గ్రామ పంచాయతీ సిబ్బంది. ఎండి. మీరసాబ్ అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందగా, ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు వారి స్వహృహానికి చేరుకొని, వారి కుటుంబాన్ని పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తదానంతరం బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని మనో ధైర్యాన్ని ఇచ్చి, తమ వంతు ఆర్థిక సహాయంగా 20 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమములో మాజీ గూడూరు ఎంపీపీ, మేజర్ గూడూరు మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్, గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మాజీ జెడ్పిటిసి మహమ్మద్ ఖాసీం, రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యాకూబ్ పాషా, మండల సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకన్న యాదవ్, కోరే కుమారస్వామి, బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పెసరి శివ, గూడూరు మాజీ సిటీ యూత్ ప్రెసిడెంట్ మండల మల్లేష్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు గోపగాని యాదగిరి,హెచ్. శివకృష్ణ, గొనే శోభన్ బాబు, దోమ ఉపేందర్, పత్యం వెంకన్న, పత్యం ఉపేందర్, మహ్మద్ రహీం, ఎండి. ఖదీర్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, యువ నాయకులు మూడు మహేష్, ధారావత్ రమేష్, వాంకుడోత్ చందు తదితరులు పాల్గొన్నారు.



# సమయం దొరికినప్పుడల్లా రిల్స్ చేస్తూ, ఫెమస్ అయినా డ్రైవర్

కోరుట్ల తెలంగాణ పత్రిక, నవంబర్ 1. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన వంశీ కృష్ణ కోరుట్ల డిపోలో ప్రైవేట్ డ్రైవర్ గా ఆర్టీసీలో విధులు నిర్వర్తిస్తున్నాడు . అతడికి వేలల్లో పాలోవర్స్ ఉండడం విశేషం. ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ, సమయం దొరికినప్పుడల్లా రిల్స్ చేస్తూ, ఫెమస్ అయ్యానని తెలిపాడు.మా మధ్య తరగతి కుటుంబాలకు టాలెంట్ నిరూపించుకోవడానికి దొరికిన ప్లాట్ ఫాం సోషల్ మీడియా ఏ ఒక్కరోజు కూడా ఆర్టీసీ సమయం వృధా చేయలేదని, సమయానికి బస్సు పాయింట్ మీద ఉంటుందని ఈ సందర్భంగా వంశీ కృష్ణ చెప్పుకొచ్చాడు .



# ఓల్డ్ రామంతపూర్ లో సదర్ సమ్మేళనంలో పాల్గొన్న మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈట

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 1 ( తెలంగాణ పత్రిక)ఉప్పల్ నియోజకవర్గం ఓల్డ్ రామంతపూర్ లో బిజెపి నాయకులు వల్ల జగన్ యాదవ్ ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం ఏర్పాటు చేశారు, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బిజెపి నాయకులు బేతి సుభాష్ రెడ్డి మాజీ శాసనసభ్యులు భగత్ యాదవ్ రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ బిజెపి నాయకులు గడ్డం సాయికిరణ్ పలువురు నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# చిప్పలపల్లి గ్రామంలో కేఐపి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద తడిచిన ధాన్యాన్ని పరిశీలించిన : కంచర్ల రవి గౌడ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ 01: రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో శుక్రవారం రోజున కేఐపి ధాన్యం కొనుగోలు కేంద్రం దగ్గర తడిచిన ధాన్యాన్ని పరిశీలించిన సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ దాదాపు 20 రోజుల నుండి రైతులు కొనుగోలు కేంద్రం వద్ద తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన కంచర్ల రవి గౌడ్, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు బిడ్డ అని చెప్పుకుంటున్న రైతు కష్టాలు తెలవడం లేదా అని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఆకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాధుడే కరువైందని ఆవేద వ్యక్తం చేశారు రైతుల ప్రభుత్వమని చెప్పుకుంటున్న రైతుకు రైతుబంధు లేదు రైతు బీమా లేదు రైతులకి ఏమి చేసింది లేదని అన్నారు, రైతులకు సరైన గిట్టుబాటు రేటు కల్పించి ధాన్యాన్ని కొనాలని తడిచిన ధాన్యాన్ని వెంటనే ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం, రైతుల పక్షాన బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఈ కార్యక్రమంలో నవీన్ అలాగే రైతులు పాల్గొన్నారు



# హౌస్ లిస్టింగ్ సర్వే పకడ్బందీగా చేపట్టాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- జిల్లా వ్యాప్తంగా మొదలైన సర్వే**
**- పలు మండలాల్లో ఆకస్మికంగా తనిఖీ**



బోయినపల్లి/ వేములవాడ/ తెలంగాణ పత్రిక నవంబర్ 01:రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలోని, వేములవాడ పరిధిలోని హౌస్ లిస్టింగ్ సర్వే పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) జిల్లా వ్యాప్తంగా శుక్రవారం మొదలుకాగా, బోయినపల్లి మండల కేంద్రములోని 11 వ వార్డు, అలాగే వేములవాడ అర్బన్ మండలం మారుపాక, వేములవాడ రూరల్ మండలం అచ్చన్నపల్లిలో చేపట్టిన సర్వేను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్యుమారేటర్ బ్లాక్ లోని ఐదు ఇండ్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. సర్వే కొనసాగుతున్న విధానంపై అధికారాలను ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)లో భాగంగా తేదీ 01.11.2024 నుండి 03.11.2024 వరకు హౌస్ లిస్టింగ్ సేకరిస్తారని వివరించారు. ఇక్కడ ఎంపీడీఓలు జయశీల, రాజీవ్ మల్హోత్రా, ఎంపీఓ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్నవంబర్ 1 ( తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం మంత్రి శ్రీధర్ బాబును, మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డికి పరమేశ్వర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో దేవి రెడ్డి , పాలడుగు లక్ష్మణ్ ,రాజేందర్ రెడ్డి , రాఘవేందర్ ,హనుమంత్ ,పీరంభి ,నాగూర్ భాష ,సురేష్ యాదవ్ , పాల్గొన్నారు,



# రూరల్ ఎస్ఐ సదకర్ కి అమ్మవారి ప్రతిమ అందజేత

జగిత్యాల జిల్లా తెలంగాణ దినపత్రిక ప్రతినిధి జగిత్యాల జగిత్యాల తారకరామానగర్ లో ప్రతి సంవత్సరం అంగరంగ వైభావంగా నిర్వహించే శ్రీ దుర్గ మత శరణ్ నవరాత్రోత్సవాలలో భాగంగా దీపావళి కి ప్రతి ఇంట కొలిచే లోకమత జగత్ జనని అమ్మలగన్న అమ్మ శ్రీ దుర్గ మత ప్రతిమను జగిత్యాల రూరల్ ఎస్ ఐ సదకర్ కి శ్రీ దుర్గ సేవ సమితి సభ్యుల ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది.అనంతరం ఎస్ఐ సదకర్ మాట్లాడుతూ ఈ పుణ్య దినన అమ్మ మా ఇంటికి వచ్చింది చాలా సంతోషంగా ఉంది అన్నారు,ప్రజలు తమను చాలా సన్నిహితంగా తమ కుటుంబ సభ్యులుగా చూసుకోవడం తమకు ఆనందంగా ఉంది అని చెప్పుకొచ్చారు.



# శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయం లో అశ్వయుజమాస విశేష పూజలు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ నవంబర్ 1( తెలంగాణ పత్రిక)ఉప్పల్ లో శ్రీ శివ శంకర మహమ్మాయి దేవాలయంలో శుక్ర వారం రోజున ఆశ్వయుజ మాస అమావాస్య సందర్భంగా 11:00 లకు కుంకుమార్చన శ్రీ మహామాయి దేవి ప్రత్యేక పూజలు వైభవంగా జరిగాయి, మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో బిజెపి నాయకులు బేతి సుభాష్ రెడ్డి, షామీర్పేట్ ధర్మారెడ్డి, మరనేని ఫణిందర్ ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పోజీ బలవంత చారి పలువురు నాయకులు కార్యకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

# దేశం కోసం ప్రాణత్యాగం చేసిన స్వర్గీయ ఇందిరాగాంధీ



**- దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి ఘనంగా నివాళులు**
**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కనకయ్యగౌడ్**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 01, (తెలంగాణ పత్రిక):దివంగత మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ వర్ధంతి సందర్బంగా గురువారం మర్కుక్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనకయ్యగౌడ్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం స్వర్గీయ ఇందిరాగాంధీ ప్రాణ త్యాగం చేశారని కొనియాడారు. భారత ప్రధానిగా మంచి గుర్తింపు పొందిన ఇందిరాగాంధీ తనదైన శైలిలో పరిపాలన నిర్వహించి దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు , బబ్బురు మల్లేష్ గౌడ్, మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి, జితేందర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, స్వామి, క్రాంతి కుమార్, లక్ష్మణ్, నర్సింలు, స్వామి, సత్తయ్య, కనకయ్య, శ్యాంప్రసాద్ గౌడ్, నందు, వెంకటేశం, కృష్ణ, జైపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, హరి శంకర్ బాబు, చెప్యాల యాదగిరి, బీర్భల్సింగ్, డాక్టర్ సత్యనారాయణ, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రెండింగ్ లో పవర్ స్టార్..!





నేను ట్రెండ్ ఫాలో అవ్వను సెట్ చేస్తా ఇది పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ డైలాగ్.. తను చేసే సినిమాలతో యూత్ ఆడియన్స్ ను పిచ్చెక్కించేస్తాడు మన పవర్ స్టార్. అందుకే ఆయన ఫ్యాన్స్ లో యూత్ ఎక్కువ ఉంటారు. ఐతే అనూహ్యంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హ్యాష్ ట్యాగ్ ఎక్స్ లో వైరల్ అయ్యింది. పవన్ కళ్యాణ్ ఇప్పుడు హీరో మాత్రమే కాదు పొలిటీషియన్ కూడా.. ఏపీ డిప్యూటీ సీఎం గా పవన్ తన బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ఐతే పవన్ హ్యాష్ ట్యాగ్ ట్రెండ్ అవ్వడానికి ఒక కారణం అయితే బాలీవుడ్ యాక్టర్ పంకజ్ త్రిపాఠి పవన్ మీద ఆసక్తికరమైన కామెంట్స్ చేయడమే అని తెలుస్తుంది. మీర్జాపూర్ తో పాపులారిటీ సంపాదించిన పంకజ్ త్రిపాఠి పవన్ పై తనకున్న అభిమానాన్ని బయట పెట్టారు. రీసెంట్ గా ఒక ఇంటర్వ్యూలో ఆయన పవన్ గొప్ప నటుడని అన్నారు. ఆయన పుస్తకాలు బాగా చదువుతాడు అందుకే ఆయనకు ఎంతో దూర దృష్టి ఉ ఒటుందని అన్నారు. పవన్ గురించి ఇలాంటి విషయాలు తనకు కొందరు దర్శకులు కూడా చెప్పారని పవన్ కళ్యాణ్ కు అన్ని భాషల్లో అభిమానులు ఉన్నారని అన్నారు పంకజ్ త్రిపాఠి. పవన్ హ్యాష్ ట్యాగ్ తో పాటుగా పంకజ్ త్రిపాఠి చేసిన ఈ కామెంట్స్ కూడా పవర్ స్టార్ ఫ్యాన్స్ ని ఖుషి చేస్తున్నాయి. టాలీవుడ్ లో భారీ అభిమాన గళం ఉన్న పవన్ కళ్యాణ్ సినిమా వస్తుంది అంటే ఫ్యాన్స్ లో ఉండే ఆ ఉత్సాహం తెలిసిందే. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ ఓజీ, హరి హర వీరమల్లు సినిమాల్లో నటిస్తున్నారు. ఓజీ సినిమాలో స్పెషల్ ఎట్రాక్షన్ గా కోలీవుడ్ స్టార్ శింబుతో ఒక సాంగ్ పాడించారని తెలుస్తుంది. సుజిత్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఓజీ సినిమాతో పవర్ స్టార్ పాన్ ఇండియా లెవెల్ లో తన సత్తా చాటనున్నారు. పవన్ హరి హర వీరమల్లు సినిమా మార్చి 28న రిలీజ్ లాక్ చేశారు. పవన్ రాజకీయాల్లో బిజీగా ఉండటం వల్ల సినిమాల మీద అంత ఎక్కువ ఫోకస్ చే యలేకపోతున్నారు. ఆయన ఇచ్చిన డేట్స్ లోనే చకచకా సినిమాలు పూర్తి చేసేలా ప్లాన్ చేసుకుంటున్నారు మేకర్స్. వీరమ ల్లు, ఓజీ తర్వాత హరీష్ శంకర్ డైరెక్షన్ లో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా కూడా లైన్ లో ఉన్న విషయం తెలిసిందే..

# నిర్మాతగా 'సార్' బ్యూటీ..?



మలయాళ ముద్దుగుమ్మ సంయుక్త మీనన్ తెలుగులో భీమ్లా నాయక్ సినిమాలో నటించి మెప్పించింది. ఆ సినిమాలో హీరోయిన్‌గా కాకున్నా తన నటనతో మెప్పించింది. ఆ తర్వాత వరుసగా బింబిసార, సార్, విరూపాక్ష సినిమాలతో సక్సెస్ ను దక్కించుకుంది. లక్కీ బ్యూటీ అంటూ పేరు సొంతం చేసుకున్న సంయుక్తం మీనన్ ఈ మధ్య కాలంలో సినిమాల సంఖ్య తగ్గించింది. వరుసగా సినిమాలు చేయకుండా ఆచితూచి సినిమాలకు కమిట్ అవుతున్న ముద్దుగుమ్మ సంయుక్త మీనన్ ప్రస్తుతం నాలుగు అయిదు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది.

ఈ ఏడాది ఇప్పటివరకు ఒక్క సినిమాతో రాని సంయుక్త మీనన్ వచ్చే ఏడాదిలో మూడు నాలుగు సినిమాలతో రాబోతున్న ట్లుగా సమాచారం అందుతోంది. అందులో ఒకటి లేడీ ఓరియంటెడ్ మూవీ ఉందని తెలుస్తోంది. హీరోయిన్ గా మంచి ఆఫర్లు వస్తున్న సమయంలో అనూహ్యంగా ఈమె లేడీ ఓరియంటెడ్ సినిమాను చేయడం విడ్డూరంగా ఉ ఒదంటూ కొందరు కామెంట్స్ చేస్తూ ఉంటే మరి కొందరు మాత్రం ఆమె తీసుకున్న సాహస నిర్ణయాన్ని అభినందిస్తున్నారు. రాజేష్ దండా నిర్మాణంలో ఒక భారీ లేడీ ఓరియంటెడ్ సినిమా రూపొందుతోంది. అందులో ఈమె హీరోయిన్ గా నటిస్తోంది. ఈ మధ్య కాలంలో హీరోలు ఎక్కువ మంది తమ సినిమాల నిర్మాణ భాగస్వామ్యులుగా ఉంటున్నారు. కొందరు తమ సినిమాలను తామే సమర్పించుకోవడం జరుగుతుంది. ఇప్పుడు సంయుక్త మీనన్ తన పారితోషికంతో పాటు కొంత మొత్తాన్ని సినిమాలో పెట్టి సమర్పకురాలిగా వ్యవహరించబోతుంది. ఇప్పటి వరకు సంయుక్త చాలా సినిమాల్లో హీరోయిన్ గా నటించింది. కానీ మొదటి సారి నిర్మాతగా సినిమాను చేసేందుకు సిద్ధం అయింది. తన నిర్మాణంలో తానే హీరోయిన్ గా నటిస్తున్న కారణంగా కచ్చితంగా సినిమాలో మ్యాటర్ ఉంటు ఒది అనే నమ్మకంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. విశ్వసనీయంగా అందు తున్న సమాచారం ప్రకారం రాజేష్ దండా నిర్మాణంలో ప్రస్తుతం సంయుక్త మీనన్ చేస్తున్న లేడీ ఓరియంటెడ్ మూవీ కథ మొదట సమంత వద్దకు వెళ్లిందట.

# గేమ్ ఛేంజర్ యూఎస్ టార్గెట్‌తో సాలిడ్ హైప్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం "గేమ్ ఛేంజర్"పై పెద్దగాఅంచనాలు అయితే లేవు. కానీఇది పూర్తిగా ఒక పొలిటికల్ డ్రామా సినిమా కావడంతో అభిమానుల్లో మా త్రం కొంతవరకు ఆసక్తి నెలకొంది. శంకర్ మార్క్ మేకింగ్, రామ్ చరణ్ నటన క్లిక్కయితే బాక్సాఫీస్ వద్ద మ్యాజిక్ క్రియేట్ అయ్యే అవకాశం ఉంది. ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకోగా, ప్రమోషన్ మరియు బిజినెస్ వివరాలు కూడా ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. తాజాగా "గేమ్ ఛేంజర్" సినిమాకి సంబంధించి యూఎస్ మార్కెట్ లో భారీ టార్గెట్ ను ఫిక్స్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రం యూఎస్ మార్కెట్‌లో 4.5 మిలియన్ డాలర్ల టార్గెట్‌తో థియేట్రికల్ రన్ కి సిద్ధం అవుతుందని సినీ వర్గాల సమాచారం. ఇది రామ్ చరణ్ కెరీర్‌లో సోలోగా హైయెస్ట్ బిజినెస్ అని చెప్పవచ్చు. ఇది కేవలం యూఎస్ మార్కెట్‌లోనే కాకుండా ఇతర దేశాల్లో కూడా భారీగా హైప్ క్రియేట్ అవుతుండటంతో, ఈ సినిమా రిజల్ట్ పై అందరి దృష్టి ఎక్కువైంది. "ఆర్ఆర్ఆర్" వంటి గ్లోబల్ బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ నుంచి సోలోగా వస్తున్న సి నిమా కావడంతో, ఫ్యాన్స్ లో భారీ ఆశలు ఉన్నాయి. అంతే కాకుండా, శంకర్ లాంటి స్టార్ డైరెక్టర్ కూడా ఈ ప్రాజెక్టును పక్కాగా తీసుకొని, తన మార్క్ మేకింగ్‌తో అందరిని ఆకట్టుకోవాలని చూస్తున్నారు.

# మోస్ట్ పాపులర్ హీరోగా విజయ్..



ఆర్మాక్స్ మీడియా సంస్థ సినీస్టార్స్‌కు సంబంధించిన ర్యాంకులను ప్రకటిస్తుంది. హీరో, హీరోయిన్ల క్రేజ్‌ను ఆధారంగా ప్రతినెలా మోస్ట్ పాపులర్ స్టార్స్ పేరిట టాప్ టెన్ జాబితాను విడుదల చేస్తుంది. తాజాగా సెప్టెంబర్ నెలకు సంబంధించి ఆ జాబితాను విడుదల చేసింది. మోస్ట్ పాపులర్ మేల్‌స్టార్స్‌లో విజయ్ మొదటిస్థానంలో నిలవగా, రెబల్‌స్టార్ ప్రభాస్, షారూఖ్‌ఖాన్ 2, 3 స్థానాల్లో నిలిచారు. ఆ తర్వాత అజిత్‌కుమార్, జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్, మహేష్‌బాబు, అక్షయ్ కుమార్, రామ్‌చరణ్, సల్మాన్‌ఖాన్ ఉన్నారు. మొదటిస్థానంలో నిలిచిన విజయ్ ఇటీవల 'ది గోట్' మూవీతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. మోస్ట్ పాపులర్ ఫీమేల్ స్టార్స్ జాబితాలో సమంత టాప్‌లో నిలిచారు. రెండు, మూడు స్థానాల్లో బాలీవుడ్ భామలు ఆలియాభట్, దీపికా పదు కొణె నిలిచారు. ఆ తర్వాత వరుసగా నయనతార, త్రిష, శ్రద్ధాకపూర్, కాజల్ అగర్వాల్, సాయిపల్లవి, రష్మిక మందన్నా, పదోస్థానంలో గేమ్‌ఛేంజర్ హీరోయిన్ కియారా అద్వానీ నిలిచారు. సమంత ప్రస్తుతం 'సిటాడెల్ హన్నీ బన్నీ' ఇండియన్ వర్షన్‌లో కనిపించారు. ఇటీవల ఈ వెబ్‌సిరీస్ ట్రైలర్ కూడా రిలీజ్ చేశారు.

రెండోస్థానంలో నిలిచిన ఆలియాభట్ ఇటీవలే 'జిగ్రా' మూవీతో ప్రేక్షకులను పలకరించారు. మూడోస్థానంలో నిలిచిన దీపికా పదుకొణె 'కల్కి' సినిమాతో అభిమానులను అలరించిన విషయం తెలిసిందే.

# ఎన్టీఆర్.. 31.. అంతా ఒకేసారి..!



టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్.. ప్రస్తుతం దేవర సక్సెస్ జోష్ లో ఉన్న విషయం తెలిసిందే. కొరటాల శివ తెరకెక్కించిన ఆ సినిమా.. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధిస్తూ అదరగొడుతోంది. స్టార్టింగ్ లో కాస్త మిక్స్ డ్ రివ్యూస్ వచ్చినప్పటికీ.. వాటితో సంబంధం లేకుండా కలెక్షన్స్ సాధిస్తోంది. నార్త్ లో కూడా అనుకున్న స్థాయికి మంచి రాణిస్తోంది. ఇఅయితే దేవర అయిపోయింది! మరి తారక్.. తన చేతిలో ఉన్న సినిమాలు ఎప్పుడు పూర్తి చేస్తారన్న విషయం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. తన బాలీవుడ్ డెబ్యూ మూవీ వార్-2కు సంబంధించిన షూటింగ్ షెడ్యూల్స్ లో ఇప్పటికే తారక్ పాల్గొన్నారు. అదే సమయంలో కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తో చేయాల్సిన ప్రాజెక్ట్ ను త్వరలో స్టార్ట్ చేయనున్నారని ఇండస్ట్రీలోకి ప్రచారం జరుగుతోంది. ఆగస్టులో ఇలాంటి సినిమాని ఏ హీరో అయినా వదులుకుంటాడా? కానీ ఆ చిత్రం ఇంకా పట్టాలెక్కలేదు. త్వరలో రెగ్యులర్ షూటింగ్ మొదలు కానున్నట్లు తెలుస్తోంది. అయితే 31కు సంబంధించిన ఓ ఆసక్తికరమైన వార్త ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతోంది. ప్రస్తుతం సినీ ఇండస్ట్రీలో సీక్వెల్స్ ట్రెండ్ నడుస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల రిలీజ్ అయిన తారక్ మూవీ దేవరకు కూడా సీక్వెల్ రానుంది. కానీ ప్రశాంత్ నీల్..31 మూవీని సింగిల్ ఫిల్మ్ గా తెరకెక్కించనున్నట్లు తెలుస్తోంది. ఎలాంటి ప్రీక్వెల్ కానీ సీక్వెల్ కానీ ఉండదట. కేజీఎఫ్ చిత్రాన్ని రెండు పార్టులుగా తీశారు. గతేడాది వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ అయిన సలార్ కు కూడా త్వరలో సీక్వెల్ తీయనున్నారు. ఇప్పుడు 31ను మాత్రం యాక్షన్ డ్రామాగా సింగిల్ ఫిల్మ్ తో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో సీక్వెల్స్ ట్రెండ్ కు నీల్ చిన్న బ్రేక్ ఇచ్చినట్లే అన్నమాట. ఇప్పుడు ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. తారక్ ఫ్యాన్స్.. తెగ ట్రెండ్ చేస్తున్నారు. ఇక 31 మూవీకి సంబంధించి కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వినిపిస్తున్నాయి.

# అఖండ 2.. బోయపాటి ప్లాన్ ఎంతవరకు వచ్చిందంటే..!




నందమూరి బాలకృష్ణ, బోయపాటి కాంబి నేషన్ లో వచ్చిన 'అఖండ' మూవీ ఎంత పెద్ద హిట్ అయ్యిందో అందరికి తెలిసిందే. ఈ సినిమాలో బాలకృష్ణ డ్యూయల్ రోల్ లో కనిపించాడు. అందులో అఘోర తరహా క్యారెక్టర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆడియన్స్ ఆ పాత్రకి విపరీతంగా కనెక్ట్ అయిపోయారు. దైవత్వాన్ని మెయిన్ ఎలిమెంట్ గా తీసుకొని 'అఖండ' సినిమాని బోయపాటి తెరకెక్కించడంతో హిందుత్వాన్ని బిలీవ్ చేసేవారందికి మూవీ నచ్చేసింది. ఈ సినిమా వరల్డ్ వైడ్ గా 133.50 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ ని అందుకుంది. బాలయ్య కెరియర్ లోనే హైయెస్ట్ కలెక్షన్స్ 'అఖండ' సినిమాకి వచ్చాయి. ఇప్పుడు బోయపాటి శ్రీను 'అఖండ' సీక్వెల్ ని ప్లాన్ చేస్తున్నారు. ఈ మూవీ స్క్రిప్ట్ వర్క్ ఆల్ మోస్ట్ కంప్లీట్ అయ్యిందంట. ప్రస్తుతం క్యాస్టింగ్ ని ఫైనల్ చేసే పనిలో బోయపాటి ఉన్నారు. 2025 ఆరంభంలో 'అఖండ 2' రెగ్యులర్ షూటింగ్ మొదలయ్యే అవకాశం ఉందనే మాట వినిపిస్తోంది. ఈ సీక్వెల్ ని ఏకంగా 150 కోట్ల బడ్జెట్ తో పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా బోయపాటి తెరకెక్కించబోతున్నారు. కచ్చితంగా మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అవుతుందని నందమూరి అభిమానులు భావిస్తున్నారు. బాలయ్య, బోయపాటి కాంబి నేషన్ మీద వారికున్న నమ్మకం అలాంటిది. 'సింహ', 'లెజెండ్', 'అఖండ' తో బాలయ్యకి బోయపాటి మూడు బ్లాక్ బస్టర్ హిట్స్ ఇచ్చారు. అందుకే 'అఖండ 2' కూడా అంచ నాలకి మించి ఉంటుందని నమ్ముతున్నారు. ఇదిలా ఉంటే ఈ సినిమాలో బాలయ్య కోసం బోయపాటి భారీ డైలాగ్స్ రాస్తున్నారంట. ఈ డైలాగ్స్ బాలయ్య చెబితే గూస్ బాంబ్స్ క్రియేట్ అవ్వడం గ్యారెంటీ అనే మాట వినిపిస్తోంది. ఈ చిత్రంలో కూడా బాలయ్య రెండు పాత్రలలోనే కనిపించనున్నట్లు టాక్ నడుస్తోంది అమ్మాయి కోసం చూస్తున్నారంట.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State.
Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# ఘనంగా మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ 40వ, వర్ధంతి వేడుకలు

## - తెలంగాణ ప్రభుత్వం పై, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలి
## - కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,అధికార ప్రతినిధి వజ్జ సారయ్య



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 1. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- గురువారం రోజున మహబూబాబాద్ జిల్లా, స్థానిక కొత్తగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి, ములుగు ఎమ్మెల్యే సీతక్క అనసూయ ఆదేశాల మేరకు, స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ 40వ, వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని, ఆమె చిత్రపటానికి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, అధికార ప్రతినిధి వజ్జ సారయ్య సారథ్యంలో, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామాల నాయకులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించి, మాజీ భారత ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తధానంతరం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అధికార ప్రతినిధి వజ్జ సారయ్య మాట్లాడుతూ.. గత రెండు రోజులుగా బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు పనులు చేయకున్నా కానీ, బిల్లులు డ్రా చేసుకున్నారని, ఒక అవాస్తవాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పైన, బురద చల్లె ప్రయత్నం చేస్తున్నారు. దీన్ని తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు. ఏజెన్సీ ప్రాంతంలో పూర్తిగా వెనుకబడిన ప్రాంతాలు కొత్తగూడ, గంగారం ఉమ్మడి మండలాలు. ఇట్టి ప్రాంతాలు అభివృద్ధి దశలో ఉండాలని దృఢ సంకల్పంతో, మంత్రి సీతక్క వందల కోట్ల రూపాయలు ప్రభుత్వ పరంగా నిధులు మంజూరు చేశారు. ఇట్టి పనులు నాణ్యత పాటించి, ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధి పనులు మెరుగ్గా ఉండాలని మంత్రి సీతక్క అన్నారు. కాంట్రాక్టులు ఎవరైనా సరే నాణ్యత పాటించాలని, ఏ ఈ, డి ఈ లను కోరారు. వందల కోట్ల రూపాయలు ఉమ్మడి మండలాల కు నిధులు మంజూరు చేసి, ప్రజల మన్ననలు పొందుతున్న మంత్రి సీతక్క పరిపాలన వారి, అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఉమ్మడి మండలాల్లో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పనులు చేయకుండా, ఎక్కడ కానీ ఒక్క రూపాయి కూడా నిధులు డ్రా చేయలేదని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కల్పిస్తున్న వారి మాటలు అవాస్తమని అన్నారు. దీనిని తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, అధికార ప్రతినిధి వజ్జ సారయ్య తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలకు నిస్వార్థంగా సేవలు అందిస్తూ, ఈ ప్రాంత అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేసి, ప్రభుత్వపరంగా ప్రత్యేక నిధులను కల్పిస్తున్న, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్కకు, ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తూర్పార పట్టిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

## - ధాన్యాన్ని తూకం వేసి మిల్లులకు తరలించాలి...
## - కొనుగోలు కేంద్రాల సందర్శనలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్మయి..
## - ధాన్యం కుప్పలు పోసి 20రోజులైన తూకం వేయడం లేదని అధికారులను ప్రశ్నించిన రైతులు..



చిగురుమామిడి,నవంబర్01(తెలంగాణ పత్రిక): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి,సుందరగిరి,బొమ్మనపల్లి,ఇందుర్తి,గుణుకులపల్లి తదితర గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్మయి అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా కొనుగోలు సెంటర్లను సందర్శించి రైతులతో మాట్లాడారు.రైతులు తూర్పార పట్టిన నాణ్యమైన వరి ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని వారు స్పష్టం చేశారు.వెంటనే యుద్ధ ప్రాతిపదికన వరి ధాన్యాన్ని తూకం వేసి మిల్లులకు తరలించాలని,మిల్లుల వద్ద ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు తెలియజేయాలని నిర్వాహకులకు సూచించారు. సెంటర్ల వద్ద ఉన్న రిజిస్టర్ లను పరిశీలించి ప్రతిరోజు వచ్చిన వరి ధాన్యాన్ని రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు.రైతులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసే ఆలోచన ఉందా లేదా అని రైతు బద్దం మల్లారెడ్డి, మంద శ్రీనివాస్,శ్రీమూర్తి వెంకన్న,రమేష్,పిట్టల కనుకవ్వలు ప్రశ్నించారు.కొనుగోలు సెంటర్ వద్దకు ధాన్యం తీసుకువచ్చి 20రోజులు గడుస్తున్న ఇప్పటివరకు కొనుగోలు చేయడం లేదని,దీంతో దళారులకు విక్రయించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని పలువురు రైతులు అడిషనల్ కలెక్టర్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. వరి ధాన్యాన్ని తూర్పార పట్టాలంటే యంత్రాలు సరిపోవని, వరి ధాన్యం గతంలో ఎప్పుడు కూడా తూర్పార పట్టలేదని ఇప్పుడు కొత్త నిబంధనలు పెట్టి రైతులను ఇబ్బందులు గురి చేయటం తగదని రైతులు స్పష్టం చేశారు.ప్రభుత్వానికి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే ఆలోచన ఉందో లేదో స్పష్టం చేయాలని రైతులు అధికారులను ప్రశ్నించారు.లేనిపోని నిబంధనలు పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేయాలని చూడటం సరైనది కాదన్నారు.ఎన్నికలకు ముందు 500రూపాయల బోనస్ వరి ధాన్యానికి ఇస్తామని చెప్పి,అధికారులకు వచ్చాక కేవలం సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని మోసం చేయడం ఎంతవరకు సమంజసం అని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముద్దసాని రమేష్, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకట రమణారెడ్డి, ఐకెపి ఎపిఎం మట్టెల సంపత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి,సింగిల్ విండో సీఈవో నరసయ్య, కాంగ్రెస్ నాయకులు పూదరి వేణుగోపాల్ గౌడ్,పలు శాఖల అధికారులు,తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న కొమురవెల్లి ఎస్సై రాజుపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి



## - సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి డిమాండ్

కొమురవెల్లి, నవంబర్ 01, (తెలంగాణ పత్రిక):పార్టీలకు అతీతంగా శాంతి భద్రతలను కాపాడాల్సిన కొమురవెల్లి ఎస్సై రాజు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. కొమురవెల్లి మండలంలోని సీపీఎం మర్రిముచ్చాల గ్రామ ముఖ్యకార్యకర్తల సమావేశం బద్దిపడిగ కృష్ణారెడ్డి అధ్యక్షతనగా నిర్వహించగా సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉన్న వారికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ రోజువారీగా పోలీస్ స్టేషన్ లోనే కాంగ్రెస్ కార్యకర్తలను పిలిపించి మంతనాలు జరుపుతున్నారని ప్రతిపక్షంలో ఉన్న నాయకులు ప్రజలు సమస్యపై స్టేషన్ కు వస్తే అసభ్య పదజాలం వాడుతున్నారని ఆరోపించారు. అలాగే 22/10/2024 మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పర్యటనకు రాగా కొమురవెల్లి ఎస్సై రాజు స్వయంగా ఎస్కాట్ ఏర్పాటు చేశారని రసులాబాద్, పోసాన్ పల్లిలో వడ్ల కొనుగోలులో, కొండపోచమ్మలో సీసీ రోడ్డు శంకుస్థాపనకు ఎస్సై ఎస్కార్ట్ పెట్టారని కాంగ్రెస్ పార్టీ జనగాం జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కోసం అనుకూలంగా వ్యవహరిస్తూ చెప్పిన పని చేస్తున్నారని, పొలిటికల్ పార్టీలను సమానంగా చూడాలని అన్నారు. అలాగే మండలంలో ఉన్న సివిల్ భూ తగాదాలలో జోక్యం చేసుకుంటున్నారని కొమురవెల్లి ఎస్సైగా వచ్చి ఐదు నెలలు కాకముందే ప్రజలను, ప్రతిపక్షాలను ఇబ్బంది పెడుతూ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కొమురవెల్లి ఎస్సై వ్యవహార శైలి పైన జిల్లా ఉన్నత అధికారులకు చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి కోరారు. అలాగే ఈ విషయంలో ఉన్నత అధికారులకు వ్రాత పూర్వకంగా పిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఎం సీనియర్ నాయకులు నక్కల యాదవరెడ్డి, సురేందర్ రెడ్డి, పబ్బోజు దుర్గయ్య, పాశికంటి బాలరాజు, బూర్గు సత్యయ్య, మెర్గు నరేష్, బోయిని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# దోపిడి కేసులో నిందితుని అరెస్టు

## - నిందితుని వివరాలు వెల్లడించిన త్రీటౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్





గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 01, (తెలంగాణ పత్రిక)సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండలం సిరిసినగండ్ల మధిర ఓడెన్ చెరువు గ్రామానికి చెందిన మంతూరి అశోక్ 27 తండ్రి మల్లయ్య అనే నిందితుడిని దోపిడీ కేసులో అరెస్టు చేసినట్లు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ తెలిపారు. కేసు వివరాలు త్రీటౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ వెల్లడించారు. అక్టోబర్ ఒకటవ తేదీన సిర్సినగండ్ల మదిర ఓడెన్ చెర్వు గ్రామనికి చెందిన 70 సంవత్సరాల మంతూరి వజ్రవ్వ కుటుంబ సభ్యులు వ్యవసాయ పనిమీద భావి దగ్గరికి వెళ్ళగా ఇంటివద్ద వజ్రవ్వ ఒక్కతే ఉండగా మద్యాహ్నం సుమారు 3.30 గంటల సమయంలో వాకిట్లో కూర్చోని లేచి ఇంట్లోకి వెళ్ళుచుండగా పై నిందితుడు వెనుక నుండి వచ్చి మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడు గుంజగా, పుస్తెల తాడును గట్టిగా పట్టుకోవడంతో అట్టి వ్యక్తి గుర్తుపట్టకుండా ఆమెను వీపులో గుద్ది తలను గోడకు నూకేసి మెడలో ఉన్న పుస్తెల తాడును బలవంతంగా గుంజుకొని పారిపోయాదని తెలిపారు. మంతూరి వజ్రవ్వ ముక్కులో నుండి రక్తం వచ్చి, రెండు చేతులకు గాయాలయ్యాయని, ఇట్టి విషయంలో కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పై నిందితున్ని పొన్నాల గ్రామ శివారులో ఇందూరు కాలేజీ ఎదుట వాహనాలను తనిఖీ చేయుచుండగా ఉదయం 10.30 గంటలకు పొన్నాల వైపు నుండి మోటార్ సైకిల్ పై నిందితుడు రాగా పట్టుకుని విచారించగా నేరం చేసినట్లు ఒప్పుకొన్నాడని పేర్కొన్నారు. నిందితుడు దొంగలించిన మూడు తులాల బంగారు పుస్తెల తాడు, నాలుగు బంగారు గుండ్లు, ఒక బంగారు పుస్తె, సెల్ ఫోన్, మోటార్ సైకిల్ ను స్వాదీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. నిందితునికి అప్పులు ఉన్నందున అప్పులు తీర్చడానికి పై దొంగతనం చేసినట్లు విచారణలో తెలిపినట్లు చెప్పారు. పై నిందితున్ని అరెస్టు చేసి జ్యుడీషియల్ డిమాండ్ కు పంపించినట్లు త్రీటౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ తెలిపారు.

# ఘనంగా ఏఐటీయూసీ 105 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 01, (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీలో ఏఐటీయూసీ 105 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా ఏఐటీయూసీ కౌన్సిల్ సభ్యులు శివలింగు కృష్ణ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐటీయూసీ సంఘం కార్మిక హక్కుల కోసం పోరాడుతున్న సంఘం అని తెలిపారు. అదేవిధంగా సంఘం 31 అక్టోబర్ 1920 లో ఆవిర్భవించి, నేడు దేశంలోనే అతిపెద్ద కార్మికుల కోసం పోరాడే శక్తిగా నిలిచిందన్నారు. ఈ సంఘం ద్వారానే పన్నెండు గంటల పని దినాన్ని ఎనిమిది గంటల పని దినంగా జరిగేలా పోరాడి సాధించుకోవడం జరిగిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్మిక సంఘం సభ్యులు కొండకింది పోచయ్య, కొండి రాజం, రుద్రారం నర్సయ్య, రుద్రారం బిక్షపతి, చింతకింది స్వామి, శివలింగు మధు, రమేష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ త్యాగం మరువలేనిది...

## - గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి
## - గజ్వేల్ లో ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 01, (తెలంగాణ పత్రిక):దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలుస్తాయని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 40 వ వర్ధంతి సందర్భంగా ఇందిరాపార్క్, ప్రజ్ఞాపూర్ లో గల ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ లు మాట్లాడుతూ ఇందిరాగాంధీ చేసిన సేవలు ప్రజలు మరువలేనివని, ఇందిరమ్మ రోటి, కపడ, మకాన్ నినాదంతో ముందుకు సాగుతూ పేద వాళ్లకు ఇండ్లు, భూమి, ఎడ్లు పంచిన ఘనత ఇందిరా గాంధీకి దక్కుతుందన్నారు. ప్రతి పేదవాడికి ఆర్థిక స్వావలంబన సాధించటానికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేయడం కాకుండా బ్యాంకులను జాతీయం చేసిన ఘనత, రాజా అభరణాలు రద్దు చేసిన ఘనత ఇందిరాగాంధీకే దక్కిందని దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన వారికుటుంబంకు ప్రజలు ఋణపడి ఉన్నారన్నారు. రాహుల్ గాంధీనీ ప్రధానమంత్రిని చేయాల్సిన బాధ్యత మనపై ఉందని, ప్రతి ఒక్కరూ గమనించాలని దేశం బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలోకి రావాలని, రాహుల్ ను ప్రధాని చేయడమే లక్ష్యమని అన్నారు. కార్యక్రమం జగదేపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ నర్సింహారెడ్డి, వహీద్, యాదయ్య, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, నక్క రాములుగౌడ్, గాడిపల్లి శ్రీను, సుభాష్ చంద్రబోస్, జహీర్, నక్క రేగొండ, శీవులు, గుండు లక్ష్మణ్, కన్న యాదవ్, అజ్గర్, డప్పు గణేష్, కొడకండ్ల బాలు, అజీమ్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సహజం పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అమర్ శేఖర్ రెడ్డి



నవంబర్ 01 చేగుంట (తెలంగాణ పత్రిక) మెదక్ జిల్లా చేగుంట మండల పరిది లోని కాసాన పల్లి తండా లో గత దాదాపుగా 12 సం.రాలు గా పని చేసి సాధారణ బదిలీలలో భాగంగా మాసాయిపేట మండలంకు వెళ్లడం జరిగింది, నేడు జరిగిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో భాగంగా కసానపల్లి ప్రధానోపాధ్యా యులు నాయకం స్వాతి ,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అమరశేఖర్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు వెంకట్రాంరెడ్డి, చిన్న శివునూర్ ఉపాధ్యాయులు రాజశేఖర్, కసానపల్లి ఉపాధ్యాయులు రాజశేఖర్, వీవో చైర్మన్ శ్రీకాంత్, అంగన్వాడీ టీచర్ వీణ, పిల్లల తల్లి దండ్రులు, విద్యార్థులు పాల్గొని వీడ్కోలు నిర్వహించారు,పాఠశాల తరపున కనకయ్య సార్ కి చిరు సన్మానం,సత్కారం అందించారు, కనకయ్య సార్ పాఠశాలకు చేసిన సేవలు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి దండ్రులు కనకయ్య సార్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ చిరు సన్మానం చేశారు, ఈ కార్యక్రమం వివిధ గ్రామాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలని వినతి





చేర్యాల, నవంబర్ 01, (తెలంగాణ పత్రిక): వడ్ల కొనుగోలును వేగవంతం చేయాలని కోరుతూ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నాగపురి, పోతిరెడ్డిపల్లి, చేర్యాల వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించడం జరిగిందని అన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నేటికీ పది రోజులు గడిచిన కొనుగోలు చేపట్టలేదని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు పడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో కొనుగోలు వేగవంతం చేసి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కొనుగోలు చేపట్టక పోవడం వల్ల దళారుల చేతుల్లో రైతులు మోసపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ సేవలు మరువలేనివి...

చేర్యాల, నవంబరు 01, (తెలంగాణ పత్రిక: మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడుతూ గురువారం ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఆమె తెచ్చిన పథకాలు, చేసిన పనులు ఇప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంచాల చిరంజీవులు, పుర్మా ఆగంరెడ్డి, తడక లింగమూర్తి, ఆడెపు నరేందర్, దాసరి శ్రీకాంత్, ముస్త్యాల యాదగిరి, పాల లక్ష్మీనారాయణ, అంబాల రాముగౌడ్, నాజర్, సత్యనారాయణ, బుట్టి బిక్షపతి, కాటం శ్రీనివాస్, తాళ్లపల్లి రమేష్, ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలకు హాజరైన అంక్షారెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబరు 01, (తెలంగాణ పత్రిక): ఉమ్మడి మెదక్ జిల్లా మెదక్ నియోజకవర్గం ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలకు సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలు అంక్షా రెడ్డి హాజరయ్యారు. శుక్రవారం మెదక్ నియోజకవర్గం పరిధిలోని మనోహరాబాద్ లో జరిగిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పుట్టినరోజు వేడుకల్లో అంక్షారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే రోహిత్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, ప్రజలకు మరిన్ని సేవలు చేసేందుకు భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.



# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

**- ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్,01) బోయినిపల్లి రాజన్న సిరిసిల్ల జిల్లా మండలం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ మరియు కుల సర్వే చేయుటకు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ,బోయినిపల్లి గ్రామాన్ని ఆకస్మికంగా తనికి చేసారు సర్వే పై అరా తీసి సమగ్రంగా కుల గణన సర్వే చేయవలసిందిగా తగు సూచనలు జారీ చేసినారు ఇట్టి కార్యక్రమంలో సి.ఇ.ఓ యస్.వినోద్ సార్ , శ్రీమతి యం పి డి ఓ బీమా జయ శీల, శ్రీ,యం పి ఓ శ్రీధర్ సార్, ఎన్యూమనేటర్స్ ,సూపర్వేజర్స్, మరియు గ్రామ పంచాయితీ కార్యదర్శి లు పాల్గొన్నారు.



# ఇందిరాగాంధీ 40వ వర్ధంతి వేడుకలు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 1. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- గురువారం రోజున మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టే వెంకన్న ఆధ్వర్యంలో, జిల్లా, మండల, గ్రామాల సీనియర్ నాయకుల, కార్యకర్తలు, దివంగత భారతదేశ మాజీ ప్రధానమంత్రి, స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ 40వ, వర్ధంతిని పురస్కరించుకొని,ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి, పుష్ప గుచ్ఛాలు ఉంచి, ఘనంగా నివాళులు అర్పించారు. తదానంతరం చిట్టి వెంకన్న మాట్లాడుతూ.. భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా, బడుగు బలహీన వర్గాల కోసం, ప్రత్యేక మహిళా హక్కు చట్టాన్ని తీసుకొచ్చారు. నిరుపేదలకు భూ పంపిణీ చేశారు. బ్యాంకులను జాతీయం చేశారు. ఎస్సీ ఎస్టీలకు ప్రత్యేక చట్టాలను తీసుకువచ్చారు. మహిళలకు రిజర్వేషన్ కల్పించింది. ఇందిరమ్మ ఆశయాలను నెరవేరుస్తామని, అందుకే ప్రజల మన్నలను పొంది, మహిళల ఆశీస్సులతో.. ఇప్పుడు రేవంత్ రెడ్డి సర్కార్ ఇందిరమ్మ రాజ్యమేలుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి, మండల వర్కింగ్



ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాల్ నాయక్, గూడూరు టౌన్ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య, గూడూరు మండల యూత్ అధ్యక్షులు బొల్లికొండ మధు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ముత్యం లక్ష్మీనారాయణ, జిల్లా, మండల, గ్రామాల నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# పంజాబ్ సాహిత్యంలోకి పెద్దింటి నవల..

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక నవంబర్ 01: తెలంగాణ మాండలికం వాడుతూనే తెలంగాణా కథని సరిహద్దులు దాటించిన ప్రముఖ రచయిత పెద్దింటి అశోక్ కుమార్. పెద్దింటి అశోక్ కుమార్ రాసిన జిగిరి నవల పంజాబ్ సాహిత్యం లోకి వెళ్ళింది. ప్రముఖ పంజాబీ రచయిత తారసేన్ మీటూ జిగిరి నవలను పంజాబీ లోకి అనువదించగా ప్రముఖ ఢిల్లీ పబ్లిషర్స్ నవయుగ పబ్లికేషన్స్ దీపావళి కానుకగా ప్రచురించింది . ఈ నవల పంజాబీ లోకి అనువాదం కావడం ఇది రెండవసారి. గతం లో మన్మోహన్ సింగ్ ఈ నవలను పంజాబీ లోకి అనువదించగా ప్రముఖ పత్రిక పంజాబ్ కహానిలో అచ్చయింది. జిగిరి నవల ఇప్పటికి 12 భారతీయ భాషల్లోకి అనువాదమయింది. ప్రముఖ చిత్ర సంస్థ జిగిరి నవలను పాన్ ఇండియా సినిమాగా నిర్మిస్తుంది. కథలు, నవలలతో పాటు సినిమాలకి కూడా మాటలు పాటలు రాస్తున్న పెద్దింటి రాజన్న



సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం ఆసిరెడ్డి పల్లెలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు.

# వికాస తరంగిణి సుల్తానాబాద్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ

**- ఘనంగా చిన్న జీయర్ తిరునక్షత్ర వేడుకలు.**

సుల్తానాబాద్,నవంబర్-01 (తెలంగాణ పత్రిక):శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామీజీ తిరు నక్షత్రమును పురష్కరించుకొని సుల్తానాబాద్ వికాస తరంగిణి శాఖ 237 ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. చిన్న జీయర్ స్వామి చిత్రపటానికి పూలమాలు వేసి,మంగళ హారతులను సమర్పించి ఆచార్యులను పూజించుకోవడం జరిగింది. అనంతరం వికాస తరంగిణి సుల్తానాబాద్ శాఖ ప్రతినిధులతో పాటు సభ్యులు భక్త బృందం అందరూ కలిసి స్థానిక ప్రధాన మార్కెట్ లో ప్రజలకు వివిధ రకాల పండ్లను పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని పండ్లను స్వీకరించారు .ఈ సందర్భంగా అక్కడ సమావేశమైన భక్తులను, ప్రజలను ఉద్దేశించి సుల్తానాబాద్ వికాస తరంగిణి చీఫ్ కోఆర్డినేటర్ సాదుల సుగుణాకర్ మాట్లాడుతూ, చిన్న జీయర్ స్వామి గత 50 సంవత్సరాల నుంచి చేస్తున్న సేవలను వివరించడం జరిగింది. జీయర్ స్వామి వారి ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తో పాటు వివిధ దేశాలలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని,ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో అనేక వేద పాఠశాలలను ప్రారంభించి, వేదాన్ని చిన్నపిల్లలకు నేర్పిస్తూ భవిష్యత్ తరాల వారికి మన ఆచార వ్యవహారాలను తెలియజేస్తున్నారని, అంధుల కు సైతం మామూలు విద్యతో పాటు సాంకేతిక విద్యను ఇతర పరిజ్ఞానాన్ని అందిస్తూ వారిని కూడా సమాజంలో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. దాంతోపాటు అనేక చోట్ల నిత్య అన్నదానాలు అనేక ఆధ్యాత్మిక భక్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు.అలాగే స్వామివారి తిరునక్షత్రాన్ని పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో ఈరోజు నుంచి గత ఐదు రోజుల వరకు చేపట్టబోయే అనేక కార్యక్రమాల గురించి వివరించారు.సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని ఆసుపత్రిలో ఉన్న పేషెంట్లకు కూడా వికాసిని భక్త బృందం పండ్లను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీ వేణుగోపాలస్వామి, పెరికిద్దే ఆంజనేయస్వామి ఆలయాల అర్చకులు సౌమ్యత్రి శ్రావణ్ కుమార్, కొండపలకల అభిలాష్ తో పాటు వికాస తరంగిణి శాఖ చీఫ్ కోఆర్డినేటర్ సాదుల సుగుణాకర్, గొట్టం మహేష్, శ్రీగిరి శ్రీనివాస కో ఆర్డినేటర్ లు సాదుల సునీత,పొదిల్లా రమేష్, గొట్టం రమేష్, జలజ, సుభాషిణి, ఉమ,నారయణ రావు, గసగంటి రవీందర్, శ్రీనివాస్, వడ్లూరి శ్రీకాంత్,పురం శెట్టి రమేష్ శ్రీ చరణ్,శ్రీ వైష్ణవి, హరికృష్ణ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కోమటి పల్లి లో ముదిరాజుల పూజలు..

( తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి నవంబరు 1: దీపావళి పండుగ పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం కోమటిపల్లి గ్రామం పెద్దమ్మ తల్లి ఆలయంలో యూత్ అధ్యక్షులు అల్లం అజయ్ ఆధ్వర్యాన ముదిరాజులు పెద్దమ్మ అమ్మవారి కి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు కోవెల యోగానంద ఆచార్యుల వేదమంత్రోచరణల మధ్య లోకపావనికి ముదిరాజులు పట్టు వస్త్రాలు సమర్పించారు. మొక్కులు అప్పగించారు. సామూహికంగా అన్న ప్రసాదం స్వీకరించారు. సబ్బండ కుల ప్రజలను సుభిక్షంగా ఉంచాలని వేడుకున్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నీలం వెంకన్న, మాజీ సర్పంచ్ నీలం యాకయ్య, ఇనుగుర్తి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మల్లం యాకయ్య,మాజీ వార్డ్ మెంబర్ నీలం వెంకన్న, ముదిరాజ్ నాయకులు పిట్టల ముత్తయ్య,జిలకర ప్రదీప్,పిట్టల



అనిల్,బోల్లబోయిన నవీన్,నిలం సుధాకర్,పిట్టల శ్రావణ్,సాయి మల్లమ్ అఖిల్ మొగిలి మధు అల్లి వెంకన్న ఓర ప్రభాకర్ లు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డ్ ఇచ్చేది ఎన్నడో...

తెలంగాణ పత్రిక, కన్నాయిగూడెం నవంబర్ 01:- తెలంగాణ ప్రభుత్వం గత పది సంవత్సరాల నుంచి రేషన్ కార్డు లను ఇప్పుడు ఇస్తాం అప్పుడు ఇస్తామని కాలయాపన చేస్తుంది.రేషన్ కార్డ్ జాబితాలో మిస్సయిన వారు ఎన్నో ఫిర్యాదులు చేస్తే రేషన్ కార్డు ఉన్నవాళ్లు కార్డు నెంబరు నమోదు చేసుకుంటే మళ్లీ కుటుంబ సభ్యుల్లో జమ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇదిగో కార్డు అదిగో కార్డు అని సుమారుగా సంవత్సరాలు చేసింది. ఇక కొత్తగా పెళ్లయిన వారు వేరు కుటుంబాలు ఉంటున్న వారి సంగతి అసలుకే మార్చిందిని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొత్తగా కొలువు తీరిన ప్రభుత్వం కూడా ఇవాళ రేపు అనుకుంటూ సంవత్సరం కాలం వస్తుంది. ఇంతవరకు రేషన్ కార్డు లేదు, రేషన్ లేదు వాళ్లకు బియ్యం, పప్పులు మరియు నిత్యవసర వస్తువులు కూడా ఇవ్వడం లేదని చాలామంది పల్లె, పట్టణ ప్రాంతాల్లో ఇబ్బందులకు గురవుతున్నారు. ఇదేసాకుతో రేషన్ కార్డులో పేరు నమోదు లేని వాళ్ళది రుణమాఫీ పెండింగ్లో పెట్టి వారిని మళ్లీ ఫోటోలు దింపి అప్లికేషన్లు తీసుకొని 10-15 రోజుల్లో రేషన్ కార్డులు జారీ చేస్తామని చెప్పి నిమ్మకునీరెత్తినట్లు ప్రభుత్వం కాలయాపన చేస్తుంది.



రేషన్ జాబితాలో వాళ్ళపేరు నమోదు చేయడం లేదు. వారికి రేషన్ ఇవ్వడం లేదు. కమిటీలు వేస్తున్నాము ప్రక్షాళన చేస్తున్నాము. దసరా తర్వాత దీపాలు తర్వాత సంక్రాంతి తర్వాత కథలు, కహానీలు చెప్పడం తప్ప రేషన్ కార్డులు మాత్రం ఇవ్వడంలేదని, పండుగల వేళల్లోకూడా పస్తులేనా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కోటగిరిలో మరియమ్మ ఆలయానికి వెండి,5వేలు.రూ: విరాళం

**- కమ్మరి చిన్న గంగాధర్ జ్యోతి దంపతులు.**

తెలంగాణ పత్రిక కోటగిరి నవంబర్1. కోటగిరి మండల కేంద్రంలోని మరియమ్మ ఆలయంలో కమ్మరి చిన్న గంగాధర్ జ్యోతి దంపతులు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి విగ్రహానికి నూతన వస్త్రాలను అలంకరించి వెండి కండ్లు బహుకరించారు.అనంతరం మరియమ్మ ఆలయ కమిటీ సభ్యులకు 5000 రూపాయలను విరాళంగా అందజేశారు. మరియమ్మ ఆలయంలో మొక్కులు తీర్చుకుంటూ ఆలయ అభివృద్ధికి ప్రతి సంవత్సరం మా కుటుంబం తరుపున విరాళం అందజేస్తామని కమ్మరి చిన్న గంగాధర్ తెలిపారు. మరియమ్మ ఆలయ కమిటీ సభ్యులు కమ్మరి చిన్న గంగాధర్ జ్యోతి దంపతులకు, గ్రామ పెద్దలకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తేళ్ల రవికుమార్, భూమయ్య వడ్ల విజయ్, రమేష్, మరియమ్మ ఆలయ కమిటీ సభ్యులు డావులయ్య ఆర్టిసి సాయిలు, కన్నం సాయిలు శ్రీనివాస్ దినేష్



శ్రీకాంత్ లాలయ్య సుధాకర్ గ్రామస్తులు గంగాధర్ యోగేష్ భూమయ్య సంతోష్ నరేందర్,కాలనీవాసులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కిషన్ రెడ్డికి జాతీయ సేవా రత్న అవార్డు

**- అంజలీ మీడియా చైర్మన్ కూచన రాజు వెల్లడి**

జగిత్యాల,నవంబర్ 01(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)అంజలీ మీడియా గ్రూపు ,అందరి టీవీ 10 వ వార్షికోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని కాకతీయ పురస్కారాల పేరిట ఏర్పాటు చేసిన అవార్డుకు జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి ఎంపికయ్యారని అంజలి మీడియా చైర్మన్ కామిశెట్టి రాజు, ఆర్గనైజర్ కూచన నాగజ్యోతిలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న వారిని ఎంపిక చేశామని అందులో మాజీ సర్పంచ్, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి చేస్తున్న సామాజిక సేవలను గుర్తించామని ఆయనతో పాటు జగిత్యాల జిల్లానుండి మరో ఐదుగురు అవార్డులు అందుకొనున్నారని వారు చెప్పారు.జగిత్యాలలో శుక్రవారం రాజు, నాగజ్యోతిలు వివరాలు వెల్లడించారు.జిల్లాలోని బుగ్గారంకు చెందిననక్క రాజు ఆధ్యాత్మిక, విద్య రంగంలో విశిష్ట సేవాలందిస్తున్నందున ఆయనకు కాకతీయ మహానంది అవార్డు,ట్రక్ సింగర్ మాన్యం రవికుమార్,ఆపదలో ఉన్నవారికి రక్త దానాలు చేయిస్తూ,తాను చేస్తున్న చింత సుధీర్, వైద్య రంగంలో విశిష్ట సేవలందిస్తున్న కోరుట్లకు చెందిన గాండ్ల మధురిమ,జగిత్యాలకు చెందిన పడాల మమత, రక్తదానాలు చేయించడంలో ధాతలను ప్రోత్సహిస్తున్న కోరుట్ల గణేష్ లు అవార్డులు తీసుకుంటున్నారని వివరించారు.హన్మంకొండలోని నెరేళ్ల వేణుమాధవ్ ఆడిటోరియంలో నేడు అవార్డులను ప్రముఖులచే ప్రధానం చేయనున్నామని రాజు,నాగజ్యోతిలు వివరించారు.

# భౌతిక కాయమును సందర్శించి నివాళులర్పించిన మాలమహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 1): ఖమ్మం నగరంలోని నాల్గవ డివిజన్ కు చెందిన జంగం వెంకటేశ్వర్లు,పోలేపల్లి మద్రి గడ్డకు చెందిన వృద్ధురాలు గుండమల్ల కాంతమ్మ ఇరువురు శుక్రవారం అనారోగ్యంతో అకాల మరణం చెందారు.ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి శ్రీనివాసరావు మృతుల ఇండ్లకు వెళ్లి వారి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా వారి కుటుంబ సభ్యులకు దాసరి శ్రీనివాస్ సానుభూతి తెలిపి ఓదార్చారు.నివాళు లర్పించిన వారిలో మాలమహానాడు జిల్లా నాయకులు కామా ప్రభాకర్,పాలపటి మిన్నయ్య,కరాటే వేణు,దోమలా అశోక్,జమ్మి వీరబాబు,గుండమల్ల ఆంజనేయులు ఉన్నారు.





# అమరుల త్యాగం అజరామరం

## - పీడిత ప్రజల విముక్తి కి విప్లవోద్యమమే మార్గం

తెలంగాణ పత్రిక: నవంబర్ 1: ఆళ్లపల్లి: మండల కేంద్రంలోని అన్ని అన్ని గ్రామ పంచాయతీలలో న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అనంతరం సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయం లోని అమరుడు కా" పాయం లక్ష్మయ్య స్థూపం దగ్గర ఎర్ర జెండ ఎగురవేసి విప్లవ జోహర్లు అర్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బాణోత్ ఊక్లా మాట్లాడుతూ ఈనెల నవంబర్ 1 తారీఖు నుండి. 9వ తారీకు వరకు జరగబోయే అమరవీరుల సంస్కరణ సభలను విజయవంతం చేయాలని తెలిపారుభూమి, భుక్తి, విముక్తి కై దున్నే వాడికే భూమి నినాదంతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మొదలుకొని నక్సల్బరీ, శ్రీకాకుళం గిరిజన సాయుధ రైతాంగ పోరాటాల్లో వేలాది వీరులు అమరులయ్యారని అంతే కాకుండా కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి చూపిన ప్రతిఘటన పోరు మార్గంలో ముఖ్యంగా గోదావరి లోయ పరివాహక ప్రాంతాల్లో జరుగుతున్న ప్రతిఘటన పోరాటాలలో పోలీసు బూటకపు ఎదురుకాల్పుల్లో కొందరు, అనారోగ్యంతో కొందరు అమరులయ్యారని వారి పోరాటాల ఫలితంగానే నేడు గిరిజన ప్రాంతాలు, పట్టణ ప్రాంతాలు కనీస అభివృద్ధికి నోచుకున్నాయని సుదీర్ఘమైన భూమి సమస్యను పక్కకు నెట్టేందుకు, విప్లవోద్యమన్ని అణిచివేసేందుకు అభివృద్ధి జపంతో పాలకులు



ప్రజలను నేడు పక్కదోవ పట్టిస్తున్నారని తెలిపారు. బ్రాహ్మణీయ హిందుత్వ భావజాలంతో అధికారంలోకి వచ్చిన మోడీ నాయకత్వంలో మతం పేరుతో దేశంలో మతోన్మాద దాడులు పెరిగాయని సూచించారు. దళితుల మీద దాడులు తీవ్రంగా జరుగుతున్నాయని అటవి హక్కుల చట్టం సవరణ పేరుతో అడవి నుండి ఆదివాసులను ఖాళీ చేపిస్తూ అడవి సంపద బహుళ జాతి కంపెనీలకు కట్టపెట్టెదుకు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో పాలకుల కుట్రలను చిత్తు చేస్తూ గోదావరిలోయ ప్రతిఘటన పోరాటం కొనసాగుతుందని దేశంలో ప్రతిఘటన పోరాటాలను ఉదృతం చేస్తూ దోపిడి వర్గాన్ని కూల్చడం



అమరవీరులకు నిజమైన నివాళి అని అందుకని అందరూ కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కొమరం సత్యనారాయణ, జిల్లా నాయకులు బి రాంసింగ్, ఉప్పరబోయిన రాంమూర్తి, గొగ్గెల పాపారావు, సుగుణ నాయకులు కందగట్ల సురేందర్, వీరమల్ల ఉమ, మల్లారెడ్డి, రాంచందర్, భూషణం, కిషన్, బుచ్చిరాజు పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి జె గణేష్, పి.వై.ఎల్ నాయకుడు అర్ సతీష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని ఘనంగా సత్కరించిన జిల్లా కార్యదర్శి కట్ట లచ్చయ్య



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 01) బోయినిపల్లి రాజన్న సిరిసిల్ల జిల్లా మండలం లో ఇటీవలే నూతనంగా నియమితులైన బోయినిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, డైరెక్టర్లు గుడి శేఖర్ రెడ్డి, గంగిపెల్లి లచ్చయ్య, కళ్లపెల్లి సతీష్, మెరుపుల మహేష్, అద్దంకి రమేష్,రోమల అజయ్ లకు శాలువాలతో సత్కారించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదరి కట్ట లచ్చయ్య..ఈ కార్యక్రమంలో బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పులి లక్ష్మి పతి గౌడ్, మాజీ ఎంపీటీసీ ఉయ్యాలా శ్రీనివాస్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నాగుల వంశీ గౌడ్ , మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఐరెడ్డి రాజ్యలక్ష్మి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు కౌడగాని వెంకటేష్ ,మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగుల కానుకయ్య, కట్ట లచ్చయ్య, సంబ లక్ష్మి రాజ్యం, జోగు రవీందర్, పిట్టల రమేష్, జంగ సత్యం,జగిరి శోభన్, ఏనుగుల ప్రశాంత్ , ఎండీ హుస్సేన్, కొలుపుల ప్రవీణ్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుడి శేఖర్ రెడ్డి, గంగిపెల్లి లచ్చయ్య, మెరుపుల మహేష్, అద్దంకి రమేష్, కళ్లపెల్లి సతీష్, రోమల అజయ్, కాంగ్రెస్ నాయకులు ఎండీ నజీర్, పోరెడ్డి మల్లారెడ్డి, కర్ణాకర్, మహిపాల్ రెడ్డి, రాజేందర్, మండల శ్రీనివాస్, ఎండీ రఫీ, శ్రీనివాస్ రెడ్డి, బోయిని మల్లేశం, జలందర్, కమల్ యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు

# అప్పుల బాధతో ఉరి వేసుకుని వ్యక్తి మృతి..



గంభీరావుపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 01: రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన ఆవునురి భాస్కర్ అనే వ్యక్తి అప్పుల బాధతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం ముచ్చర్ల గ్రామానికి చెందిన ఆవునూరు భాస్కర్(28) బతుకుదెరువు కోసం మూడుసార్లు గల్ఫ్ దేశాలు వెళ్లాడు కానీ అక్కడ సరైన పని దొరకకపోవడంతో తిరిగి స్వగ్రామముకు వచ్చి కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు గల్ఫ్ దేశాల కోసం చేసిన అప్పులు ఎలా తీర్చాలో తీవ్ర ఆలోచనకు గురై గురువారం ఉదయం తన పొలం వద్ద చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు అతనికి భార్య కొడుకు కూతురు ఉన్నారు

# నవంబర్ 4న జరిగే మాదిగ ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలి

హన్మకొండ జిల్లా ప్రతినిధి : నవంబర్ 01(తెలంగాణ పత్రిక)హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం లోని ఎర్రగట్టు దేవస్థానం కళ్యాణ మండపంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఎస్పి జిల్లా నాయకులు మేకల రమేష్ మాదిగ అధ్యక్షతన మాదిగ మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా మహాజన సోషలిస్టు పార్టీ ఏమ్మెస్పీ రాష్ట్ర నాయకులు పుట్ట రవి మాదిగ పాల్గొని మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ సారథ్యంలో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ లక్ష్యమే ధ్యేయంగా 30 ఏళ్ల పాటు సుదీర్ఘ పోరాటం చేసి భారతదేశంలోని అత్యున్నతమైన న్యాయస్థానం సుప్రీంకోర్టు ద్వారా ఏడుగురు జడ్జిల ధర్మాసనం తో కూడిన చంద్రచూడ్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేత ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ న్యాయబద్ధమైనదని జడ్జిమెంట్ వెలువడడం జరిగింది ఆగస్టు 1వ తేదీన వచ్చిన జడ్జిమెంట్ ను ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి నిండు అసెంబ్లీ సమావేశంలో నేనే ఈ రాష్ట్రంలో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ అమలు చేస్తానని మాట ఇవ్వడం ఇచ్చారు కానీ కమిటీల పేరా కాలయాపనతో వర్గీకరణ అమలు చేయకుండానే మొన్నటికి మొన్న డీఎస్సీ నియామకాల ఉత్తరువులను ఇవ్వడం జరిగింది అంటే రేవంత్ రెడ్డి మాల సామాజిక వర్గానికి తలవంచి మనం కష్టపడితే తెచ్చుకున్న సుప్రీంకోర్టు ధర్మసనాన్ని పక్కనపెట్టి అమలు చేయకుండా జాప్యం చేయడం వలన జిల్లాలోని మాదిగ మాదిగ ఉప కులాలు మరియు రాజకీయ పార్టీలకు అతీతంగా ఈనెల 4వ తారీఖున జరగబోవు మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి ఉమ్మడి జిల్లాలోని అన్ని పార్టీల మాదిగ రాజకీయ నాయకులు మరియు మేధావులు డాక్టర్స్ లాయర్స్ నిరుద్యోగులు కవులు కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని వర్గీకరణ అమలు చేయించడంలో మాదిగలంత మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశం లో బిజెపి పార్టీ జిల్లా నాయకులు తాళ్ల రమేష్ మాదిగ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు బోడ యుగంధర్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జన్ను రవీందర్ మాదిగ, కాంట్రాక్టర్ బొక్క కుమార్ మాదిగ , ఏమ్మెస్పి జాతీయ నాయకులు ఆరెపెల్లి పవన్ మాదిగ , టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుల సంఘాల విక్టర్ బాబు మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు రాజారపు బిక్షపతి మాదిగ, మాదిగ జర్నలిస్టు ఫోరం మండల అధ్యక్షులు సందెల రాజు మాదిగ, కారోబార్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాతర సదానందం మాదిగ, మాజీ సర్పంచ్ ఆకారపు లింగస్వామి మాదిగ, టిఆర్ఎస్ పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు ఇమ్మడి రాజేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు రేణు కుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బొక్క సాంబరాజు మాదిగ ఎంఎస్పి మండల



నాయకులు నమిండ్ల సూర్యం మాదిగ, దేవన్నపేట ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు నందిపాక అరవింద్ మాదిగ అనంతసాగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామంచ ఐలయ్య మాదిగ నాగారం గ్రామ నాయకులు మేకల రమేష్ మాదిగ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పుల్ల జార్జి మాదిగ టిఆర్ఎస్ నాయకులు గిన్నారపు రవీందర్ మాదిగ ముచ్చర్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టెడ భరత్ మాదిగ ఏమ్మిస్పి నాయకులు మంద వీరస్వామి మాదిగ ఇమ్మడి ఎల్ల స్వామి మాదిగ జన్ను కిషన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు...

## - ఏజెన్సీ చట్టాలను నిర్వీర్యం చేస్తున్న అధికారులని వెంటనే సస్పెండ్ చేయాలి...ములుగు జిల్లా అధ్యక్షులు రేగ గణేష్

## - అక్రమ నిర్మాణాల పై ప్రాజెక్ట్ అధికారి పీవో స్పందించాలి...

వెంకటాపురం( తెలంగాణ పత్రిక) నవంబర్ 1 ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని శుక్రవారం ఆర్ఎంబి విశ్రాంతి భవనం ఆవరణలో గొండ్వాన సంక్షేమ పరిషత్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్ అధ్యక్షతన ములుగు జిల్లా అధ్యక్షులు రేగా గణేష్ పాల్గొని మాట్లాడుతూ.వెంకటాపురం మండల కేంద్రంలో రోజురోజుకు అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా వలస గిరిజనేతరులు చేపడుతున్నా. పంచాయతీ,రెవిన్యూ అధికారులు పట్టించకోవడం లేదని అన్నారు.మైదాన ప్రాంతం నుండి వలస వచ్చిన గిరిజనేతరుడైన అను వ్యక్తి సర్వే నెంబర్ 68 ప్రభుత్వ భూమిలో 10 సెంట్ల భూమిని ఆక్రమించి అక్రమంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు చేస్తున్న పంచాయతీ అధికారులు కానీ , రెవెన్యూ అధికారులు కానీ చోద్యం చూస్తున్నారు తప్ప చట్టాన్ని ఉల్లగించిన గిరిజనేతరుడు పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. గతంలో పంచాయతీ కార్యదర్శి వివరణ కోరగా మా దగ్గర నుండి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని చెప్పి కాగితం పూర్వకంగా ఒక లెటర్ కాపీ ఇచ్చారు కానీ,అదే వ్యక్తి దర్జాగా బహుళ నిర్మాణాలు చేపడుతుంటే చోద్యం చూస్తున్నారు తప్ప వారిని అడ్డుకునే ప్రయత్నం మాత్రం చేయలేదని మండిపడ్డారు. అంతేకాకుండా పంచాయతీ ఆదాయానికి గండి కొడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతుడటం గమనార్హం. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా చేపడుతున్నా పంచాయతీ, రెవెన్యూ అధికారులు కన్నెత్తి చూడకపోవడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు.ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70 చట్టం, పీసా చట్టం అమలులో ఉన్నప్పటికీ ఈ చట్టాలను అతిక్రమించి కొందరు అక్రమార్కులు ఏజెన్సీ చట్టాలకు తూట్లు పొడుస్తున్నారనే విమర్శనాలు బలంగా వినిపిస్తున్నాయని అన్నారు.గిరిజన హక్కులు, చట్టాలు అమలు చేయావలసిన ప్రభుత్వ అధికారులే గిరిజనేతరులకు కొమ్ముకాస్తే చట్టాని రక్షించేది ఎవరని విమర్శిచారు.గిరిజనులు రోజువారి జీవనాధారం కోసం చిన్నపాటి రేకులు, షెడ్డులు నిర్మించి వారిపై మాత్రం అధికారులు ఆగమేఘాలపై వచ్చి ఆ షెడ్డులను తొలగిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు,అదే గిరిజనేతరులు బహుళ అంతస్తులు, శాశ్వత నివాస



గృహాలు,వ్యాపార కోసం నిర్మాణం చేస్తుంటే మాత్రం అధికారులు చూసి చూడనట్టు వ్యహరిస్తున్నార మండిపడ్డారు.అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై ఎల్టిఆర్ కేసు నమోదు చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని. అలాగే చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ఏజెన్సీ చట్టాలకు వ్యతిరేకంగా నడుచుకున్న అధికారులని వెంటనే సస్పెండ్ చేయాలి,గొండ్వాన సంక్షేమ పరిషత్ డిమాండ్ చేస్తుంది.లేని పక్షంలో కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహేష్ శ్రీను తదితరులు ఉన్నారు,

# అంగడి స్థలంలో వాటర్ ట్యాంక్ కట్టడాన్ని నిలిపివేయాలి

తుంగతుర్తి: నవంబర్ 1. ( తెలంగాణ పత్రిక ) ప్రతినిధి: జిఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య తిరుమలగిరి పర్యటించిన అనంతరం వారు మాట్లాడుతూ, ప్లానింగ్ లేని మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆగమైతున్న అంగడి స్థలం అంగడి స్థలంలో ఇంతకు ముందు మిషన్ భగీరథ నీల ట్యాంకి కట్టడమే చానా బాధాకరం మళ్లీ అదే స్థలములో రెండవ నీళ్ళ ట్యాంక్ కట్టి రానున్న భవిష్యత్తులో అభివృద్ధికి ఉపయోగపడే స్థలాన్ని నీళ్ల ట్యాంకులు కట్టి ఆ స్థలాన్ని ఏమిటికి పనికిరాకుండా చేయడం కోసం



అధికారులు ప్రజా ప్రతినిధులు ప్లాన్ చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంగడి స్థలము చిన్నగా ఉన్నందున మేకల సంతను ప్రస్తుతం మున్సిపల్ ఆఫీస్ నిర్మాణం జరిగే స్థలంలో గొర్రెల మేకల సంతను పెట్టడం జరిగింది. ఇంత తెలిసిన మున్సిపల్ అధికారులు మళ్లీ అదే అంగడి సంతలో రెండవ ట్యాంక్ నిర్మాణం చేయడం లో ఆంతర్యం ఏమిటి అని ప్రజలందరూ ఆందోళన చెందుతున్న సందర్భంలో ప్రజా వైద్యశాల తిరుమలగిరి నందు హరితహారం మొక్కలు నాటి కాంపౌండ్ వాల్ తిసి ప్రస్తుతం ఇప్పుడు అంతా విశాలమైన స్థలంలో వాటర్ ట్యాంక్ కట్టి ఆ స్థలాన్ని వేస్ట్ చేయడం చాలా బాధాకరమైన విషయం, అట్టి స్థలము ప్రజా వైద్యశాల భవిష్యత్తులో 50 పడకల ఆసుపత్రి చేయాలంటే ఈ స్థలాన్ని ఉపయోగించుకోవచ్చు కానీ అక్కడ ట్యాంక్ కట్టడం వల్ల భవిష్యత్తులో 50 పడకల ఆసుపత్రి కట్టడానికి స్థలం సరిపోదు. ఇదంతా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ప్రకారం అభివృద్ధి చేయడం లేదని దీనివల్ల భవిష్యత్తులో ప్రభుత్వ స్థలం దొరకక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తుందని వారు ఈ సందర్భంగా అధికారులకు గుర్తు చేశారు. తిరుమలగిరి వ్యాపార కేంద్రంగా దిన దిన అభివృద్ధి చెందటానికి తిరుమలగిరి కి వాయుపట్టు వ్యవసాయ మార్కెట్ వ్యవసాయ మార్కెట్లో ప్రస్తుతం దాంట్లో ఫ్రూట్స్ మార్కెట్ నిర్మాణం చేయడం ఎంతవరకు కరెక్ట్ అని వారి సందర్భంగా ప్రశ్నించడం జరిగింది. వ్యవసాయ మార్కెట్లో మంచి సీజన్లో ధాన్యం వస్తే రైతులు ఆ స్థలం సరిపోక ఒకపక్క ఇబ్బందులు పడుతూ ట్రాక్టర్ల మీదనే దాన్ని ఉంచి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వారు గుర్తుకు చేశారు. మున్సిపల్ అధికారులు అయినా కూడా ప్రజాప్రతినిధులు ఆ స్థలములో ఫుడ్ మార్కెట్ కట్టి అసలు మార్కెట్ స్థలం కూడా చిన్నదిగా అయితే మార్కెట్ యార్డ్ కి ఇబ్బందులు తప్పవని వారు హెచ్చరించారు. ఇది కూడా ప్రజలు ఆలోచించవలసి ఉన్నది తిరుమలగిరిలో మిషన్ భగీరథ నీళ్ల ట్యాంకులు కట్టడానికి అనేకమైన స్థలము ఉంది. తిరుమలగిరిలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు సరైన టౌన్ ప్లానింగ్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అంతేకానీ ప్లానింగ్ లేకుండా మున్సిపాలిటీ స్థలాలు వృధా చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగించే ప్రయత్నాలు మానుకోకపోతే మున్సిపాలిటీలో ఉన్న ప్రజలందరినీ కలుపుకొని ఈ సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు అధికారులను హెచ్చరించారు.

# స్వచ్ఛ హుస్నాబాద్ కు ప్రజలు సహకరించాలి

## - మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న

హుస్నాబాద్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 01 (తెలంగాణ పత్రిక):హుస్నాబాద్ పట్టణాన్ని స్వచ్ఛ హుస్నాబాద్ గాకొనసాగించేందుకు, ప్రజలు సహకరించి తమ తోడ్పాటును, అందించాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న కోరారు. శుక్రవారం స్వచ్ దివాలి-శుభ్ దివాలి కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 20 వ వార్డ్ ప్రజల భాగస్వామ్యంతో శివాజీ నగర్, రైతు బజార్ వద్ద బాణాసంచాకు సంబంధించిన చెత్తను (హానికరమైన చెత్త) సేకరించి పురపాలక సంఘం స్వచ్ఛ ఆటోకు అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఏడాదితో పోలిస్తే ఈసంవత్సరం పట్టణ ప్రజలు బాణసంచాను తక్కువగా వినియోగించి వాయు, ధ్వని కాలుష్యాన్ని నివారించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేశారని సంతోషం వ్యక్తం



చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ అయిలేని అనిత, స్థానిక కౌన్సిలర్ వాల సుప్రజ, కో ఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్ రెడ్డి, ఎండి. అయూబ్ తోపాటు పర్యావరణ అధికారి రవికుమార్, జవాన్లు సారయ్య, ప్రభాకర్, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్థిక సామాజిక స్థితిగతులపై సర్వే,కు సహకరించండి

తెలంగాణ పత్రిక ప్రతినిధి2 నవంబర్ మహబూబ్నగర్ జిల్లా. ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రజలకు సంబంధించి సామాజిక,ఆర్థిక,విద్య,కుల, రాజకీయ స్థితిగతుల పరమైన సర్వే"నిన్నటి నుండి1 నవంబర్ 18 తారీకు వరకు వరకు నిర్వహించవలసియున్నది. ఇందులో భాగంగా,నిన్నటి నుండి నవంబర్ 1 నుండి 18 వరకు సర్వే అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి యజమానుల వివరాలు సేకరించి, సర్వే చేసిన ప్రతీ ఇంటికి యజమాని వివరాలతో కూడిన స్టిక్కర్ అతికిస్థారు. సర్వే పూర్తి చేయువరకు స్టిక్కర్ను తీసివేయకూడదని తెలియజేసారు.

# మహిళల, పిల్లల రక్షణకు పెద్దపీట వేయాలి

**- గంజాయి ఇతర మత్తుపదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలి**
**- సమాచార వ్యవస్థను మెరుగుపరుచుకోవాలి**
**- నీతి, నిజాయితీగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలి**
**- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ**



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 01 (తెలంగాణ పత్రిక):** మహిళల, పిల్లల రక్షణకు పెద్దపీట వేయాలని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ అన్నారు. జిల్లాలోని హుస్నాబాద్ డివిజన్ పోలీస్ అధికారులతో కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి అధికారి నీతి నిజాయితీగా విధులు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విసబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని, ప్రతిరోజు ఉదయం, సాయంత్రం అలాగే సంతలు జరిగే రోజున తప్పకుండా యూనిఫాంలో ప్రజలకు కనబడాలన్నారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని, హుస్నాబాద్ పట్టణం, చేర్యాల పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళల, పిల్లల రక్షణకు షీ టీమ్స్ ప్రోగ్రాంలో అధికారులు తప్పకుండా పాల్గొని అవగాహన కల్పించాలని తెలిపారు. విపిఓ వ్యవస్థను మెరుగుపరచాలి.. వారంలో మూడు నాలుగు సార్లు గ్రామాలను సందర్శించే విధంగా ప్లాన్ ఆఫ్ యాక్షన్ రెడీ చేసుకోవాలని సూచించారు. బెల్ట్ షాపులపై నిఘా పెంచాలని.. పోక్సో, క్రైమ్, అగ్రిస్ట్, ఉమెన్ కేసులలో సత్వరమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్లో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రతిరోజు మానిటర్ చేసి పనిచేయని సీసీ కెమెరాలు వారం రోజులలో రిపేర్ చేయించాలని సూచించారు. సిసిటిఎన్ఎస్ లో ఏ రోజు డాటా ఆరోజు అప్లోడ్ చేయాలని.. పెండింగ్ పెట్టవద్దని సూచించారు. తరచుగా బెల్ట్ షాప్ నిర్వహించే వారిని బైండోవర్ చేయాలని సూచించారు. నేరాలు, రోడ్డు ప్రమాదాలు, జరుగు ప్రదేశాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వాటిపై నిఘా పెట్టి సమూలంగా నిర్మూలించాలని సూచించారు. బ్లాక్ స్పాట్స్, హాట్ స్పాట్లను తరచుగా సందర్శించాలని తెలిపారు. నిజాయితీగా విధులు నిర్వహించని అధికారులపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ ఎసిపి సతీష్, హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, చేర్యాల సిఐ శ్రీను, ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్, శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్ఐలు మహేష్, రాజు, విజయ్ భాస్కర్, షేక్ మహబూబ్, తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డ ప్రసాద్ ను పరామర్శించిన మంత్రి తుమ్మల



**అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 1, (తెలంగాణ పత్రిక)**మండల పరిధిలోని శ్రీరాంపురం గ్రామానికి చెందిన మంత్రి తుమ్మల ముఖ్య అనుచరుడు దొడ్డ ప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో హైదరాబాదులోని బంజారాహిల్స్ స్టార్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బంజారాహిల్స్ లోని స్టార్ హాస్పిటల్ కి వెళ్లి చికిత్స పొందుతున్న దొడ్డ ప్రసాద్ ను పరామర్శించారు. ఈ దిశలోనే అధైర్య పడద్దని ధైర్యంగా ఉండాలని సూచించారు. అనంతరం వైద్యులను వివరాలు అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

## మున్సిపల్ కమిషనర్ కు వీడుకోలు పలికిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 1. తెలంగాణ పత్రిక** కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ గా పనిచేసినా సుజాతా బదిలీపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మున్సిపాలిటీకి వెళ్తున్న సందర్భాంగా శుక్రవారం కమిషనర్ కు కామారెడ్డి బిఆర్ఎస్ కౌన్సిలర్లు వీడ్కోలు పలుకుతూ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు హఫీజ్ బేగ్, నజీరోద్దీన్, పిట్ల వేణుగోపాల్, గెరిగంటి స్వప్న లక్ష్మినారాయణ తదితరులున్నారు.

## రహదారులను అనుసంధానం చేయడంలో వంతెనలు పాత్ర కీలకం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 01 (తెలంగాణ పత్రిక):-జిల్లా అభివృద్ధిలో భాగంగా రహదారులను అనుసంధానం చేయడంలో వంతెనల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలో వంతెనల నిర్మాణానికి మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్సాగర్ రావుతో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధిలో భాగంగా మారుమూల ప్రాంతాలను కలుపే రహదారులను అనుసంధానం చేయడంలో వంతెనల పాత్ర కీలకమైనదని, హాజీపూర్ మండలంలో ప్రజల సౌకర్యార్థం వంతెనల నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని ముల్కల గ్రామంలో ఎన్ హెచ్ 63 నుండి ర్యాలీ ప్రాజెక్టు వరకు వాగొడ్డుపల్లి మీదుగా 2 కోట్ల రూపాయలు సిఆర్ఆర్ 2024-25 నిధులతో లో-లెవల్ వంతెన నిర్మాణం, దొనబండ గ్రామంలో ఆర్ బి రోడ్ నుండి పెద్దంపేట రహదారిపై 2.25 కిలోమీటర్ల వద్ద 1 కోటి 60 లక్షల రూపాయలు సిఆర్ఆర్. నిధులతో హై-లెవల్ వంతెన నిర్మాణం, బుద్దిపెల్లి గ్రామంలో దొనబండ ఆర్ అండ్ బి రోడ్ నుండి పెద్దంపేట రహదారిపై 4.70 కిలోమీటర్ల వద్ద 75 లక్షల రూపాయలు సిఆర్ఆర్ నిధులతో హై-లెవల్ వంతెన నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. రహదారులు, వంతెనల ద్వారా మారుమూల గ్రామాలను మండల, జిల్లా కేంద్రాలను కలుపుతూ వ్యవసాయ, వాణిజ్య, వ్యాపార, విద్య, వైద్య సేవలు మరింత వేగంగా అందుతాయని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కేంద్రానికి రహదారులను అనుసంధానం చేస్తూ నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లా అభివృద్ధికి అధికార యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో 24 జూదం కేసులు నమోదు

**- 148 జూదరుల అరెస్టులు**
**- 5,48,440/-రుపాయాలు రికవరీ,**
**- 46 మొబైల్స్ స్వాధీనం**
**- జూదం స్థావరాలపై కొనసాగుతున్న దాడులు**
**- జిల్లా ఎస్పీ సింధు శర్మ వెల్లడి**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 1. తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా దీపావళి సందర్భంగా జూదం కేసు నమోదు అయినట్లు 148 మందిని జూదంలో అరెస్టు చేసినట్లు ఎస్పీ సింధు శర్మ శుక్రవారం తెలిపారు. జూదం స్థావరలపై దాడులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఎస్పీ సింధు శర్మ తెలిపిన ప్రకారందీపావళి పర్వదినం సందర్భంగా గత మూడు రోజులుగా జూదం పై పోలీసులు నిఘా పెట్టి 24 కేసులు 148 మందిపై కేసులు నమోదు చేసినట్లు, పేకాట స్థావరాలపై దాడులు ఇస్తున్నట్లు,గత మూడు రోజులలో 5,48,440 /- రూపాయాల నగదు, 46 మొబైల్స్ స్వాధీనం చేసినట్లు తెలిపారు. జిల్లాలోని ఎవివిధ పోలీస్ స్టేషన్ల పరిదిలో పేకాట ఆడిన పలువురు పై కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ, గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో , బహిరంగ ప్రదేశంలో పేకాట, జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే కామారెడ్డి టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712686109, 8712686133 సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు, 100 డైల్ లకు సమాచారం అందించాలని సూచించారు.

## ప్రారంభమైన ఇంటింటి సర్వే...

**ఇంటింటి సర్వేలో భాగంగా స్టిక్కర్ల అంటివేత...**
**13వ వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్**



**కోరుట్ల తెలంగాణ పత్రిక నవంబర్** 1.కోరుట్ల పట్టణ 13వ వార్డులో స్థానిక వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేలో భాగంగా ఈరోజు ఇంటింటికి తిరుగుతూ స్టిక్కర్లను అతికించడం జరిగింది ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఇంటింటి సర్వేలో భాగంగా శుక్రవారం స్టిక్కర్లు అంటి వేయడం జరుగుతుందన్నారు కావున ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈకార్యక్రమంలో స్థానిక అవార్డు కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్ తో పాటు ఆర్డీవో ఎల్ జీవాకర్ రెడ్డి తహసీల్దార్ ఇట్యాల కిషన్ మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆర్ఐ రాజేందర్ వార్డు సూపర్వైజర్ టిపిఎస్ ప్రవీణ్ కుమార్ వార్డు ఆఫీసర్ జగ్గల్ల రమేష్ ఆర్పి వనిత వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## బైక్ లో పెట్రోల్ కు బదులు డీజిల్ పోసిన వర్కర్లు

**-బైకులు పాడైపోతే బాధలు ఎవరు ?**
**-ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 1. తెలంగాణ పత్రిక**కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల రోడ్డు ధర్మ కాంట ప్రక్కనగల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ లో కస్టమర్లకు పెట్రోల్ బదులు డీజిల్ పోసి బైకులను సర్వనాశనం చేస్తున్నారు. తూనికాల కొలతల అధికారులు తనకీలు లేకపోవడం ద్వారానే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. కస్టమర్లకు పెట్రోల్ బదులు డీజిల్ పోసి మళ్ళీ తీసేస్తామని చెప్పి , గంటల తరబడి పెట్రోల్ బంకులోనే ఉంచుతున్నారు, పెట్రోల్ బంక్ మేనేజర్ పర్వతం రమణ ను అడుగుతే కావాలని చేస్తారని బదులు చెప్తున్నారు. దీనిపైన వెంటనే అధికారులు స్పందించి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్లో పెట్రోల్ బదులు బైకులలో డీజిల్ పోస్తున్న పోసి బైక్లను సర్వనాశనం చేస్తున్న బంకును సీజ్ చేయాలని కస్టమర్లు కోరుతున్నారు.అర్జెంటుగా పెట్రోల్ అవసరముందని కస్టమర్లు బంక్ కు వెళ్తే కస్టమర్లకు పెట్రోల్ కు బదులు డీజిల్ పోసి మళ్లీ తీసివేస్తామని చెప్పి గంటల తరబడి ఇబ్బంది పెడుతున్నటువంటి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకును వెంటనే అధికారులు స్పందించి కస్టమర్లకు న్యాయం చేయాలని కోరుతున్నారు. తెలిసినవారు కస్టమర్ ఉంటే పర్వాలేదు కానీ తెలియని వారు కస్టమర్ ఉంటే ఎవరికి చెప్పుకుంటారు. అవగాహన లేని వ్యక్తులకు పెట్రోల్ డీజిల్ బంకులకు పర్మిషన్ ఇవ్వడంతో ఇలాంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి.

## జిల్లా గ్రంథాలయం ఛైర్మన్ ను సన్మానించిన భూత్ కమిటీ సభ్యులు



**హుజూర్ నగర్. నవంబర్ 1( తెలంగాణ పత్రిక):** కోదాడ పట్టణానికి చెందిన సీనియర్ నాయకుడు , ఉత్తంకుమార్ రెడ్డి ప్రియ శిష్యుడు అయిన వంగవీటి రామారావు గ్రంథాలయ చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వారి నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేసి భవిష్యత్తులో మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ.. హుజూర్నగర్ గ్రంథాలయాన్ని ప్రత్యేక చొరచూపి గ్రంథాలయం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా హుజుర్నగర్ కన్వీనర్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు ,మున్సిపల్ కౌన్సిలర్ కస్తాల శ్రవణ్ కుమార్, ఐఎన్టిసి మండల అధ్యక్షులు మేళ్లచెరువు ముక్కంటి ,పట్టణ ప్రధాన కార్యదర్శి ఎడవల్లి వీరబాబు, మాజీ యూత్ కాంగ్రెస్ మాజీ యూత్ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి కస్తాల రవీందర్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు కస్తాల సైదులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ రాజ్యంలో ఇంటివాసాలు లెక్కపెట్టే దొంగలు ఎందుకు..!?

**ఇందిరమ్మ కమిటీలోకి బీఆర్ఎస్ దొంగలు**




నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్-1-తెలంగాణ పత్రిక:- ఇందిరమ్మ రాజ్యంలోకి మళ్లీ దొంగల ముఠా అడుగుపెట్టేందుకు తయారైందని అలాంటివారిని ఇప్పుడే కట్టడి చేయకపోతే రానున్న రోజుల్లో పార్టీకి పెనుముప్పుగా మారి వారి ఆగడాలకు అడ్డుకట్ట వేయలేని పరిస్థితుల్లోకి వెళ్లిపోతామని అందుకు ఆయా జిల్లాల డిసిసి అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జి లతోపాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అలాంటివారిని అడ్డుకోవాలని కోరుతూ బోథ్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి ఆదిలాబాద్ ఇన్చార్జి మంత్రి సీతక్కకి బహిరంగ లేక రాస్తున్నట్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. వారు పోస్ట్ చేసిన బహిరంగ లేక ఉన్నది ఉన్నట్టుగా "తెలంగాణ పత్రిక" మీకోసం అందిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, రాష్ట్ర ప్రభుత్వం పేదవాడి సొంతింటి కలను నిజం చేయడానికి, ఆత్మగౌరవంతో జీవించడానికి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియకు ఇందిరమ్మ కమిటీలలో స్థానిక బీఆర్ఎస్ శాసనసభ్యులు అధికారులను ఒత్తిడి పెడుతూ గతంలో రెండు పడకల ఇల్లు గదుల నిర్మాణంలో లబ్ధిదారుల దగ్గర నుంచి లక్షలు వసూలు చేసిన వారిని ఇందిరమ్మ కమిటీలోకి తిరిగి తీసుకువచ్చి పేదవాడి బతుకును మళ్లీ ఆగం చేయడానికి వస్తున్న బీఆర్ఎస్ దొంగలను కట్టడి చేయవలసిందిగా జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క గారికి, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంతన్న గారికి విజ్ఞప్తి.. మీ బోథ్ నియోజకవర్గం ప్రజలుకాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు అని అందులో ఉంది.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి



కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 1( తెలంగాణ పత్రిక)రేకుల తండా లో బుధవారం రోజు బానోత్ బాలు తల్లి మరణించిగా శుక్రవారం విషయం తెలుసుకొని వారి కుటుంబాని పరామర్శించిన ధనసరి పి ఏ సి ఎస్ డైరెక్టర్,సర్పంచ్ కొండ్రెడ్డి శ్రీవాణి రవీందర్ రెడ్డి అలాగే వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండదండలుగా ఉంటానని భరోసాని ఇచ్చారు ఈ కార్యక్రమంలో తండావాసులు పాల్గొన్నారు.

## ఘనంగా దీపావళి వేడుకలు



**ఆదిభట్ల నవంబర్ 01 (తెలంగాణ పత్రిక):**-ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి స్వగృహంలో దీపావళి వేడుకలు శుక్రవారం రోజు ఘనంగా నిర్వహించారు.దీపావళి పండుగ సందర్భంగా ప్రత్యేకంగా బొమ్మల కొలువును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి దీపావళి పండుగను పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, పాడిపంటలతో,అష్టైశ్వర్యాలతో, సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు.ఈ యొక్క కార్యక్రమంలో మంచాల మండల మాజీ జెడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి,మర్రి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన ప్రతి గింజలు కొనుగోలు చేస్తాం

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



**తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 01**:సరైన తేమశాతంతో రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చినట్లయితే వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి తరలించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. లారీలు ,హమాలీలు, ఇతర సమస్యల కారణంగా రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. మద్దతు ధర పొందేందుకు, అలాగే తేమ కారణంగా కొనుగోలు కేంద్రాల వద్ద వేచి ఉండకుండా ఉండేందుకుగాను, ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఆమె రైతులతోకోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ జిల్లాలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. ముందుగా ఆమె కట్టంగూరులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. శాలిగౌరారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని, నకిరేకల్ మండలం చెన్నాళగడ్డ , నల్గొండ సమీపంలోని ఆర్జలబావి వద్ద ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. కట్టంగూరు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద లారీల సమస్య ఉందని నిర్వాహకులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, తక్షణమే అవసరమైన లారీలను ఏర్పాటు చేయాలని జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిని ఆమె ఆదేశించారు. 17% లోపుగా తేమతో ధాన్యాన్ని రైతులు తీసుకు వచ్చినట్లయితే కొనుగోలు కేంద్రాలలో ఎట్టి పరిస్థితులలో ఉంచకుండా తక్షణమే కొనుగోలు చేసి పంపించాలని నిర్వాహకులను ఆదేశించారు. శాలిగౌరారం మార్కెట్ యార్డ్ లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో పండగ కారణంగా హమాలీలు లేరని తెలుసుకొని జిల్లా స్థాయి నుండి ఆదేశాలు లేకుండా కొనుగోలు కేంద్రం స్థాయిలో నిర్ణయాలు తీసుకోవద్దని, తక్షణమే హమాలీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని తరలించాలని ఆదేశించారు .నకిరేకల్ మండలం చెన్నాళగడ్డ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎక్కువ తేమతో ధాన్యాన్ని రైతులు తీసుకురాగా, దానిని గమనించిన జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, ఈ విషయంలో కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో పాటు, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం ధాన్యానికి ప్రకటించిన మద్దతు ధర వచ్చేందుకు రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకురావడంతో పాటు, శుభ్రంగా ఉండేలా తీసుకురావాలని, కొనుగోలు కేంద్రం వద్ద వచ్చి ధాన్యాన్ని ఆరబెట్టుకోకుండా వారి పంట పొలాల వద్ద, లేదా ఇళ్ల వద్ద ధాన్యాన్ని ఆరబెట్టుకుని తీసుకొచ్చే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఆర్జాల బావి ధాన్యం కొనుగోలు కేంద్రంలో పండగ ,హమాలీల సమస్య తదితర కారణాలతో ధాన్యం కొనుగోలు నెమ్మదిగా సాగుతూ ఉండడం గమనించిన జిల్లా కలెక్టర్ ఆర్జాలబావి కొనుగోలు కేంద్రంలో 16 వేల క్వింటాళ్ల ధాన్యం ఉందని తెలుసుకొని రోజుకు 4000 క్వింటాళ్ల చొప్పున ధాన్యాన్ని కొని తరలించే విధంగా స్థానిక ఆర్డీఓ అక్కడే ఉండి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సరైన తేమశాతంతో రైతులు కొనుగోలు కేంద్రాలకు వస్తే కొనుగోలు కేంద్రాల వద్ద వారు వేచి ఉండాల్సిన అవసరం లేదని, అలాగే ఎట్టి పరిస్థితుల్లో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో ఉంచవద్దని వెంటనే పంపించాలని నిర్వాహకులతో చెప్పారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, అవసరమైన సౌకర్యాలతో పాటు లారీలను, హమాలీలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. రైతులు ధాన్యం అమ్మే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఆయా కేంద్రాల వారిగా తగు ఆదేశాలను జారీ చేస్తామని చెప్పారు. ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 9963407064 నంబర్ కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని ఆమె స్పష్టం చేశారు. జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ జిల్లా సహకార శాఖ అధికారి పత్యా నాయక్ ,తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# సిరివెన్నెల రాష్ట్రస్థాయి

## కళా ఉత్సవ్ కు ఎంపిక పట్ల హర్షం



**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ నవంబర్01**బీ మిర్యాలగూడ పట్టణానికి చెందిన సిరి వెన్నెల శాస్త్రీయ నృత్య విభాగంలో జిల్లా స్థాయి కళా కల ఉత్సవ్ కు ఎంపికై శుక్రవారం హైదరాబాద్ సిసిఆర్టి క్యాంపస్ హైదరాబాద్ రాష్ట్రస్థాయిలో జరుగుతున్న కళా ఉత్సవ్ 2024 పోటీల్లో పాల్గొంటున్న సందర్భంగా డాన్స్ మాస్టర్ రాము మాట్లాడుతూ చిన్నప్పటి నుండి సిరివెన్నెలకు శాస్త్రీయ నృత్యం లో మెలికలు ఉండడంతో తల్లిదండ్రులు చిన్నప్పటి నుండి నా దగ్గర శిక్షణ తీసుకుంటూ ఈరోజు రాష్ట్రస్థాయికి ఎంపిక కావటం చాలా సంతోషకరంగా ఉందన్నారు. సిరివెన్నెల ఎస్. పి.ఆర్ పాఠశాలలో 9వ తరగతి చదువుతూ ఇటు నృత్యం పై మక్కువ పెంచుకొని ఇంకా ఎన్నో అవార్డులు సాధించాలన్నారు.

# కులగణన పై నేడు సమావేశం

## అన్ని కులాల వారు పాల్గొని అభిప్రాయాలను తెలపాలని విజ్ఞప్తి



**నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్-1-తెలంగాణ పత్రిక:-** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈనెల ఆరవ తేదీ నుంచి కుల గణన చేపట్టనుందని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. ఈ నేపథ్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలోని మంజులాపూర్ రోడ్ మారుతి ఇన్ హాల్లో నేడు కుల గణనపై మేధావుల సమావేశం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు శుక్రవారం తెలిపారు. జిల్లాలోని అన్ని కులాల నుండి ప్రతినిధులు హాజరు కావాలని కోరారు. కుల గణన అంశాన్ని అత్యంత ప్రాధాన్యతగా భావించి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టి, అభిప్రాయాలను తెలియజేస్తు విజయవంతం చేయాలని కోరారు.

# చేనేత చిరు వ్యాపారిపై బట్టల దుకాణ యజమాని దాడి

## మూడు సం.ల నుండి వస్త్రవ్యాపారికి డబ్బులకోసం తిప్పించుకున్న వైనం అడిగితే దాడికి దిగి దిక్కున్నచోట చెప్పుకోమని బెదిరింపు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్-1-తెలంగాణ పత్రిక:-** తాను ఇచ్చిన వస్త్రాలకు బదులుగా చెల్లించే డబ్బులు ఇవ్వాలని కోరితే తనపై దాడి చేశారని ఇది ఎంత మటుకు సబబు అంటూ నిర్మల్ జిల్లా దిలావార్పూర్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి తన గోడును వెల్లబోసుకున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్షకుర్తి గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు తన వ్యాపారాన్ని కొనసాగిస్తూ జీవనం సాగిస్తున్నాడు. చేనేత కార్మికుడు అయినందువల్ల ఆ వ్యాపారి చుట్టుపక్క జిల్లాలైన నిజామాబాద్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలలో వస్త్ర దుకాణాలలో తనకు చెందిన చేనేత వస్త్రాలను అమ్ముతుంటాడు. అలా నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండల కేంద్రంలోని కలీం బట్టల దుకాణం లో గత మూడు సంవత్సరాల నుండి తన వద్ద ఉన్న చేనేత వస్త్రాలను ఇచ్చి డబ్బులు తీసుకునేవాడు కానీ చాలా రోజుల నుండి దాదాపు రెండున్నర సంవత్సరాల నుండి దిలావర్పూర్ మండల కేంద్రానికి చెందిన కలీం బట్టల దుకాణం యజమాని డబ్బులు ఇవ్వకుండా రేపు మాపు అంటూ వేధించడంతో మంగళవారం చిరు వ్యాపారి గట్టిగా నిలదీసి అడగడంతో యజమాని మరియు అతని కొడుకు కలిసి ఆ వ్యాపారిపై దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నిజానికి ఆ చిరు వ్యాపారి సురేందర్ తనకున్న చిన్నపాటి ఆటోలో చేనేత వస్త్రాలను తీసుకువచ్చి ఆయా బట్టల దుకాణాలలో అముతుంటాడు అలా దిలావర్పూర్ మండల కేంద్రంలో సైతం కలీం బట్టల దుకాణంలో ఇచ్చాడు అంతవరకు బాగానే ఉన్నప్పటికీ గత మూడు సంవత్సరాల నుండి డబ్బులు ఇవ్వకపోవడంతో అడిగినందుకు దాడి చేశారని తన గోడు తెలంగాణ పత్రిక తో వెళ్లబోసుకున్నాడు మంగళవారం రాత్రి దాడి చేసినప్పుడు తనకు బలమైన గాయాలయ్యాయని ఆ నొప్పితో పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేశానని చెప్పుకొచ్చాడు. దాంతో ఫిర్యాదు అందుకున్న దిలవారిపూరు ఎస్సై నిందితులపై కేసు నమోదు చేసుకుని విచారణ కొనసాగిస్తున్నారని బాధితుడు తెలిపాడు చిరు వ్యాపారులమైన మాపై ఇలాంటిది దాడులు చేస్తుంటే ఇంకెలా బతికేది అంటూ తన బాధను కన్నీళ్లతో కానరాకుండా తెలంగాణ పత్రిక నిర్మల్ జిల్లా ప్రతినిధితో ఫోన్లో మాట్లాడారు.




# ఎరువులను ఈపాస్ మిషన్ ద్వారానే అమ్మకాలు జరపాలి

## జిల్లా డివిజన్ సహాయ వ్యవసాయ సంచారకులు అజ్మీర శ్రీనివాసరావు





**కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 1( తెలంగాణ పత్రిక)**కోరుకొండ పల్లి గ్రామంలో వర్షాకాలం 2024 పంట సాగు పున పరిశీలనలో భాగంగా మహబూబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచారకులు అజ్మీరా శ్రీనివాసరావు శుక్రవారం పంట క్షేత్రాలను సందర్శించి,రైతులకు పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది, వారు ప్రస్తుతము వివిధ పంటలలో పురుగులు మరియు తెగుళ్ల నివారణ చర్యల మీద పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది, అదేవిధంగా ఈ సంవత్సరం నుండి తెలంగాణ ప్రభుత్వం వరి సన్న ధాన్యానికి క్వింటాల్కు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నందున, హార్వెస్టర్ తో కటింగ్ చేసే సమయంలో హార్వెస్టర్ స్పీడు 18 నుంచి 20 ఆర్ పి యం ఉండే విధంగా చూసుకొని కటింగ్ చేయించుకున్నట్లయితే, వరి ధాన్యం గింజ డామేజ్ కాకుండా, ఉంటుందని వారు కోరారు, అదేవిధంగా కోసిన తర్వాత ధాన్యంలో ఎటువంటి మట్టి పేలాలు కల్వకుంట జాగ్రత్త పడి, వారి పంట క్షేత్రంలోనే ఆరబోసుకుని 17 శాతం లోపు తేమ వచ్చేటట్టుగా చూసుకొని కొనుగోలు సెంటర్లకు తీసుకురావాలని, అదేవిధంగా రైతుల యొక్క బ్యాంక్ ఎకౌంటు ఆధార్ కోసం అనుసంధానం చేసుకోవాలని, తద్వారా రైతులకు ఓటిపి వస్తుందని అవగాహన కలిగించారు, అనంతరం ప్రాథమిక వ్యవసాయ సంఘం కేసంద్రమును మండల వ్యవసాయ అధికారి బి వెంకన్నతో కలిసి తనిఖీ చేసి పలు రికార్డులు రిజిస్టర్లు, పి ఓ ఎస్ మిషన్ మరియు గోడౌను తనిఖీ చేసినారు, వారు మాట్లాడుతూ ప్రతి డీలరు రైతులకు కావలసిన ఎరువులను , ఈ పాస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మాలని, ప్రతి రైతు తమ కావలసిన ఎరువులను తీసుకునేటప్పుడు తప్పనిసరిగా ఆధార్ కార్డు మీద మాత్రమే కొనుగోలు చేయాలని వారు కోరారు. ప్రతి డీలరు, స్టాక్ రిజిస్టర్లు,బిల్ బుక్కులు, ఇన్వెస్లు, పీవోఎస్ మిషన్,స్టాక్ బోర్డు లు ప్రతిరోజు అప్డేట్ చేసుకోవాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి వెంకన్న మరియు, పి ఎస్ ఎస్ సి ఓ వెంకటాచలం, వ్యవసాయ విస్తరణ అధికారి రవివర్మలు, పి ఎస్ ఎస్ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు

# కోట్లు విలువచేసే ప్రభుత్వ స్థలం కబ్జా..!?

## - ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలి.. స్థలంపై గ్రామస్తులకే హక్కులుంటాయి
## - నర్సరీని సైతం తొలగించారు



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబరు 01, (తెలంగాణ పత్రిక):**గజ్వేల్ నియోజకవర్గంలోని ములుగు మండలం లక్ష్మక్కపల్లి రాజీవ్ రహదారికి అనుకుని ఉన్నా ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని నినాదాలు చేస్తూ శుక్రవారం గ్రామస్తులు ధర్నాకు దిగారు. సర్వే నంబర్ 107లో 20 గుంటల ప్రభుత్వ స్థలాన్ని మాజీ కలెక్టర్ వెంకట్రాంరెడ్డి అండదండలతో క్షీరసాగర్ గ్రామానికి చెందిన కొన్యాల బాల్ రెడ్డి, మురళీధర్ రెడ్డి మరి కొంతమందితో కలిసి పట్టా భూమిలో హెూటళ్ల నిర్మాణం చేసుకుని ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేశారని గ్రామస్తులు వాపోతున్నారు. ఇదే విషయమై పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని గ్రామస్తులన్నారు. గతంలో ఇదే స్థలంలో గ్రామ పంచాయితీ నర్సరీ ఉండగా గ్రామస్తులను బెదిరింపులకు గురిచేసి నర్సరీ తొలగించారని వారు తెలిపారు. అదేవిధంగా ఈ హెూటళ్ల నుండి వచ్చే వ్యర్థాలను సైతం యదేచ్ఛగా గ్రామ పంచాయితీ డ్రైనేజ్ కి కలిపారని వారు వాపోతున్నారు. ఇలా స్థలం కబ్జాకు గురికావడంతో మార్కెట్ నుండి వచ్చే వాహనాలకు ఇబ్బందులు ఏర్పడి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయంటూ వారు చెప్పారు. ఇకనైనా సంబధిత అధికారులు చొరవచూపి కబ్జాకు గురైన స్థలాన్ని కపాడాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తులు చెట్టి బాలనరసింహులు, జూపల్లి నరహరి, జూపల్లి వెంకటేష్, తాజమాజి ఉపసర్పంచ్ లస్కర్ ఆంజనేయులు బండి రామచందర్ లస్కర్ లక్ష్మీ, నరసింహులు, వంగల హరీష్ గౌడ్, బండి కృష్ణ మస్కూరి స్వామి వరిగంటి విగ్నేష్, జూపల్లి శేఖర్, పల్లి గణేష్, దేవి నర్సింలు, దేవి దినేష్, దేవి మల్లేష్ లు ఉన్నారు.

# నేడే రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలు ప్రారంభం..





**కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 1( తెలంగాణ పత్రిక)**ఎస్ జీ ఎఫ్ 68వ,రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్,వూషూ క్రీడా పోటీలు నేడు కేసముద్రం స్టేషన్ లోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ప్రారంభం కానున్నాయి. అండర్ 17,19 వయసుగల బాలబాలికల విభాగంలో ఉమ్మడి పది జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొననున్నారు. శనివారం సాయంత్రం ప్రారంభం కానున్న ఈ క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా,మండల ప్రజలు,యువకులు ,క్రీడాకారులు,క్రీడాభిమానులు హాజరై విజయవంతం చేయాలని కార్యనిర్వహకులు,ప్రధానోపాధ్యాయులు బందెల రాజు,బండారు నరేందర్,కొమ్ము రాజేందర్,కొప్పుల శంకర్,చెడువల్లి ఐలయ్య,నాగనబోయిన వెంకటేశ్వర్లు,ముదిగిరి సదయ్య, సింగారపు ఉపేందర్ తదితరులు కోరారు.

# సింగరేణి ఆసుపత్రులలో సౌకర్యాలు మెరుగుపరచాలి




**మందమర్రి, నవంబర్ 01 (తెలంగాణ పత్రిక):-**సింగరేణి రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి, ఏరియాలోని వివిధ డిస్పెన్సరి లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి, కార్మికులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకటస్వామి, కార్యదర్శి అల్లి రాజేందర్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రిని సందర్శించి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడాతూ, ఏరియా ఆసుపత్రిలో శాశ్వత ప్రాతిపదికన పిల్లల వైద్యున్ని, ఇతర స్పెషలిస్ట్ వైద్యులను నియమించాలని, గర్భిణీ మహిళల కొరకు స్కానింగ్ మిషన్, టెక్నీషియన్ ను, ల్యాబ్ టెక్నీషియన్లను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. ఏరియా ఆసుపత్రి, డిస్పెన్సరిలలో పనిచేస్తున్న వార్డ్ బాయ్ లకు యూనిఫామ్ క్లాత్ ఇవ్వలేదని, వెంటనే వారికి యూనిఫామ్ క్లాత్ ఇవ్వాలని, శాశ్వత ప్రాతిపదికన ఫార్మసిస్టును నియమించాలన్నారు. అదేవిధంగా ఏరియాలోని మందమర్రి పట్టణంలో కల కేకే 1 డిస్పెన్సరిలో సరిపడా వైద్యులను, సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. గత కొన్ని నెలలుగా డిస్పెన్సరిలో వాటర్ ప్లాంట్ పనిచేయడం లేదని, దానికి వెంటనే మరమ్మత్తులు నిర్వహించి, అందుబాటులోకి తీసుకు రావాలని, క్యాంటీన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఏరియాలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం గుర్తింపు సంఘం ఏఐటియుసి స్ట్రక్చరల్ సమావేశంలో చర్చించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎలేందర్ ను పరామర్శించిన

## కాంగ్రెస్ నాయకులు, గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ చిలువేరు..



**కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 1( తెలంగాణ పత్రిక)**:కేసముద్రం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చెడుపల్లి ఎలేందర్ తండ్రి చెడుపల్లి ఇద్దయ్య ఇటీవల గుండెపోటుతో మరణించగా శుక్రవారం సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఇద్దయ్య చిత్రపటానికి పుష్ప గుచ్ఛాలతో శ్రద్ధాంజలి ఘటించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి, కొండేటి కళాధర్,పబ్బతి ప్రశాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని పండగ చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వ పనిచేస్తుంది

## - స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ధర్మసాగర్ నవంబర్ 1 (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల గురించి ఆలోచిస్తుందని వ్యవసాయాన్ని పండగ చేయాలని ఉద్దేశంతో పని చేస్తుందని స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం ధర్మసాగర్ మండల కేంద్రంలోని పిఎసిఎస్ ధర్మసాగర్ ముఖ్య కార్యనిర్వహణాధికారి రాజి రెడ్డి అధ్యక్షతన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కడియం శ్రీహరి విచ్చేసి వరి దాన్యము కొనుగోలు కేంద్రాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. వరి ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 7 లక్షల కోట్ల రూపాయల అప్పులో ఉన్న తెలంగాణ ప్రభుత్వం నిధులు లేకున్నా అక్కడ ఇక్కడ అప్పులు చేసి రైతుల రుణ మాఫీ చేస్తూ సర్దుబాటు చేస్తుందని ఆరు నూరైనా డిసెంబర్ చివరి నాటికి అర్హులైన రైతులందరికీ 2 లక్షల రూపాయల రుణమాఫీ మొత్తం 31 వేల కోట్ల రూపాయల 42 లక్షలు రైతులకు రుణమాఫీ చేయబోతున్నామని అన్నారు. రైతు పండించిన పంటకు మద్దతు ధర రావాలని ఉద్దేశంతో ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని రైతులు నష్టపోకుండా ఉండడానికి సన్న వడ్లకు 500 రూపాయలు అదనంగా ఇవ్వబోతున్నామని కాంట 41కిలోలు కరెక్టుగా చూడాలని రైతుల ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల లోపు అధికారులు డబ్బు చెల్లించే విధంగా ప్రణాళిక రూపొందించామని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వాహకులు రైతు ధాన్యానికి టార్పాలిన్లు తూర్పార బట్టే మిషన్లు గన్ని బ్యాగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గాన్ని రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసుకోవాలని ఈ అభివృద్ధిలో అందరూ భాగస్తుల అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి సి ఓ నీరజ,పి ఎ సి ఎస్ చైర్మన్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి ,వైస్ చైర్మన్ యాదవ్ కుమార్, నోడల్ ఆఫీసర్ ,ఎంపీడీవో అనిల్ కుమార్ డిటి సంతోష్ ఏ ఈ ఓ దివ్య స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు పిఎసిఎస్ ధర్మసాగర్ సిబ్బంది బొడ్డు ప్రభు దేవ్ ఆవుల కుమార్ పొలుమారి ప్రవీణ్ కుమార్ రైతులు తదితరులు పాల్గొన్నారు.





## హిందూ ధర్మం హిందువులలో భక్తి భావం





జహీరాబాద్ తెలంగాణ పత్రిక నవంబర్01 శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం బర్దిపూర్ నందు వేద పాఠశాలలో విద్యార్థులకు హనుమాన్ చాలీసా పారాయణం హనుమాన్ చాలీసా విశిష్టత గురించి శివశక్తి జిల్లా అధ్యక్షులు ఎంపీ శ్యామ్ రావు చెప్పడం జరిగింది అదేవిధంగా హిందూ ధర్మం హిందువులలో భక్తి భావం ఏ విధంగా అభివృద్ధి చేయాలి దేశానికి సమాజం నికి ఏ విధంగా పాటుపడాలి అనే అంశంపై విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సత్సంగ్ ప్రముఖ రామ్ రెడ్డి విద్యార్థుల గురించి దిశా నిర్దేశం చేశారు

# దేశ సమైక్యత, సమగ్రత, భద్రతలకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి



**తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 01**:దేశ సమైక్యత, సమగ్రత, భద్రతలకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.దేశ సమైక్యత, సమగ్రతల కోసం భారతదేశ మొదటి హోం మంత్రి, మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో కృషి చేశారని అన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న జాతీయ ఐక్యత దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.దేశాన్ని ఐక్యమత్యంగా ఉంచడంలో ఉక్కుమనిషి గా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి మరువలేనిదని అన్నారు. దేశం స్వాతంత్రం సాధించిన తర్వాత చిన్న చిన్న సంస్థానాలన్నింటిని భారతదేశంలో విలీనం చేసిన ఘనత ఆయనదని, దేశ సమైక్యత, సమగ్రతల భావాన్ని ప్రజలలోకి బలంగా తీసుకెళ్లిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ ది అని తెలిపారు.ఈ సందర్భంగా దేశ సమైక్యత, సమగ్రత, భద్రతలకు కట్టుబడి ఉంటానని కార్యక్రమంలో పాల్గొన్న వారి చేత ఆమె ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, విభాగాల ఆధిపతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దీపావళి..భక్తి శ్రద్ధలతో వ్రతాలు..

**( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి / నెల్లికుదురు నవంబర్ 1**: మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి- నెల్లికుదురు మండల కేంద్రాలతో పాటు వివిధ గ్రామాలు తండాలలో దీపావళి పండుగను పెద్దలు చిన్నలు ఆలయాలలో ఇష్ట దైవాలను సందర్శించి,గృహాల వద్ద మతాబులు పేల్చి గురువారం,శుక్రవారం రెండు రోజులు ఘనంగా జరుపుతున్నారు. దీపావళికి వారం రోజుల ముందు నుంచే దివిటీల వంటి వెలుగునిచ్చే కోలలు తిప్పే సాంప్రదాయం గ్రామాలలో కొనసాగింది. చివరగా బుధవారం రాత్రి గురువారం తెల్లవారుజామున ప్రజలు కోలలు తిప్పారు. నోములు నోచేవారు ఉపవాస దీక్షలో ఉండి కేదారీశ్వర వ్రతాలను బ్రాహ్మణుల వేదమంత్రోచ్ఛరణల మధ్య వ్రతాలను ఆచరించారు.బంధువులతో గ్రామాలు కళకళలాడాయి.చిన్న నాగారంలో సీఐ బొమ్మెర బాలకృష్ణ గౌడ్-సంధ్య దంపతులు, ఆయన సోదరుడు ఉపాధ్యాయులు బొమ్మెర కేదారి గౌడ్- కళ్యాణి, టీచర్ బొమ్మెర శిరీష-శిరీష దంపతులు, పంచాయితీ కార్యదర్శి బొమ్మెర వాణి స్వామి వారి వ్రతాచరణలో పాల్గొని నోముకున్నారు.



# కార్తీకమాసం స్నానాలు ఆచరించే భక్తులు అప్రమత్తంగా ఉండాలి

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్వతనేని వరప్రసాద్

**అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 1,(తెలంగాణ పత్రిక)**కార్తిక మాసం పురస్కరించుకొని తెల్లవారుజామున శివాలయాలకు వెళ్లే భక్తులు అప్రమత్తంగా ఉండాలని అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్వతనేని వరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ నది తీరా ప్రాంతాలు, అతివేగంగా ప్రవహించే కాలువలు లోతుగా ఉన్న చెరువులలో కార్తిక పుణ్య స్థానాలు ఆచరించడానికి భక్తులు తమ వెంట చిన్న పిల్లలను, వృద్ధులను, మహిళలను తీసుకెళ్లే క్రమంలో వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. తీర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని, భద్రాచలం పుష్కర ఘాట్ లో కార్తిక దిపోత్సవ వేడుకలకు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నీటిలో దీపాలను వదిలే క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముఖ్యమైన ప్రదేశాలలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తారని, పుణ్య స్నానాలు ఆచరించడానికి వచ్చే ప్రజలు పోలీసుల సూచనలు పాటిస్తూ తగు జాగ్రత్త తీసుకొని క్షేమంగా వారి గమ్య స్థానాలకు చేరుకోవాలని ప్రజలకు సూచించారు.



# అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 01, (తెలంగాణ పత్రిక)**:అనుమానాస్పదంగా యువకుడు మృతి చెందిన సంఘటన గజ్వేల్ నియోజకవర్గం లోని మర్కుక్ మండల పరిధిలోని నరసన్నపేట గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, మర్కుక్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నరసన్నపేట గ్రామానికి చెందిన డోకూరి బుచ్చిరెడ్డి (38) సంవత్సరాలు గురువారం రాత్రి దీపావళి పండుగ తన తల్లి సుగుణమ్మతో నిర్వహించుకొని బయటకు వెళ్లి వస్తా అమ్మ అని చెప్పి వెళ్ళాడని శుక్రవారం ఉదయం గ్రామ శివారు ప్రాంతంలో విగత జీవిగా పడి ఉన్న బుచ్చిరెడ్డిని అటుగా వెళ్లిన గ్రామస్తులు చూసి కుటుంబ సభ్యులకు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న మార్కుక్ ఎస్సై దామోదర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తల్లి సుగుణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై దామోదర్ తెలిపారు.



# ఆటో బోల్తా పడి యువకుడు మృతి

**తెలంగాణ పత్రిక నవంబర్01** రాయికోడ్ఆటో బోల్తాపతి యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని శంషాధిన్ పూర్ గ్రామ శివారులో చోటుచేసుకుంది.స్థానిక ఎస్ ఐ నారాయణ కథనం ప్రకారం కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లా, భాల్కి తాలూకా, నాగరార్( కె )గ్రామానికి చెందిన బీరద్దార్ పందరి తండ్రి దిలీప్ వయస్సు 25 సంవత్సరాలు వృత్తి కూలీ తేదీ 31 అక్టోబర్ 2024 నాడు వరవాటి శివాజీ తండ్రి జనార్ధన్ రావు వయస్సు 35 సంవత్సరాలు వృత్తి ఆటో డ్రైవర్ కర్ణాటక రాష్ట్రం, భాల్కీ తాలూకా, డోగుర్గి గ్రామం అనే వ్యక్తి ఆటో నెంబర్ %ఖూ 3కొూ%2970 ట్రాలి ఆటో నడపుతూ ..పాత సంచులను తీసుకొని రాయికోడ్ గ్రామంలో దించి ఇద్దరు కలిసి వారి స్వగ్రామానికి తిరుగు ప్రయాణమయ్యారు,ఆటో డ్రైవర్ శివాజీ ఆటోను అతివేగంగా అజాగ్రత్తగా నడిపి అందాజా మధ్యాహ్నం మూడు గంటల సమయంలో శంశోద్దీన్ పూర్ గ్రామ శివారులో ఆటోను బోల్తా వేశాడు. ఆటోలో ఉన్న పండరికి తీవ్ర గాయాలయి రోడ్డు పక్కన పడి ఉన్నాడు .అంతలో 108 అంబులెన్స్ కు ఫోన్ చేసి సమాచారం అందించగా వారు వచ్చి పరీక్షించి పండరి మరణించినారని తెలిపినారు. అనంతరం ప్రైవేటు అంబులెన్స్ కు సమాచారం అందించి జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినారు. మృతుని తండ్రి దిలీప్ కు సమాచారం అందించగా వారి కుటుంబ సభ్యులు వచ్చి చూసేసరికి శవమై ఉన్నాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.




# కోరుట్ల ఆర్డీవో ను సన్మానించిన ఐ.జె.యూ యూనియన్ పాత్రికేయులు

**కోరుట్ల తెలంగాణ పత్రిక, నవంబర్ 1**కోరుట్ల ఆర్డీవో గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎల్.జీవాకర్ రెడ్డి ని శుక్రవారం రోజున ఆర్డీవో కార్యాలయం లో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీ.యూ.డబ్ల్యూ.జే (ఐ.జె.యూ) ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా పాత్రికేయులు కలిసి శాలువా తో సన్మానించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తే సత్వరమే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఐ.జె.యూ సీనియర్ పాత్రికేయులు బట్టు హరికృష్ణ ,బి.వి.రంగారావు,నీలి అనిల్, ఐ.జె.యూ జిల్లా కార్యదర్శి అల్లె రాము, కొండ్లెపు అర్జున్,వనతడుపుల నాగరాజు,కోడూరి ప్రేమ్ కుమార్, కలకుంట్ల నర్సింహమూర్తి,ఉప్పులపు వేంకటేశ్వర్లు,పాతర్ల నరేష్,కొండ నవీన్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దీపావళి సంబరాలు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్-1-తెలంగాణ పత్రిక:-** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్మల్ జిల్లా కేంద్రం తో పాటు జిల్లాలోని ముధోల్, ఖానాపూర్, బైంసా, కడెం, సోన్, తదితర మండలాల్లో అంగరంగ వైభవంగా దీపావళి ఉత్సవాలను జరుపుకున్నారు. ముఖ్యంగా పోలీసులు సూచించిన నియమ నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్మల్ జిల్లా మొత్తం దీపాల కాంతులతో విరాజిల్లిందని చెప్పవచ్చు. ఈ సంవత్సరము దీపావళి పండగ మూడు రోజులపాటు జరుపుకుంటున్న నేపథ్యంలో మొదటి రోజే ప్రజలంతా పెద్ద మొత్తంలో దీపావళి పండుగను జరుపుకున్నారని చెప్పవచ్చు శుక్రవారం అమావాస్య ఉందని పలువురు పూజ కార్యక్రమాలను చేయలేదు కానీ ఏదేమైనప్పటికీ పట్టణ కేంద్రంలోని పలు కాలనీలలో చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరూ దీపక్రాంతుల మధ్య టపాసులను పేలుస్తూ ఆనందంగా దీపావళి పండుగను జరుపుకున్నారు.



# ఇంటింటి సర్వేకు సహకరించాలి

## మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు

**మందమర్రి టౌన్ సెప్టెంబర్ 1 (తెలంగాణ పత్రిక)**తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వేలో భాగంగా శుక్రవారం మున్సిపల్ కమిషనర్ మూడవ జూన్లో నిర్వహించిన సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది ఇంటికి వచ్చిన క్రమంలో వారికి కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు తెలపాలని ఆయన ప్రజలకు సూచించారు. కులం ,మతం జనాభా ప్రకారం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం చేస్తున్న ఈ సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్పి మరియు మున్సిపల్ సిబ్బంది ,కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ముళ్లపూడి

**అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 1, (తెలంగాణ పత్రిక)**మండల పరిధిలోని నల్లగుంట గ్రామానికి చెందిన కుర్సం వెంకటేష్ ఈశ్వరి దంపతుల కుమారుడు కుర్సం సంపత్ మొదటి పుట్టినరోజు వేడుకలకు తెలంగాణ ఉద్యమ నాయకుడు సేవారత్న అవార్డు గ్రహీత మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు పాల్గొని బాబుని ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో ముళ్ళపూడి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగెళ్ల విశ్వనాథం, తమ ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# బీసీ కమిషన్ చైర్మన్ కు వినతి పత్రం ఇచ్చిన జిల్లా మేదరి సంఘం నాయకులు

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం** ప్రవేశపెట్టిన బీసీ కుల గణన బహిరంగ విచారణ కార్యక్రమం లో భాగంగాకరీంనగర్ కలెక్టర్ కార్యాలయం లో బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ కుకమిటీ సభ్యులు కరీంనగర్ జిల్లా జగిత్యాల జిల్లా కలెక్టర్ సమావేశంలో,జగిత్యాల జిల్లా మేదరి సంఘ సమస్యలపై వినతి పత్రం అందించి సమస్యలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఇందూరి గంగాధర్ గౌరవ అధ్యక్షుడు గైని లచ్చన్న కోశాధికారి గైని శ్రవణ్ కుమార్ జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు కనికరము శ్రీనివాస్ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు అలిపి రెడ్డి లచ్చయ్య పాల్గొనడం జరిగింది.



# చెత్త బండ్లు...చెత్త పాలేనా..?

- చెత్త సేకరణ బండ్లు ఎందుకు పాడు చేస్తున్నట్టు..?
- బాధ్యత విస్మరిస్తున్న పంచాయతీ కార్యదర్శులు
- కరువైన ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ
- జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 01 (తెలంగాణ పత్రిక):** సిద్దిపేట జిల్లాలో గ్రామ పంచాయతీల పనితీరు మేడిపండును పోలినట్టు ఉందని చెప్పాలి. గ్రామాల్లో వీధుల్లో చెత్తను సేకరించడంలో.. చెత్త బండ్లు ఉపయోగించి చిన్న చిన్న వీధుల్లో చెత్తన సేకరించటంలో బాధ్యత రహితంగా వ్యవహరిస్తు చెత్త బండ్లను వాడకుండా పాడు చేస్తున్నారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు బాధ్యతలు విస్మరిస్తూ ప్రత్యేక అధికారులు ఉన్నప్పటికీ నామమాత్రంగా విధులు నిర్వహిస్తున్నట్లుగానే ఉంది. ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నప్పటికీ ఏమాత్రం ప్రయోజనం లేదు. జిల్లాలో 499 గ్రామ పంచాయతీలకు గత ప్రభుత్వ హాయంలో ఇంటింట చెత్తను సేకరించినందుకు ప్రతి గ్రామపంచాయతీకి రెండు, మూడు చొప్పున చెత్త బండు పంపిణీ చేశారు. కొంతకాలం గ్రామాల్లోని వీధుల్లోకి వెళ్లి చెత్తను సేకరిస్తున్న క్రమంలో అధికంగా చేత్త సేకరించేందుకు గ్రామపంచాయతీలకు ట్రాక్టర్లు ఇచ్చారు. ప్రస్తుతం గ్రామాల్లో ట్రాక్టర్ల ద్వారానే చేత్త సేకరిస్తున్నారు. చిన్న గ్రామాల్లో కొంతమేరకు ప్రయోజనకరంగా ఉన్న మేజర్ గ్రామపంచాయతీలో చేతల్లో సేకరణకు ఒకే ట్రాక్టర్ వాహనాన్ని ఉపయోగించటం వల్ల వారం రోజులైనా చెత్తను సేకరించలేకపోతున్నారు. ఇదిలా ఉండగా చెత్తను సేకరించేందుకు గ్రామాల్లో ట్రాక్టర్లు వెళ్ళలేని గల్లీలలో ఈ చిన్న బండ



ద్వారా చెత్తను సేకరించాల్సిన అవసరం ఉంది. కనీసం చెత్త బండ్లను చెత్త సేకరించేందుకు ఉపయోగించుకోవటం గమనార్హం. ప్రతి గ్రామపంచాయతీ ఆవరణలో, డంపు షెడ్లలో చెత్త బండను ఉంచాలి.. కానీ ఎండకు ఎండి వానకు నాని తుప్పు పట్టి పోతున్న చెత్త బండ్లను ఏమాత్రం పట్టించుకోని అధికారుల తీరు శోచనీయం. ఈ క్రమంలో వర్షాకాలంలో వీధుల్లో చెత్త పేరుకుపోయి పారిశుధ్య లోపంతో ప్రజలు రోగాల బారిన పడుతున్న పరిస్థితులు ఉన్నాయి. ఇదంతా చూస్తుంటే గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ కరువైందనే చెప్పక తప్పదు. గ్రామాల్లో ఉన్న స్థితిగతులను పరిశీలించే తీరిక లేని విధంగా గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ సిబ్బంది వ్యవహరిస్తున్నారు. కనీసం ట్రాక్టర్ వెళ్ళని వీధుల్లోనైనా ఈ చిన్న చెత్త బండ్లను ఉపయోగిస్తే ప్రతి వీధి కూడా పరిశుభ్రంగా ఉంటుందని ప్రజలు కోరుకుంటున్నారు. చెత్త బండ్లను చెత్తలోకి పోయే విధంగా మార్చడం చూస్తుంటే 'రాజుల సొమ్ము రాళ్ళ పాలనట్టుగా' ఉందని ప్రజలు ఎద్దేవ చేస్తున్నారు. ఇప్పటికైనా చెత్త మనలను మరమ్మతు




చేయించి పరిసరాల పరిశుభ్రతకు దోహదపడే విధంగా చెత్తను సేకరించి ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మండల స్థాయి, డివిజన్ స్థాయి జిల్లా స్థాయి అధికారులు ఉన్నట్టా లేనట్టా... ఎందుకు కళ్ళకు గంతులు కట్టుకున్నట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చరవ చూపి ప్రతి గ్రామములో చెత్త బండ్లను వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామాల్లో చెత్త బండ్లు వినియోగంలోకి తెస్తాం:

**- బి దేవకీదేవి (జిల్లా పంచాయతీ అధికారి)**

ప్రస్తుతం గ్రామాలలో ట్రాక్టర్ల ద్వారానే చెత్తను సేకరిస్తున్నాము. ట్రాక్టర్లు వెళ్లలేని గల్లీలలో చెత్త బండలు ఉపయోగించాలి ఏవైనా గ్రామాల్లో రిపేర్లకు ఉన్నటువంటి నిరుపయోగంగా ఉన్న బందును మరమ్మతులు చేయించి గ్రామాల పరిశుభ్రత కోసం ప్రజల ప్రయోజనార్థం తిరిగి ఉపయోగించే విధంగా అన్ని గ్రామపంచాయతీల కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేస్తాము.

## వెలుగుల పండుగ దీపావళి తెలుగువారి జీవితాల్లో వేల కాంతులు నింపాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీ పాల్ రెడ్డి



**జహీరాబాద్ : అక్టోబర్ 1 ( తెలంగాణ పత్రిక )** ప్రతినిధి బీ బాబు రావు:వెలుగుల పండుగ దీపావళి తెలుగువారి జీవితాల్లో వేల కాంతులు నింపాలని కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీ పాల్ రెడ్డి ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా రాయికోడ్ మండల ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు.దీపావళి సందర్భంగా ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని, ప్రజలందరి జీవితాలు శోభాయమానంగా వెలుగొందాలని, ప్రతి ఇంటా ఆనందం విరాజిల్లాలని,. మండల యువ నాయకులు గ్రామం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిపాల్ రెడ్డి ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి కి దీపావళీ శుభాకాంక్షలు తెలియజేసిన చిలుక మధుసూదన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం నవంబర్ 01 (తెలంగాణ పత్రిక):**–టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగా రెడ్డి ని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి శుక్రవారం రోజు సాయంత్రం తొర్రూరుక్యాంపు కార్యాలయంలో కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి మాట్లాడుతు దీపావళి పండుగ శుభవేళ ఆ దీపలక్ష్మి ప్రతి ఒక్కరి ఇంటిలో వెలుగులు నింపి ఆనందాన్ని,ఐశ్వర్యాన్ని,ఆరోగ్యాన్ని కలిగించి అందరి ఇంటిలోనూ సకల శుభాలతో అనుగ్రహించాలని ఆయన ఆకాంక్షించారు.బాణాసంచా కాల్చే సమయంలో చిన్నపిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ప్రముఖ పర్యాటక కేంద్రంగా మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి చేస్తాం

**ఎసి క్రూజ్ బోట్, కంటైనర్ రెస్టారెంట్ ల ఏర్పాటు, పార్క్ నిర్మాణం తో మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి**

**మినీ ట్యాంక్ బండ్ వద్ద బోటింగ్ ఏర్పాట్లు పరిశీలించిన రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**

**తెలంగాణ పత్రిక సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 01 :** రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో మినీ ట్యాంక్ బండ్ ను మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం సద్దల చెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద బోటింగ్ ను ఆయన పరిశీలించారు. జిల్లా కాంగ్రెస్ నాయకులతో కలిసి మినీ ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలలో ఆయన పర్యటించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం, సిద్దిపేట మాదిరిగా మినీ ట్యాంక్ బండ్ ను అభివృద్ధి చేసి సూర్యాపేట ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామని అన్నారు. కోటి రూపాయల వ్యయంతో ఆధునిక క్రూజ్ ఎసి బోట్ ను తీసుకుని వస్తామని అన్నారు. బర్త్ డే పార్టీలకు, కుటుంబం తో సరదాగా గడపడానికి ఎసి క్రూజ్ బోట్ అనుకూలంగా వుంటుందని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ వద్ద ప్రముఖ కంపెనీల సహకారంతో అద్భుతమైన పార్క్ నిర్మాణం చేస్తామని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి కోసం పర్యాటక శాఖ నుండి 10 కోట్ల రూపాయలు కేటాయించినట్లు చెప్పారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో కంటైనర్ రెస్టారెంట్ లు ఏర్పాటు చేస్తామని, సూర్యాపేట ప్రజలకు పండుగలు, సెలవులలో కుటుంబం తో కలిసి సంతోషంగా గడిపే విధంగా మినీ ట్యాంక్ బండ్ ను అభివృద్ధి చేస్తామని చెప్పారు. మినీ ట్యాంక్ బండ్ వద్ద సిసిటివి కెమెరాలు, ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. దీపావళి పర్వదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలతో కలిసి కాకర పూలు కాలుస్తూ సందడి చేశారు. దీపావళి అందరి జీవితాల్లో వెలుగు నింపాలని జిల్లా ప్రజలకు దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు షఫి వుల్లా, వెలుగు వెంకన్న, నామా అరుణ, ఎడ్ల గంగాభవాని, నాయకులు ముదిరెడ్డి



రమణారెడ్డి, గట్టు శ్రీనివాస్, జ్యోతి కరుణాకర్, ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు బంటు చొక్కయ్యగౌడ్, డాక్టర్ రామ్మూర్తి యాదవ్, ఫరూక్, రమేష్ నాయుడు, ధర్మా నాయక్, వల్దాస్ దేవేందర్,యాట ఉపేందర్ , పలువురు మహిళా నాయకులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ నీ బాధితుడికి అందజేత




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 1. తెలంగాణ పత్రిక**మాచారెడ్డి పోలీస్ స్టేషన్ లో శుక్రవారం మాచారెడ్డి ఎస్సై సిఈఐఆర్ ద్వారా ఒక ఫోన్ ను ట్రేస్ చేసి ఫిర్యాది దారుడు అయినా తోట లక్ష్మణ్ (తండ్రి) పేరు. నారాయణ గ్రామం పాల్వంచ మండలం యొక్క ఫోన్ ను అప్పగించినారు అని తెలిపినారు.

## అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ సేవా కార్యక్రమాలు

**అనాధలకు అభాగ్యులకు సేవా చేయడం గోప్ప విషయం తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్**

**నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 01**అందరికీ ఆదర్శంగా ఇందూరి వద్ద స్వచ్ఛంద సేవా సంస్థ కార్యక్రమాలు నిలుస్తున్నాయని,అనాథలకు అభాగ్యులకు సేవ చేయడం గొప్ప విషయమని తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ అన్నారు.ఈ మేరకు ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయాన్ని సందర్శించిన తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, నూడా ఛైర్మన్ కేశవేణు పాల్గోన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎవరు చేయలేని సేవలు ఇందూరు యువత చేస్తుందని మానవత్వానికి ప్రతికగా ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ నిలుస్తుందని పిలుపునిచ్చారు మనశ్శాంతి కోవెల ఆశ్రమ నిర్మాణానికి కృషి చేస్తామని చెప్పారు.అంతరెడ్డి రాజిరెడ్డి మాట్లాడుతు మానవ సేవే మాధవ సేవ అన్న మాటను నిజం చేస్తు చూపిస్తున్న విరి సేవలు మరువలేనివి అన్నారు. ముప్ప గంగారెడ్డి మాట్లాడుతూ.. నిరంతరము సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కేశవేణు మాట్లాడుతూ.. నిరంతర అన్నదానం,అనాథ శవాలకి అంత్యక్రియలు,



మతిస్థిమితం లేని విదివంచితులు సపర్యలు చేయడం ఆ సేవలు కేవలం ఇందూరు యువతకే సాధ్యం అన్నారు. తమవంతు సహకారం ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కి ఎల్లప్పుడూ ఉంటుందని మంచి కార్యక్రమాలకి తోడుగా ఉంటామని అన్నారు.ఆ సంస్థ అధ్యక్షుడు చిట్టిమిల హరిప్రసాద్ మాట్లాడుతూ.. తమ సేవా సంస్థ నిర్వహించే కార్యక్రమాలను వివరించారు.అనంతరం సంస్థ వ్యవస్థాపకులు మద్దుకూరి సాయిబాబు అతిధులతో మిడ్ నైట్ స్పెషల్ బేడ్షిట్స్ డ్రైవ్ కార్యక్రమం (అనాధలకు అభాగ్యులకు విదిలించితులకు దుప్పట్ల పంపిణి) ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు దారం గంగాధర్, సిర్ప లింగం,మద్ది గంగాధర్, వాల బాలకిషన్, లక్కంపల్లి సంజీవ్రావ్,రాజేష్ శర్మ,గైని గంగారం ,జంగం రాజు, ఇందూరు యువత కార్యవర్గం కార్యవర్గ సభ్యులు కాంగ్రేస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే పంట నష్ట పోయిన రైతులను అదుకోవాలి

**రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 01 (తెలంగాణ పత్రిక):**–గత రెండు రోజులుగా కుండ పోతగా కురుస్తున్న భారీ వర్షాలు, ఈదురు గాలుల వలన పంట నేలమట్టం అయ్యి, రైతులు తీవ్రంగా నష్టపోయారని అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లాలోని నెన్నెల మండల కేంద్రంలో సంఘం మండల కమిటి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగాఅయన మాట్లాడుతూ, రైతులు అప్పులు చేసి వేసిన పంట అర్ధాంతరంగా ప్రకృతి విలయానికి ఆవిరైపోతుంటే, దిక్కుతోచని స్థితిలో గుండే పగిలేలా రోదిస్తున్న రైతు కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే వ్యవసాయ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి, ప్రభుత్వానికి నివేదిక అందించాలని కోరారు. పత్తికి ఎకరానికి 40 వేల రూపాయలు, వరికి ఎకరానికి 20 వేల రూపాయలు, పెంపుడు




జంతువులు మరణిస్తే ఒకదానికి 30 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నెన్నెల మండల సహాయ కార్యదర్శిగంట అనిల్ కుమార్, నెన్నెల గ్రామ రైతు సంఘం కార్యదర్శి,దుర్గం మొండయ్య, నాయకులు కొండు సాయి కుమార్, సునార్కర్ లింగయ్య, దుర్గం ఇస్తారి, మిరం పోశం, తాళ్ళపల్లి సాగర్, రాంటెంకి దేవయ్య, తాళ్లపల్లి లింగన్న, దుర్గం పోచమ్మ, తాళ్లపల్లి మల్లేష్, దుర్గం రాజం, సునార్కర్ శంకర్, దుర్గం పోచమల్లు లు పాల్గొన్నారు.

## నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో 116 పేకాట కేసులు

**నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 01**దీపావళి సందర్భంగా జిల్లాలో జోరుగా పేకాట సాగింది. పోలీస్ కమిషనరేట్ పరిధిలో బుధ,గురువారాల్లో మొత్తం 116 కేసులు నమోదయ్యాయి.ఆయా కేసుల్లో మొత్తం రూ.11,47,240 నగదు స్వాధీనం చేసుకున్నారు. నిజామాబాద్ డివిజన్ లో 53 కేసులు నమోదు చేసి 267 మందిని అరెస్టు చేశారు. రూ.5,03,570 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆర్మూర్ డివిజన్ లో 26 కేసులు నమోదు చేసి 138 మందిని అరెస్టు చేశారు. 2,85,570 నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాగే బోధన్ డివిజన్ లో 37 కేసుల్లో 192 మందిని అరెస్టు చేసి పట్టుబడిన వారి నుంచి 3,58,100 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఇన్ చార్జి సీపీ సింధుశర్మ ప్రకటనలో తెలిపారు. దీపావళి సందర్భంగా




పేకాటను నియంత్రించేందుకు ప్రత్యేక నిఘా సారించి ప్రత్యేక టీములు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో రూ.7కోట్ల విలువ గల డ్రగ్స్ స్వాధీనం

**శంషాబాద్ ప్రతినిధి నవంబర్01,తెలంగాణ పత్రిక..**రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో డిఆర్ ఏ అధికారులు రూ.7 కోట్ల విలువ చేసే 7.096 కిలోల డ్రగ్స్ ను స్వాధీనం చేసుకున్నారు.ఈ డ్రగ్స్ ను హైడ్రోపోనిక్ గంజాయిగా గుర్తించారు.డ్రగ్స్ కు సంబంధించి బ్యాంకాక్ నుంచి వచ్చిన ఇద్దరిని అరెస్టు చేశారు.వీరిద్దరి లగేజ్ ని తనిఖీ చేసిన సమయంలో అనుమానం వచ్చిన అధికారులు క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించారు.13 కెల్లాగ్స్ ప్యాకెట్లలో ఈ డ్రగ్స్ గుర్తించారు.నిందితులపై 1985 ఎన్ డి పిఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 1. తెలంగాణ పత్రిక**శుక్రవారం రోజున పట్టణంలోని వాసవీ హై స్కూల్ సమీపంలోని వార్డులో జరుగుతున్న ఇంటింటి సర్వే ను కలెక్టర్ పరిశీలించారు. సర్వే ప్రతీ



ఇంటిలో నిర్వహించాలని, కుటుంబంలోని ప్రతీ ఒక్కరి సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. ఆ ఇంటిలోని సమాచారాన్ని సేకరించిన అనంతరం స్టిక్కర్ అంటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ జడ్జి ఇంట్లో చోరీ.. భారీగా బంగారం అపహరణ

**నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 01**నిజామాబాద్ నగరంలోని మూడో టౌన్ పరిధిలో ఓ జడ్జి ఇంట్లో భారీ చోరీ జరిగింది. సుభాష్నగర్లోని ఎన్జీవోస్ కాలనీలో నివాసం ఉంటున్న ఓ జడ్జి పండుగ సందర్భంగా ఊరికి వెళ్లారు. సదరు ఇంటికి తాళం వేసి ఉంచిన విషయాన్ని గమనించిన దొంగలు గురువారం ఇంట్లోకి చొరబడి చోరీకి పాల్పడ్డారు. 25 తులాల బంగారంతో పాటు నగదు అపహరించినట్లు సమాచారం. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీం సిబ్బంది ఆధారాలు సేకరించారు.



# నాగార్జున సాగర్ ను అభివృద్ధి చేస్తాం

## ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి



**తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 01**:నాగార్జునసాగర్, బుద్ధవనం పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంలో స్టార్ హోటల్ నిర్మాణంతో పాటు, వాటర్ స్పోర్ట్స్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.శుక్రవారం అయన నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ వద్ద ఉన్న బుద్ధవనం పరిసర ప్రాంతాలను శ్రీ రామచంద్ర మిషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కమలేష్ డి.పటేల్ (దాజి )తో కలిసి పరిశీలించారు.ముందుగా విజయ విహార్ లో బుద్ధవనం లే-అవుట్ ,విజయ విహార్ లేఔట్లను పరిశీలించారు .మొత్తం 270 ఎకరాల విస్తీర్ణంలో వ్యాపించి ఉన్న బుధవనంలో ఉన్న విశేషాలను రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండి .ప్రకాష్ రెడ్డి , బుద్ధవనం కన్సల్టెంట్ శివనాగిరెడ్డిలు మంత్రికి,దాజికి వివరించారు.నాగార్జునసాగర్ ,బుద్ధవనానికి ఆసియా ఖండంలోని పలు దేశాల నుండి బౌద్ధులు ఇక్కడికి వస్తారని ,ప్రత్యేకించి శ్రీలంక, ఇతర ఆసియా ఖండాల నుండి ఎక్కువ మంది వస్తారని ,వారికి అవసరమైన సౌకర్యాలు, వసతులు కల్పించాల్సి ఉందని ,అప్పుడు ఇంకా ఇతర దేశాల నుండి సైతం బౌద్ధులు ఇక్కడికి వచ్చేందుకు అవకాశం ఉందని మంత్రి అన్నారు. బుద్ధవనం పరిసర ప్రాంతాలతో పాటు, విజయ విహార్ లో ఉన్న స్థలం వివరాలు, అలాగే నాగార్జునసాగర్ చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములపై సర్వే నిర్వహించి వివరాలు సమర్పించాలని ఈ సందర్భంగా మంత్రి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ఆదేశించారు.అనంతరం మంత్రి, దాజితో కలిసి బుద్ధవనం పక్కన ఉన్న విపస్యన ధ్యాన కేంద్రం పరిసర ప్రాంతాలను, ఇతర ప్రదేశాలను పరిశీలించారు.ఆ తర్వాత స్థానిక శాసనసభ్యులు కె.జయవీర్ క్యాంపు కార్యాలయంలో మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... నాగార్జున సాగర్ ను అభివృద్ధి చేసేందుకు, ప్రత్యేకించి పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు పర్యటకశాఖ తరఫున చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బుద్ధవనం చూడడానికి ప్రపంచంలోని ఇతర దేశాల నుండి ఆషియా దేశాల నుండి ఎంతోమంది భౌద్దులు ,ఇతరులు వస్తున్నారని,ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడంలో భాగంగా సౌకర్యాలను కల్పించేందుకు, ముఖ్యంగా బుద్ధవనం పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో స్టార్ హొటల్ నిర్మాణం, నాగార్జునసాగర్ రిజర్వాయర్లో వాటర్ స్పోర్ట్స్ ను పెద్ద ఎత్తున అభివృద్ధి చేసేందుకు హైదరాబాద్ సమీపంలో ఉన్న రామచంద్ర మిషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దాజితో కలిసి సందర్శించినట్లు తెలిపారు .స్టార్ హోటల్, వాటర్ స్పోర్ట్స్ తో పాటు, ఈ ప్రాంతంలో అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండే విధంగా కాటేజీల నిర్మాణాన్ని చేపట్టనున్నామని, నాగార్జునసాగర్ తో పాటు, నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నూటికి నూరు శాతం పెద్ద ఎత్తున టూరిజాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి వెల్లడించారు.అంతకుముందు విజయ్ విహార్ లో స్థానిక శాసనసభ్యులు కే.జయవీర్ మాట్లాడుతూ, నాగార్జునసాగర్ ను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు మంచి అవకాశాలు ఉన్నాయని, ప్రత్యేకంగా కృష్ణా నది సమీపంలో ఉండడం ,కొండలు ,ఇక్కడ పరిసరాలు ,బుద్ధవనం పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు మంచి ఆస్కారం ఉందన్నారు.రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఎం డి ప్రకాష్ రెడ్డి,ఓఎస్ డి. సూధన్ రెడ్డి, బుద్ధిష్ట్ కన్సల్టెంట్ శివనాగిరెడ్డి, బుద్ధవనం డిజైనర్, ఇంచార్జ్ శ్యాంసుందర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తదితరులు ఉన్నారు.అనంతరం మంత్రి బుద్ధవనం సందర్శించారు.బుద్దిస్ట్ కన్సల్టెంట్ శివ నాగిరెడ్డి బుద్ధవనం విశేశాలను మంత్రికి వివరించారు.టూరిజం ఎం డి ప్రకాష్ రెడ్డి ,తదితరులు ఉన్నారు.

# ఆత్మీయ సమ్మేళనంకు అందరూ ఆహ్వానితులే

### కుల,మత, రాజకీయాలకు అతీతంగా ఆత్మీయ సమ్మేళనం

**తెలంగాణ ప్రతినిధి/** ఖమ్మంఖమ్మం చెరుకూరి మామిడి తోటలో ఈనెల 3న20 వేల మందితో ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన వన సమారాధన.పాత్రికేయుల సమావేశంలో టీజీఇ జేఏసీ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు వెల్లడి.ప్రభుత్వ సంక్షేమ ఫలాలనుప్రజల వద్దకు చేర్చేందుకునిత్యం పని ఒత్తిడితో ఉండే ఉద్యోగులలో మానసిక ఒత్తిడిని తగ్గించి, ఉత్సాహాన్ని మరియు ఐక్యతను పెంచేందుకు ఈనెల 3న(ఆదివారం)తెలంగాణ ఉద్యోగుల,గెజిటెడ్ ఆఫీసర్స్,ఉపాధ్యాయులు,కార్మికులు, పెన్షనర్స్ మొత్తం 20 వేల మంది ఉద్యోగ కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనంతో పాటు వనసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు టీజీఇ జేఏసీ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం గొల్లగూడెం రోడ్డులోని చెరుకూరి మామిడి తోటలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కార్యక్రమ వివరాలు వెల్లడించారు.శుక్రవారం ఖమ్మం నగరంలోని చెరుకూరి వారి మామిడి తోటలో ఉపాధ్యాయ సంఘం ఎస్టీ ఎఫ్ రాష్ట్ర నాయకులు దేవరకొండ సైదులు, నాగిరెడ్డి, టీజీఓ జిల్లా అధ్యక్షులుకాస్తాల సత్యనారాయణ, కార్యదర్శి వేలాద్రి, టి ఎన్ జి ఓస్ నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, కొణిదెన శ్రీనివాస్, జడ్ ఎస్ జయపాల్, ఇతర జె ఏ సి, భాగస్వామ్య ఉద్యోగుల సంఘ నాయకులతో కలిసి ఏలూరి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు సైతం హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. 206 సంఘాలతో జేఏసీ ఏవిధంగా ఏర్పడిందో, అదేవిధంగా పూర్వ వైభవం తేవడానికి ఈ ప్రయత్నం అన్నారు. ఉద్యోగులలో మానసిక ఉల్లాసాన్ని పెంచేందుకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా ఉద్యోగుల ఐక్యతను చాటిచెప్పే లక్ష్య%శీ%తో కుల, మతాలకు, రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసామన్నారు. దీనికి జిల్లాకు చెందిన రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లతోపాటుగా జిల్లాకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మెన్లు, ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ మేయర్, జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ ను ప్రత్యేక ఆహ్వానీతులుగా ఆహ్వానించామని వివరించారు. అలాగే ఎంపిక చేసిన కొందరికి సన్మాన కార్యక్రమం ఉంటుందని అన్నారు. కుల,మత,రాజకీయ పార్టీలకు అతీతంగా జరిగే ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కు ఉద్యోగుల కుటుంబ సంభ్యులు పెద్ద ఎత్తున తరలి




రావాలని పిలుపునిచ్చారు.వన సమారాధనకుఉద్యోగుల కుటుంబాలకువచ్చే వీలుగా ఖమ్మం నగరంలోని ఆరు సెంటర్ల నుంచి ప్రత్యేకంగా బస్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటుతో ఉద్యోగులకు నమ్మకం పెరిగిందన్నారు.అపరిష్కృతంగా ఉన్న ఐదు డీఏ లలో,ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఒక్క డీఏ ను మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీష్ ఉద్యోగుల 53 డిమాండ్లను ప్రభుత్వం ముందుంచి, పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# సరైన రోడ్డు లేక ఐలాపూర్ గ్రామంలో ఒకరు మృతి

**తెలంగాణ పత్రిక, ఏటూరునాగారం నవంబర్ 01** : సరైన రోడ్డు లేక ఒకరు మృతి చెందిన సంఘటన ములుగు జిల్లాలో చేటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... కన్నాయిగూడెం మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన పులిసే బాబు శుక్ర వారం మృతి చెందారు. ఆసుపత్రికి వెళ్ళటానికి సరైన రోడ్డు సౌకర్యం ఉన్నట్లు అయ్యితే అంబులెన్స్ (108) ద్వారా తీసు కెళ్తే పులిసే బాబు బ్రతికే వాడని కుటుంబం కంటతడి పెట్టు కుంది. ఈ సందర్భంగా కన్నాయిగూడెం మండల ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలం నగేష్ పత్రిక వేలేకరులతో మాట్లాడుతూ... ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన మా ఐలాపూర్ గ్రామ ప్రజల తలరాత మారటం లేదని, అడవిలో ఉన్న బడుగు బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి కోసమే అని చెప్పి అమాయక ప్రజలను ఆసరాగా చేసుకుని ఓట్లు వేయించుకొని మరుసటిరోజు ఓట్లు వేసిన ప్రజల అభివృద్ధి మైమరచి రాజభోగం వేలటం సిగ్గు చేటన్నారు. గత 20 సంవత్సరాల నుండి మా గ్రామానికి సరైన రోడ్డు లేదని, అలాగే త్రాగు నీటి సౌకర్యం లేక ప్రజల ఆకలి దప్పికలతో, అనారోగ్యంతో క్షిణించి ప్రతి ఏటా పేద ప్రజలు చనిపోతున్నారన్నారు. ఐలాపూర్ గ్రామానికి అంబు లెన్స్ రాకపోవడంతో తండ్రి చనిపోయి నెలలు కాకముందే శుక్రవారం పులిసే బాబు తండ్రి నాగయ్య చనిపోవడం బాధా కరమని, అతని ఇద్దరు బాలికలు, ఒక బాలుడు వారి కుటుం బం రెక్కాడితే డొక్కాడని పరిస్థితి నెలకొంది. ఇప్పుడు పిల్లలు అనాదలుగా ఉండటంతో ప్రభుత్వం వారి కుటుం బాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశాడు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయితే మా బ్రతుకులు మారుతాయి కావ చ్చనే ధీమా తో ఉ



ంటున్నామన్నారు. ఐలాపూర్ గ్రామానికి కనీస మౌలిక సౌకర్యాలు లేక, మండల కేంద్రానికి వెళ్లేందుకు సుమారు 12 కిలోమీటర్లు ఉందని, మంత్రి సీతక్క చొరవ తీసుకుని వెంటనే తారు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు.

# బంజారా భవనంలో బంజారా హ్యాండ్ క్రాఫ్ట్ మేళ

**తెలంగాణ ప్రతినిధి/** ఖమ్మంఖమ్మం నగరం బంజారా భవనం లో దేవరకొండ ప్రాంతానికి చెందిన నేనావత్ శ్రీనివాస్ (యడీ) ఆధ్వర్యంలో నిర్వహించిన బంజారా హ్యాండ్ క్రాఫ్ట్ మేళా ను ఖమ్మం జిల్లా బంజారా పెద్దలు సందర్శించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతరించిపోతున్న బంజారా సాంస్కృతి సాంప్రదాయాలు కాపాడే విధంగా బంజారా లు ధరించే వస్త్రాలను ఎటువంటి యంత్రల సహాయం అలాగే మిషన్ కుట్టు లేకుండా బంజారా ఆడబిడ్డలు స్వయంగా వారి చేతులతో తయారు చేసిన పనిముట్లను ఆతరం నుండి ఈతరం వరకు ఉపయోగపడేలా అందుబాటులోకి తీసుకురావడం అభినందించ తగిన విషయం అన్నారు . టుక్రియ , బలియా , బురియ , వారికిడి , బోదులు టోపీలి , హాస్లిం , ఒంగిడి వరకు అలాగే మగవారికి తలపాక పట్టెడు అరిసికోహరి , బ్యాగులు , ఇంటి తోరణాలు , బంజారా పిల్లల గాజులు మరి కమ్మలు , చెవి దిద్దులు , చిన్నపిల్లల బట్టలు వంటి నిత్యవసర పరికరాలను అందుబాటులోకి తీసుకు రావడం బంజారా సోదరి సోదరీమణులు గౌరవించదగిన విషయమని అన్నారు . కావున మన బంజారా బిడ్డను ఆదరించి ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో జిల్లా బంజారా నాయకులు బానోత్ కిషన్ నాయక్ , బిక్షపతి రాథోడ్ , హెచ్ బి నాయక్ , డిఈ వెంకట్రామ్ నాయక్ , శివాలాల్ నాయక్ , ధరావత్ రామ్మూర్తి నాయక్ , ఏఓఈ రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు .



# అరగంట వర్షానికి అన్నీ తడిసి..!

### గాలికి లేచిపోయిన రేకులు తడిసిముద్దైన టపాసులు-ఆందోళన వ్యక్తం చేసిన స్టాళ్ళ యజమానులు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్-1-తెలంగాణ పత్రిక:-** ప్రతి సంవత్సరం లాగే దీపావళి పండగ సందర్భంగా పట్టణంలోని ఖాళీ ప్రదేశాలలో మున్సిపల్ అధికారులు సూచించిన స్థలాలలో టపాసుల దుకాణ ఇష్టాలను ఏర్పాటు చేస్తుంటారు. ఈసారి నిర్మల్ పట్టణ కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన టపాసుల దుకాణ సముదాయం సరైన రీతిలో మున్సిపల్ యంత్రాంగం ఏర్పాటు చేయలేదని అరగంట వర్షం కురిసినప్పుడు అన్ని ఇష్టాల యజమానులు లక్షల విలువైన తమ వస్తువులను కాపాడుకునేందుకు నాన్న తంటాలు పడాల్సిన పరిస్థితి వచ్చింది. అలా దాదాపు కొన్ని ఇష్టాల రేకులు సైతం గాలివానకు దూరంగా పడిపోయాయి. ప్రతి సంవత్సరం నిర్మల్లో ఏర్పాటు చేసే టపాసుల స్టాళ్లలో చాలా పెద్ద మొత్తంలో వ్యాపారం కొనసాగేదని ఇప్పుడున్న పరిస్థితుల్లో మండల కేంద్రాల్లోనూ స్టాళ్లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఈసారి దీపావళికి అంతంత మాత్రంగానే గిరాకీ జరిగిందని యజమానులు వాపోయారు. దాదాపు మూడు రోజులపాటు స్టాళ్లను ఏర్పాటు చేసుకొని దీపావళి సంబరాలకి అనువైన వివిధ రకాల టపాసులను విక్రయిస్తుంటారు ఈసారి మాత్రం అందులో సగమైన విక్రయం జరగలేదని ఒకవైపు ఆందోళన చెందుతుంటే శుక్రవారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి మిగిలి ఉన్న ఆ కొంత భాగం సైతం వర్షం రాకతో చాలా స్టాళ్లలో టపాసులు తడిసిపోవడంతో లక్షల్లో నష్టపోయామని వ్యాపారం ఆవేదన వ్యక్తం చేశారు మునిసిపల్ అధికారులు ఏర్పాటు చేసిన స్టాళ్ల నిర్వహణ అంత పటిష్టంగా లేకపోవడం కూడా ఒక రకంగా తమను బాధించిందని చెప్పుకొచ్చారు.



### నారాయణ పాఠశాల విద్యార్థిని

# కొండవీటి స్ఫూర్తిగా కు సన్మానం

**నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 01**నిజామాబాద్ నగరంలోని సూబాష్ నగర్ లో గల నారాయణ పాఠశాల హై సూల్ విద్యార్థిని కొండవీటి స్ఫూర్తిక తన ప్రతిభను కనపర్చింది. గత నెల 29-10-2024 న జరిగిన పాటిల్లో పాల్గొని అండర్ 17 బాస్కెట్ బాల్ నిజామాబాద్ జిల్లా జట్టుకు జరిగిన ఎంపిక్ పోటిల్లో గెలుపొంది. జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి పాటాలకు ఎంపిక కావడం వి విశేషం. ఈ రాష్ట్రస్థాయి పోటీలు ఈ నెల 2వ తేది నుండి 4 వరకు కేసముద్రం మండలం మహబూబబాద్ జిల్లాలో జరగనున్నాయి. నారాయణ పాఠశాలల ఏజిఎం శివాజీ పాటిల్ మాట్లాడుతు.. విద్యార్థుల్లో ఉన్న ఎలాంటి ప్రతిభను వెలికితిసి ప్రపంచానికి పరిచయం చేయట తమ కర్తవ్యం అని భావిస్తూ విద్యార్తినిని, కోచ్ కం తండ్రి ఆయన కె.వి. కిరణ్ కూమార్ ని అభినందించారు. ఈ విజయానికి తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ పాఠశాలలో విద్యార్థిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల తెలంగాణ జిఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం శివాజీ పాటిల్, ప్రిన్సిపల్ జోష్న, ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థినికి ఘనంగా సన్మానించారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ

# చేసిన మాజీ జెడ్పిటిసి కేతేపల్లి రవి



**తెలంగాణ పత్రిక:** పాన్గల్ మండలం ప్రతినిధిపాన్ గల్ మండలం దాస్కోంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి కేతేపల్లి రవి అర్హులైన ఇద్దరికీ సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కే సుల్తాని రూ. 25 వేలు, రాంబాబు నాయక్ రూ. 14 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపద సమయంలో నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సీఎంఆర్ఎఫ్ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. లబ్ధిదారులు మంత్రి జూపల్లి కృష్ణారావుకు, సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

### ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన

# గ్రామ పార్టీ అధ్యక్షులు బసవరాజ్ పటేల్



**జహీరాబాద్ నవంబర్ 01 ( తెలం** రావుదీపావళి పర్వదినం సందర్భంగా స్థిరపడిన, నివసిస్తున్న తెలంగాణ పార్టీ అధ్యక్షులు బసవరాజ్ పటేల్ తెలిపారు.ప్రజలందరి ఇండ్లలో ప్రసరించాలని, శుభాలు, సంప కలగాలని కల్వ గల అన్నారు టపాకాయలు కాల్చేటప్పుడు ఎటు అవసరమైన జాగ్రత్తలు పాటించా

### నల్లంపల్లి గ్రామానికి చెందిన

# మొటికే అడివమ్మమహిళా అదృశ్యం



తెలంగాణ పత్రిక నవంబర్ 01రాయికోడ్ మహిళా అదృశ్యమైన సంఘటన మండల పరిధిలోని నల్లంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్ ఐ నారాయణ తెలిపిన కథనం ప్రకారం నల్లంపల్లి గ్రామానికి చెందిన మొటికే అడివమ్మ వయసు 75 సంవత్సరాలు గత నెల 31 న సమయం అందాజ ఉదయం ఐదు గంటల 15 నిమిషాలకు కాలకృత్యాలు తీర్చుకుంటానని బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఇంటి పక్కన వారికి, బంధువులకు బావుల దగ్గర వెతికిన కనిపించకపోవడంతో ఆమె కుమారుడు మొటికే శ్యామయ్య వయసు 36 సంవత్సరాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

### అయ్యప్ప స్వాములకు నిత్య అన్నప్రసాద వితరణ



రాజేంద్రనగర్ ప్రతినిధి, నవంబర్ 01,తెలంగాణ పత్రిక.మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని శివాలయంలో అయ్యప్ప స్వామి మాలధారణ స్వాములకు నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని గురు స్వామి సి. రాజేందర్ గౌడ్ తెలిపారు. ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నవంబర్ ఒకటో తేదీ నుండి డిసెంబర్ 14 తారీకు వరకు ఉండనున్నదని గురుస్వామి సూచించారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి కుంట్లూరి ప్రభాకర్ రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కొండకల నరేందర్ రెడ్డి, కౌన్సిలర్ కావ్య శ్రీరాములు, గురు స్వాములు బాలరాజు, శ్రీనివాస్, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

# మొరం టిప్పర్లు పట్టివేత

### తెలంగాణ పత్రిక కోటగిరి నవంబర్1



కోటగిరి మండల కేంద్రంలో ప్రభుత్వ అనుమతి లేకుండా రోజాపూర్ శివార్ గుట్ట నుండి అక్రమంగా తరలిస్తున్న రెండు మొరం టిప్పర్లను రెవిన్యూ అధికారులు పట్టుకొని తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు.అనుమతి లేకుండా మొరం ఇసుక తరలించినచో కఠిన చర్యలు తీసుకుంటామని కోటగిరి తహసీల్దార్ గంగాధర్

హెచ్చరించారు.

# 48 గంటల వ్యవధిలో ధాన్యం చెల్లింపులు పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రైతుల వద్ద నుంచి ఎటువంటి కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు





**ఎద్దపల్లి ప్రతినిధి,నవంబర్-01 (తెలంగాణ పత్రిక):**రైతులు వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లోగా మద్దతు ధర చెల్లించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షహౌఅన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షహౌసమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలు పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,హౌధాన్యం కొనుగోలు కేంద్రాలు జిల్లాలో పూర్తి స్థాయిలో ప్రారంభించాలని అన్నారు. సోమవారం నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంబంధిత రైస్ మిల్లులకు కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు.రైతులకు ప్రతిరోజు వాతావరణ శాఖ సూచనలు అందజేయాలని, అకాల వర్షం వల్ల పంట ఎక్కడ నష్టం కలగకుండా చూడాలని అన్నారు. రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓ.పి.ఎం.ఎస్ లో నమోదు చేయాలని, రైతులకు ప్రభుత్వ లక్ష్యం ప్రకారం 48 గంటలలోగా దాన్యం డబ్బులు అందేలా చూడాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.

నాణ్యత ప్రమాణాల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలని రైతులకు ఎక్కడ ఎటువంటి ఇబ్బంది కలగవద్దని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈహౌసమావేశంలో

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎగిసిన భారత వాణిజ్య లోటు!

న్యూఢిల్లీ: ప్రపంచ మార్కెట్లో భారత సరుకులకు డిమాండ్ తగ్గు తోంది. మరోవైపు దేశ దిగుమతులు మాత్రం అమాంతం పెరుగుతున్నాయి. దీంతో భారత వాణిజ్య లోటు ఎగిసి పడుతోంది. ప్రస్తుత ఏడాది ఏప్రిల్లో సరుకుల వాణిజ్య లోటు 19.1 బిలియన్ డాలర్లకు చేరిందని వాణిజ్య శాఖ సెక్రటరీ సునీల్ బర్త్వాల్ తెలిపారు. ఇంతక్రితం మార్చిలో 15.6 బిలియన్ డాలర్ల వాణిజ్యలోటు చోటుచేసుకుంది.

కాగా.. గడిచిన ఏప్రిల్లో భారత ఎగుమతులు కేవలం 1.06 శాతం పెరిగి 34.99 బిలియన్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే నెలలో 34.62 బిలియన్ల ఎగుమతులు జరిగాయి. ఇదే సమయంలో 49.06 బిలియన్లుగా ఉన్న దిగుమతులు మాత్రం.. 2024 ఏప్రిల్లో మాత్రం 10 శాతం ఎగిసి 54.09 బిలియన్లకు చేరాయని ప్రభుత్వ గణంకాలు వెల్లడించాయి. 'కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభ గణంకాలు బాగున్నాయి. ఏడాది మొత్తం ఇలాగే కొనసాగాలని ఆశిద్దాం.'

అని భర్త్వాల్ పేర్కొన్నారు. 2024 మార్చిలో ఎగుమతులు స్వల్పంగా తగ్గి 41.68 బిలియన్లుగా నమోదయ్యాయి.పసిడి దిగుమతులు రెట్టింపు.. పసిడి ధరలు ఎగిసిపడుతున్నప్పటికీ.. ఆ లోహం దిగుమతులు అమాంతం పెరిగాయి. గడిచిన నెలలో బంగారం దిగుమతులు రెట్టింపు అయ్యాయి. 2024 మార్చిలో 1.53 బిలియన్ డాలర్ల పసిడి దిగుమతులు నమోదు కాగా.. ఏప్రిల్లో 3.11 బిలియన్ డాలర్లకు ఎగిశాయి. మార్చిలో 17.23 బిలియన్లుగా ఉన్న చమురు దిగుమతులు.. ఏప్రిల్లో 16.46బిలియన్లుగా నమోదయ్యాయి. బంగారందిగుమతులు పెరగడం



పొరపాటేమీ కాదని.. సగటు ట్రెండ్తో సరిపోతుందని వాణిజ్య కార్యదర్శి బార్త్వాల్ పేర్కొన్నారు. భౌగోళిక రాజకీయ వైరుధ్యాల మధ్య అంతర్జాతీయంగా బంగారానికి డిమాండ్ పెరగడం సాధారణమేనని అన్నారు. ముఖ్యంగా అనిశ్చితులకు ప్రతిస్ప ందనగా ప్రపంచవ్యాప్తంగా అనేక సెంట్రల్ బ్యాంకులు తమ బంగారు నిల్వలను పెంచుకుంటున్నా యని తెలిపారు.మార్చితో ముగిసిన ఏడాదిలో భారత విదేశీ మారకం నిల్వల్లో బంగారంవాటా 8.15 శాతానికి చేరింది. పసిడి వాటా 7.37శాతంగాఉంది. కాగా..భారత సర్వీసు ఎగుమతులు 29.57 బిలియన్లుగా,దిగుమతులు 16.97బిలియన్లుగా నమోదయ్యాయి. మార్చిలో సర్వీసు సెక్టార్ ఎగుమతులు 15.84 బిలియన్ డాలర్లుగా ఉండగా.. దిగుమతులు 15.84 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి

# డైట్, కాస్మటిక్ చార్జీల పెంపుపై హర్షం

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం:జిల్లా అధ్యక్షుడు కెంపుల నాగరాజు, ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవంత్...



**నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 01**తెలంగాణ ప్రభుత్వ వసతిగృహ విద్యార్థులకు డైట్, కాస్మొటిక్ ఛార్జీలను పెంచడాన్ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కేంపుల నాగరాజు, బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవంత్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం కు ప్రత్యేక కృతజ్ఞత అభినందనలు తెలిపారు. 2017 నుంచి ఇప్పటివరకు విద్యార్థుల కాస్మెటిక్, డైట్ చార్జీలు పెంచకపోవడంతో విద్యార్థులు ఎంతో ఇబ్బందులకు గురయ్యారని, విద్యార్థులకు కాస్మెటిక్, మెస్ ఛార్జీలు పెంచడంతో బీసీ సంఘం నుండి ఆనందం వ్యక్తం చేశారు.రాష్ట్రం ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వసతిగృహాలు, తెలంగాణ గురుకుల విద్యా సంస్థల సొసైటీ పరిధిలోని వసతిగృహాలు, అన్ని వసతి గృహాలకు డైట్,కాస్మొటిక్ ఛార్జీల



పెంపును వెంటనే అమలు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు.అంతెకాకుండా విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందించే విధంగా అన్ని వసతి గృహాల్లో సక్రమంగా అమలు అయ్యే విధంగా కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుని విద్యార్థులకు మంచి ఆహారం అందించడంతో విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని సూచించారు.

# శాంసంగ్‌ను దాటేసిన టాప్ లోకి దూసుకొచ్చిన వివో

దేశీయంగా వరుసగా మూడో త్రైమాసికంలోనూ స్మార్ట్ ఫోన్లు.. అందునా 5జీ సామర్థ్యం గల స్మార్ట్ ఫోన్ల విక్రయాలు పెరిగాయి. 2024 తొలి త్రైమాసికంలో అత్యధిక ఫోన్లను విక్రయించిన బ్రాండ్‌గా చైనాకు చెందిన వివో నిలిచింది. ఇంతకుముందు టాప్‌లో కొనసాగిన శాంసంగ్‌ను దాటేసి వివో ముందుకు వచ్చిందని ఇంటర్నేషనల్ డేటా కార్పొరేషన్ (ఐడీసీ) వరల్డ్ వైడ్ క్వార్టర్లీ మొబైల్ ఫోన్ ట్రాకర్ నివేదిక వెల్లడించింది. మోటరోలా తీసుకొచ్చిన చౌక స్మార్ట్ ఫోన్.. మార్చి త్రైమాసికంలో స్మార్ట్ ఫోన్ల విక్రయాలు పెరగడానికి కారణమైంది. గ్లోబల్ టెక్ దిగ్గజం ఆపిల్ 'ఐ-ఫోన్' విక్రయాలు 19 శాతం పుంజుకుంటే, శాంసంగ్ కొత్త మోడల్ స్మార్ట్ ఫోన్లను మార్కెట్లోకి తెచ్చినా.. తనదైన ముద్ర వేయలేకపోయింది.

2024 మార్చి త్రైమాసికంలో భారత్‌లో స్మార్ట్ ఫోన్ల విక్రయాలు 11 శాతం పెరిగి 3.4 కోట్లకు చేరాయి. కొత్త స్మార్ట్ ఫోన్ల ఆవిష్కరణ, ప్రమోషనల్ ఆఫర్ల పెరుగుదల, మైక్రో ఫైనాన్సింగ్ స్కీంలతో మార్చి త్రైమాసికంలో స్మార్ట్ ఫోన్ల విక్రయాలు పుంజుకున్నాయి.ఆఫ్ లైన్, ఆన్ లైన్ చానల్స్‌లో విక్రయాలతో మార్చి త్రైమాసికంలో దేశీయ మార్కెట్లో వివో వాటా 16.2 శాతం, శాంసంగ్ 13.3 శాతం కలిగి



ఉన్నాయి. గతేడాది మార్చి త్రైమాసికంలో 2.4 శాతం మార్కెట్ వాటా కలిగిన మోటరోలా ఈ ఏడాది 110 శాతం గ్రోత్‌తో 4.6 శాతానికి చేరుకున్నది. పోకో, వివోలతోపాటు లెనోవో సొంత బ్రాండ్ కలుపుకుంటే ఆన్ లైన్ చానెల్లలో ఫోన్ విక్రయాల్లో మొత్తం 65 శాతం వాటా కలిగి ఉన్నాయి. సగటున భారత్ ఫోన్ల విక్రయాల్లో ఐ-ఫోన్15, ఐ-ఫోన్ 14 ఫోన్లు 56 శాతం వాటా కలిగి ఉన్నాయి.

# సమగ్ర కుటుంబ సర్వేకు వొచ్చే ఎన్యుమరేటర్లకు,అధికారులు పూర్తి సమాచారం అందించాలి

- మున్సిపల్ కమీషనర్ బోల్ల శ్రీనివాస్

**తెలంగాణ పత్రిక సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 01 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి సూర్యాపేట పట్టణంలో నిర్వహించుచున్న సామాజిక ఆర్థిక,విద్యా ,ఉపాధి,రాజకీయ కుల సమగ్ర కుటుంబ సర్వేకు వొచ్చే ఎన్యుమరేటర్లకు,అధికారులు పూర్తి సమాచారాన్ని అందించి ప్రజలు సహకరించాలి అని మున్సిపల్ కమీషనర్ బోల్ల శ్రీనివాస్ అన్నారు, శుక్రవారం రోజున పట్టణంలోని ఎస్.వి.డిగ్రీ కళాశాల ఆడిటోరియం లో జరిగిన ఎన్యుమరేటర్ల శిక్షణ, మెటీరియల్ పంపిణి కార్యక్రమంలో మాట్లాడుతు ప్రభుత్వము నిర్వహించే ఈ సర్వేలోమొత్తం56ప్రశ్నలు,75ఉపప్రశ్నలుఉంటాయి అని వాటినిఎన్యుమరేటర్లు మొదటగా వారికీ కేటాయించిన బ్లాక్ ల్లలో ఇండ్ల గణన చేయుట జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ




తహశీల్ ద్దార్ ఎండీ.రుక్నొద్దీన్ , యం.ఇ.ఓ.శ్రీనివాస్ గౌడ్ ,ఎంపీఎస్ ఓ సందీప్, మున్సిపల్ ఇ.ఇ యం. కిరణ్,డీలింగ్ అసిటెంట్ గోపారపురాజు,మాస్టర్ ట్రేనీస్ శ్రీధర్ రెడ్డి,నర్శిమః రావు,ఉపేందర్, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సార గండ్ల శ్రీనివాస్, యమ్. డీ. గౌసుద్దీన్, ఎస్.ఎస్.ఆర్. ప్రసాద్,ఇండ్ల మనోజ్ తదితరులు పాల్గొన్నారు

# రోగనిరోధకతను పటిష్టపరిచే చిట్కాలు.. రోజూ ఇలా చేశారంటే ఏ రోగాలు దరిచేరవు

చలికాలం వస్తే దానితోపాటో అనేక వ్యాధులు కూడా వస్తాయి. జలుబు, ముక్కు కారడం నుంచి గ్యాస్-హార్ట్ బర్న్ వరక పలు వ్యాధులు వెంటాడుతాయి. చలికాలంలో శ్వాసకోశ సమస్యలు, న్యుమోనియా వంటి సమస్యలు కూడా పెరుగుతాయి. చలికాలం అయినప్పటికీ దోమలబెడద తక్కువేమీ కాదు. దోమల వల్ల మలేరియా, డెంగ్యూ వ్యాధులు దేశవ్యాప్తంగా ఇంకా ప్రబలుతూనే ఉన్నాయి. మరోవైపు కోవిడ్ కూడా మళ్లీ విజృంభిస్తోంది. కోవిడ్ కేసులు పలు చోట్ల నమోదవుతూనే ఉన్నాయి. అందుకే చలికాలంలో జాగ్రత్తగా ఉండడం చాలా అవసరం. ఈ కాలంలో నీళ్లు పుష్కలంగా తాగాలి. పండ్లు, కూరగాయలు ఎక్కువగా తినాలి. అదే విధంగా ముఖానికి మాస్క్ కూడా ధరించాలి. మన చుట్టూ ఉన్న కొన్ని వాతావరణ పరిస్థితులు మన రోగనిరోధక శక్తిపై ప్రభావం చూపుతాయి.

రోగనిరోధకతను పెంచడంలో వెల్లుల్లి ప్రభావవంతంగా పనిచేస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు వెల్లులి చాలా మంచిది. 150 %ఎంశ్రీ% నీటిలో3-5 గ్రాముల వెల్లుల్లి పొడిని కలిపి ఒక నిమిషం పాటు మూత పెట్టకు ండా మరగనివ్వాలి. తర్వాత గ్యాస్ ఆఫ్ చేసి 2 నిమిషాలు మూతపె ట్టాలి. కొద్దిగా చల్లగా ఉన్నప్పుడు ఈ నీటిని కొద్దికొద్దిగా తాగాలి. ఇలా ప్రతి రోజూ తాగడవ వల్ల ఎలాంటి ఇన్ఫెక్షన్ సంబంధిత సమస్యలు రాకుండా కాపాడుతుంది. ఈ జలుబుతో వచ్చే ఇతర వ్యాధులతో ఇది పోరాడుతుంది. పాలతో ఎలాంటి సమస్య లేని వారు.. ఒక గ్లాసుడు పాలలో ఈ పొడిని ఒక స్పూన్ వేసి మరిగించాలి. పెద్ద మంట మీద ఒక నిమిషం మరగనివ్వాలి.

ఆ తర్వాత స్టౌవ్ ఆఫ్ చేసి 2నిమిషాలు మూత పెట్టి పక్కన పెట్టుకోవాలి. కాస్త చల్లారిన తర్వాత నెమ్మదిగా సిప్ చేయాలి. దీంతో శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే పాలకూర శరీరానికి కూడా ఎంతో




మేలు చేస్తుంది. దీనిలో ఫోలేట్ ఉంటుంది. ఇది శరీరంలో కొత్త కణాలు ఏర్పడటానికి సహాయపడుతుంది. దానితో పాటు ఫైబర్, ఐరన్, విటమిన్ సి శరీరాన్ని అన్ని వైపుల నుంచి ఆరోగ్యంగా ఉంచుతుంది. అందుకే ఈ చలికాలంలో పాలకూరను క్రమం తప్పకుండా తినడంమర్చిపోకూడదు. పుట్టగొడుగులు ఆరోగ్యానికి ఎంతోమేలు చేస్తాయి. తెల్లరక్త కణాలను చురుకుగా ఉంచుతుంది. ఇందులో సెలీనియం అనే మిలనర్స్ ఉంటాయి. యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ బి,రిబోఫ్లావిన్, నిసిన్ కూడా ఉంటాయి. కాబట్టి ఈ కాలంలో పుట్టగొడుగులు రెగ్యులర్ గా తినడం మర్చిపోకూడదు. అర చెంచా ఉసిరి పొడిని ఒక చెంచా తేనెతో కలిపి ఉదయం ఖాళీ కడుపుతో తినాలి. ఇది రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది. జీర్ణవ్యవస్థను కూడా మెరుగుపరుస్తుంది. చలికాలంలో ప్రతిరోజూ ఉదయం ఉసిరి రసం లేదా పొడిని తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. త్రిఫల చూర్ణాన్ని చూర్ణం చేసి గోరువెచ్చని నీటిలో కలుపుకుని తాగిపా మంచిది.

# నారాయణ పాఠశాల విద్యార్థిని కొండవీటి స్ఫూర్తిగా కు సన్మానం

**నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్** 01నిజామాబాద్ నగరంలోని సూబాష్ నగర్ లో గల నారాయణ పాఠశాల హై సూల్ విద్యార్థిని కొండవీటి స్ఫూర్తిక తన ప్రతిభను కనపర్చింది. గత నెల 29-10-2024 న జరిగిన పాటిల్లో పాల్గోని అండర్ 17 బాస్కెట్ బాల్ నిజామాబాద్ జిల్లా జట్టుకు జరిగిన ఎంపిక్ పోటిల్లో గెలుపొంది. జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి పాటాలకు ఎంపిక కావడం వి విశేషం. ఈ రాష్ట్రస్థాయి పోటీలు ఈ నెల 2వ తేది నుండి 4 వరకు కేసముద్రం మండలం మహబూబబాద్ జిల్లాలో జరగనున్నాయి. నారాయణ పాఠశాలల ఏజిఎం శివాజీ పాటిల్ మాట్లాడుతు.. విద్యార్థుల్లో ఉన్న ఎలాంటి ప్రతిభను వెలికితిసి ప్రపంచానికి పరిచయం చేయట తమ కర్తవ్యం అని భావిస్తూ విద్యార్తినిని, కోచ్ కం తండ్రి ఆయన కె.వి. కిరణ్ కూమార్ ని అభినందించారు. ఈ విజయానికి తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ పాఠశాలలో విద్యార్థిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల తెలంగాణ జిఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం శివాజీ పాటిల్, ప్రిన్సిపల్ జోష్న, ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థినికి ఘనంగా సన్మానించారు.




# వరద ప్రభావిత ప్రాంతాల్లో వర్షాన్ని ఆపడానికి క్లౌడ్ సీడింగ్..

వర్షాలు కురవడం కోసమని క్లౌడ్ సీడింగ్‌ని ఉపయోగించడం గురించి మీరు వినే ఉంటారు. కానీ ఇండోనేషియా వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎక్కువ వర్షం పడకుండా ఉండటానికి క్లౌడ్ సీడింగ్‌ను ఉపయోగిస్తున్నారు. నిజానికి, ఇండోనేషియాలోని సుమత్రా ద్వీపంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆ కారణంగా ఆకస్మిక వరదలు సంభవించి 67 మంది మరణించారు.. మరో 20 మంది గల్లంతయ్యారు. వరదల ధాటికి 44 మంది గాయపడ్డారు. వరదల కారణంగా పలు ఇళ్లు నీటిలో కొట్టుకుపోయాయి. దీంతో 1500 కుటుంబాలు తాత్కాలిక నివాసాలకు వెళ్లారు. పశ్చిమ సుమత్రా ప్రావిన్స్‌లోని నాలుగు జిల్లాల్లోని పర్వత ప్రాంతాల గ్రామాలను శనివారం అర్ధరాత్రి దాటకముందే వరద ముంచెత్తింది. మరోవైపు.. ప్రభుత్వం సహాయక చర్యలు చేపడుతున్నప్పటికీ వర్షాలు మరింత కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో.. సహాయక చర్యలకు ఆటంకం కలుగుతుందనే భయం నెలకొంది. వర్షం పడకుండ ఉండేందుకు క్లౌడ్ సీడింగ్ పద్ధతిలో వరద ప్రభావిత ప్రాంతాల్లో వర్షాలు కురిసేలా అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఇందుకోసం మేఘాలపై సోడియం క్లోరైడ్‌ను పెద్ద మొత్తంలో స్ప్రే చేశారు. కాగా.. భారీ వర్షాల కారణంగా ఇండోనేషియాలో తరచుగా కొండచరియలు విరిగిపడటం, వరదల సమస్య ఎక్కువవుతున్నాయి. పర్వతాల నుంచి వచ్చే చెత్తాచెదారం వల్ల సమీపంలో నివసించే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.



# సుల్తానాబాద్ పట్టణ ప్రజలకు దీపావళి శుభకాంక్షలు

-మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు.

**సుల్తానాబాద్,నవంబర్-01 (తెలంగాణ పత్రిక):**దీపావళి పర్వదినం,కేదారేశ్వర స్వామి వ్రతాన్ని పురస్కరించుకుని వారి స్వగృహంలో వ్రతం నిర్వహించిన అనంతరం టపాసులు కాల్చి దీపావళి పండుగను కుటుంబ సభ్యుల నడుమ ఘనంగా జరుపుకున్న సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు.ఈ సందర్భంగా గాజుల లక్ష్మీ రాజమల్లు మాట్లాడుతూ, సుల్తానాబాద్



# మల్లన్న ఆలయంలో వైభవంగా సహస్ర దీపాలంకరణ

**కొమురవెల్లి, నవంబర్ 01, (తెలంగాణ పత్రిక):**మల్లికార్జునస్వామి దేవాలయంలో సహస్ర దీపాలంకరణ కార్యక్రమాన్ని గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ ముఖమండపంలో శివలింగం, ఓంకారం, ఢమరుకం ఆకృతిలో ప్రమిదలు అలంకరించారు.

రుద్ర నామస్మరణ నడుమ జ్యోతులు వెలిగించడంతో ప్రాంగణం దేదీప్యమానంతో వెలుగొందింది. కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది భక్తులతో కలిసి జయజయధ్వానాలు చేసి నీరాజనం పలికారు. కొమురవెల్లిలో దీపాలతో అలంకరించి పూజలు చేసిన అర్చకులు.

